తాలుకా వీటిని కల్లోల ప్రాంతాలుగా ప్రకటించారు బాగా ఆలోచిస్తే, అసలు యీ రాష్ట్రంలో నక్సలైట్స్ ఉద్యమం చెదురుమదురుగా అన్నిచోట్ల కనబడుతున్నది. ఎక్కడాలేనిది యీ శ్రీకాకుళం జిల్లానే ప్రత్యేకంగా యీ విధంగా ప్రకటించటానికి ఏమి కారణమో నాకు అర్థం కావటంలేదు. ఏదో హత్యలు, దోపిడీలు, గృహదహనాలు జరుగుతున్నవి కాబట్టి శ్రీకాకుళం జిల్లాకు ఇది విధించామని హోమ్ మంత్రిగారు చెప్పదలచుకొంటే, వారికి నేను ఒకటి మనవి చేయదలచుకొన్నాను. ఈ ఎనిమిది నెలలూ తెలంగాణా ఉద్యమంలో పోలీసు వారు 79 సార్లు కాల్పులు జరిపారు. ప్రభుత్వ లెక్కలు ప్రకారం 67 గురు మరణించారు. కాని తెలంగాణా వారి లెక్కల ప్రకారం 201 మంది మరణించారు. లక్షల విలువ కలిగిన ఆస్తి తగులబెట్టబడింది. ఈ విధంగా అల్ల కల్లోలంగా ఉన్న తెలంగాణాను కల్లోల ప్రాంతంగా ప్రకటించవలసిన అవసరం ప్రభుత్వానికి లేకపోయింది శ్రీకాకుళం జిల్లాకు గ్రాంట్స్ ఇవ్వకపోయినా, యీ గాంధీ శతజయంతి ఉత్సవంలో దీనిని ప్రకటించటం చాలా విడ్డూరంగా ఉంది. ఈ విషయం గురించి మంత్రిగారు తిరిగి ఆలోచించాలని కోరుతున్నాను. పాతపట్నంలో మొన్న రివాజీఖున ఒక సెకండరీ గ్రేడు ఉపాధ్యాయుడిని పోలీసువారు చితకగొట్టి, అతడి చేతికి ప్రమాదమైన గాయాన్ని కలిగించారు. రాత్రిపూట కర్ఫ్యూ విధించినదానికంటె అధ్వాన్నంగా జిల్లాలో ప్రజలు తిరగటానికి వీల్లేని పరిస్థితులు ఏర్పడ్డాయి. పాలకొండలో అనేకచోట్ల మానభంగాలు జరిగినవి. అడ్డు వచ్చినవారిని కాలుస్తామని బెదరించటం, కట్టపెట్టటం అవమానించటం జరుగుతున్నది. పార్వతీపురంలో మద్ది అప్పలస్వామి అనే అతన్ని నిర్భంధించి అతడిని నక్సలైట్ అని చెప్పి ఒక రోజు పోలీసు కష్టడీలో ఉంచి, కాస్త డబ్బు పుచ్చుకొని తర్వాత వదలివేశారు. ఏజన్సీ ప్రాంతంలో పోలీసు వారే తగులబెట్టిన గ్రామాలు ఎన్నో ఉన్నవి. ఈ విధంగా ఆ జిల్లాలో ప్రజలు చాలా భీతితో జీవించటమే కష్టంగా ఉంది. ఇది పోలీసు రాజ్యంగా ఉంది. ప్రజలకు ఉన్నటువంటి నామమాత్రపు ప్రజాస్వామిక హక్కులు దీనివల్ల పూర్తిగా హరించబడ్డాయి. అందుచేత ప్రభుత్వం వెంటనే ఇది రద్దు చేయాలని అంటున్నాను. ఈ ప్రాంతాన్ని కల్లోలిత ప్రాంతం కాకుండా ప్రకటించాలని కోరుతున్నాను. ఇపుడు కల్లోలిత ప్రాంతంగా ప్రకటించబడిన ప్రాంతంలో, ఆ ఏజన్సీ ప్రాంతంలో ఆ శ్రీకాకుళం జిల్లాలో ఉన్న నిజ పరిస్థితులు తెలుసుకొనటానికి యీ శాసనసభ నుండి హోమ్‌మంత్రితో కూడిన ఒక కమిటీని వేసి అక్కడకు పంపించి నిజ పరిస్థితులను తెలుసుకొని యీ సభకు దాని రిపోర్టు వచ్చేటట్లు చేస్తే చాలా మంచిదని నా అభిప్రాయం.

మన ముఖ్యమంత్రిగారు గాంధిగారి ప్రథమశిష్యులు. క్రిందటి సంవత్సరం మన రాష్ట్రంలో, నల్గొండ జిల్లాలో కల్లోలితాలు ఏర్పడితే ముఖ్యమంత్రిగారు పాద సంచారంచేసి అక్కడ శాంతి కలిగించారు. హోమ్ మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు ఆ ఏజెన్సీ ప్రాంతాలలో పాదసంచారంచేస్తే శాంతికలుగుతుందేమో

5) 13th September, 1969. Calling attention to matters of urgent public importance:

re: Plight of the people of Sompeta, Tekkali, Itchapuram and Palakonda taluk and Kurppam sub-taluk.

శ్రీకాకుళం జిల్లాలోనిని తమద్వారా హోమ్ మంత్రిగారికి, ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. రాష్ట్రంలో ఎగ్గడాలేని, తెలంగాణాలో అనేక రెట్లు శాంతిగా పాఠశాలలు, వ్యాపారాలు జరుగుతున్న జిల్లాలో ప్రజలలో భయాందోళనలు ప్రవేశపెట్టడం చాల విచారకరమైన విషయం వెంటనే దానిని రద్దుచేయాలని హోమ్ మినిస్టరుగారిని కోరుతున్నాను.

(Mr. Deputy Speaker in the Chair)

The Minister for Home (Sri J. Vengal Rao):—Sir, in the areas sanctioned by the Hon'ble Member, Communist Revalutionaries are committing dacoities, murders and assaults on Government officers on large scale and instigating tribals and others in hills and other places in the Agency and in plains to commit acts of violence in revolt against established law and order by looting property of local landlords and others, killing them and committing theft of crop and offering armed resistance to police, preventing the police from suppressing crime in the armed revolution and from arresting and attempting to arrest the instigators and offenders.

A large number of unlicenced arms and explosives, spears, battle axes, long knives, bows and arrows were recovered in various places in Srikakulam district by police while attempting to apprehend offenders; and it is also noticed that all offences by Communist revolutionaries are committed in an organised and systematic manner in the name of an armed revolution in the State, to which effect they printed published and distributed on large scale, pamphlets inciting people to rise in revolt against established law and order by forcibly taking away property of local landlords and others, by killing them and the police officers.

As offences by Communist revolutionaries are taking place in many areas in Srikakulam district and are spreading fast from one taluk to another with threat to uproot all law and order, rendering the life and property of the public very unsafe, the Government after long and careful consideration considered it necessary to invoke better provisions of law for the suppression of prevailing disorder in the areas mentioned by the honourable Member and declared them as 'disturbed area' under the Andhra Pradesh Suppression of Disturbances Act, 1948.

In view of the above, it is not appropriate to say that there is no sufficient justification for declaring the plains areas also in the above five taluqs and 'disturbed area', when Naxalites are there only in the Agency areas. Myself and the Chief Minister had more than one occasion to mention about the gruesome offences committed by the Naxalites, the number of policemen injured in their encounters with the armed Naxalites, in detail, both here and on the floor of the Legislative Council also. The Naxalites may be hiding in the forests, but their offences are mostly committed in the plains villages only and it is noticed that some persons living in plains who are inspired by the Naxalites are rendering active support to them in the perpetration of crimes.

re : Plight of the people of Sompeta. Tekkali, I chapuram and Palakonda taluk and Kuruppam sub taluk.

The declaration of these areas as 'disturbed area' and stationing of adequate police force, are purely meant for the security and safety of the local people only and to maintain law and order. Therefore, it is not corret to say that the people there, are agitated at the stationing of police.

ఇప్పుడే గౌరవసభ్యులు చెప్పారు. శ్రీకాకుళం జిల్లాకు అవకారం చేస్తున్నామని. అది ఎంతవరకు యదార్థమో నాకు తెలియదుగాని నేను ఈ మధ్య శ్రీకాకుళం జిల్లా వెళ్ళాను. లచ్చన్నగారు, యితర శాసనసభ్యులు అంతా వచ్చారు. ఒక్కరుకూడ ఈ విషయం గురించి కంప్లయింట్ చేయలేదు. పోలీసు ఎక్కడో అది చేస్తున్నదనే విషయం యింతవరకు కంప్లయింట్ లేదు. అట్లా పోలీసు ఏదైనా చేస్తే వెంటనే చర్యతీసుకుంటామని చెపుతున్నాను. ఇంకెక్కడా లేదు. ఒక శ్రీకాకుళం జిల్లాలోనే ఉన్నదని చెప్పారు. తెలంగాణాలోకూడ ఖమ్మంమెట్, వరంగల్ జిల్లాలలోకూడ డిస్టర్బ్డ్ ఏరియాగా క్రింద డిక్లేర్ చేయడానికి గవర్నమెంట్ కన్సిడరేషన్‌లో ఉన్నది. అక్కడకూడ ఈ ట్రబుల్ ఉన్నది. వారు తెలంగాణ ఉద్యమానికి దీనికి పోల్చారు. తెలంగాణ ఉద్యమానికి దీనికి ఏమీ సంబంధంలేదు. ఇది ఇంటర్ నేషనల్ కమ్యూనిస్టుపార్టీ ఇన్స్టిగేషన్‌తో దేశంలో పనిచేయాలనే ఉద్దేశ్యంతో చేస్తున్నారు. వారికి తెలుసు. శ్రీకాకుళం జిల్లాలో కరపత్రాలు చదివి ఉంటారు. పెద్ద రెవల్యూషనరీగా దీనిని తయారు చేసి ఇండిపెండెంట్‌గా వాళ్ళు ఒక రాజ్యాన్ని స్థాపించుకోవాలనే ఉద్దేశ్యంతో కరపత్రాలు వేస్తున్నారు వారు చెప్పారుగాని నా వెంట వచ్చిన లచ్చన్నగారు, మిగతా గౌరవసభ్యులు ఎవరూ ఒక్క కంప్లయింట్‌కూడ చెప్పలేదని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎమ్. వి. వరాంకుళం :—కంప్లయింట్ రాలేదని మంత్రిగారు చెపుతున్నారు. పోలీసువారిమీద జిల్లాపరిషత్ చైర్మన్, పార్లమెంట్ మెంబర్, హరినారాయణరావుగారు, పాలకొండ సమితి ప్రెసిడెంట్, ఎమ్. ఎల్. సి. వెంకటప్పలనాయుడుగారు కలసి రెండునెలల క్రిందట ప్రభుత్వానికి పిటిషన్ పెట్టడం జరిగింది. అందులో నేనుకూడ ఒక సంతకముదారును. అది విచారించడం గాని, దానిని పరిశీలించడంగాని అలవాటులేనట్లుగా యున్నది. అంతే గాని ప్రభుత్వానికి ఫిర్యాదులు రాలేదనేది సరైనదికాదు. ఫిర్యాదు చేస్తే ఆ మనిషి బ్రతుకు ఏమి అవుతుందోనని ఈ నాడు శ్రీకాకుళం జిల్లాలలో ఉన్న ప్రజలు విచారిస్తున్నందువల్ల హెచ్చుగా ఫిర్యాదులు రావడంలేదేమో. లైసెన్సులు లేని తుపాకులు ఉన్నాయి అన్నారు. ఏజెన్సీలో ఉంటే ఉండాలిగాని ప్లెయిన్స్‌లో లైసెన్స్‌లేని తుపాకి ఈ సంవత్సరం పట్టుకోలేదు. అందుచేత వారు చెప్పిన కారణాలు సరైనవికావు.

శ్రీ టి. పాపారావు (నగరికటకం) :—అధ్యక్షా, ప్రభుత్వం యింతవరకు తీసుకొన్న చర్య బాగానే యున్నది. ఇప్పుడు డిస్టర్బ్డ్ ఏరియా క్రింద ప్రకటన

చేయడం అవసరమే గాని అది రావడానికి కారణాలు ఏమిటో ముఖ్యమంత్రి గారు, హోమ్ మినిస్టరుగారు ఆలోచించారా ? గత జనరల్ ఎలక్షన్స్‌లో ఎంతమంది పోటీ చేసినప్పటికి ఒక్కరు కూడ కమ్యూనిస్టు నియంతృత్వ పార్టీ నుంచి రాలేదు. ప్రజాస్వామికంలో విశ్వాసం ఉండే శ్రీకాకుళం జిల్లాలో ఈనాడు యింత పెద్ద ఎత్తున ప్రబల్ధండమైన మూవ్‌మెంటు రానడానికి కారణాలు ఏమిటి ? ప్రభుత్వం ఎలాగు లా అండ్ ఆర్డర్ మెయిన్‌టెయిన్ చేస్తున్నది అనుకోండి. ఎక్కడ దరిద్రం ఉంటుందో అక్కడే యిది వస్తుంది కాబట్టి దాని నిర్మూలనకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నదా ? పున హోమ్ మినిస్టరుగారు దానిని గురించి గట్టి ప్రయత్నం చేసి శ్రీకాకుళం జిల్లాలో వేఖుతోనే దానిని పెకలించడానికి ఆలోచిస్తారా అని నా మనవి.

శ్రీ సి. వి కె. రావు :— అధ్యక్షా, హోమ్ మినిస్టరుగారు ఈనాడు శ్రీకాకుళం జిల్లాలో జరుగుతున్న సంఘటనలను కమ్యూనిజం క్రింద చిత్రిస్తూ ఉన్నారు. ఇంటర్ నేషనల్ కమ్యూనిస్టు ఉద్యమానికి సంబంధించినటువంటి లిటరేచర్ పగైరా వగైరా ఫౌండేషన్‌గా తీసుకొని ఈనాడు ఆంధ్ర ప్రదేశ్ కొన్ని జిల్లాలలో, ముఖ్యంగా శ్రీకాకుళంలో, అడవుల ప్రాంతంలో కొంత మంది కమ్యూనిస్టులు దాగొని ఒక విధమైనటువంటి విప్లవాన్ని లేవదీస్తున్నారు అని, కమ్యూనిస్టు సిద్ధాంతంలో భాగంగా వర్ణిస్తూ చెప్పారు. వారు చెప్పిన మీదట ప్రభుత్వం కమ్యూనిజాన్ని అణగద్రొక్కుతున్నారా, లేక ఏదైనా అరాచక పరిస్థితులను అణగద్రొక్కుతున్నారా అని నాకు అనుమానం వచ్చినది. మంత్రిగారు అంతా స్టడి చేశారో లేదో గాని సుమారు 80 సంవత్సరాలు నేను కమ్యూనిస్టు సిద్ధాంతాలు, మిగతా సిద్ధాంతాలతోపాటు స్టడి చేస్తూ ఉన్నాను. ఈ క్రొత్తరకం కమ్యూనిస్టు లిటరేచర్ నేను యింకా చూడలేదు, దీని అంతర్జాతీయ స్వభావం ఏమిటో మంత్రిగారు సిద్ధాంతీకరించారా లేక పోలీసు మంత్రి కాబట్టి పోలీసులు సిద్ధాంతీకరించినటువంటిది అయన నిర్వచిస్తూ ఉన్నారా ? ఇది యింటర్నేషనల్ కమ్యూనిజం అని, యింకొక కమ్యూనిజమని వారు సర్‌కాస్టిక్‌గా అనడం మంచిదికాదని నేను భావిస్తున్నాను. శాంతి భద్రతల విషయమని చెబితే అది వేరే విషయం. వారు తమకు అక్కడ కొంత లిటరేచర్ దొరికినట్లుగా చెప్పారు. దానిని హౌస్‌లో పెట్టమని నేను అడుగుతున్నాను.

శ్రీ జె. వెంగళరావు :—అధ్యక్షా, నేను యింతాక, యీ కాలెటన్షన్ మోషన్ సందర్భంగా స్టేట్‌మెంట్ చేశాను. ఇప్పుడు అక్కడ వున్న పరిస్థితుల దృష్ట్యా గవర్నమెంటు దానిని డిస్టర్బ్‌డ్ ఏరియాక్రింద డిక్లేర్ చేసినది. ఇప్పుడే పాపారావుగారు చెప్పినట్లుగా—అక్కడ ప్రైబల్స్‌లో పావర్టీని తొలగించడానికి, వారిని ఎక్స్‌ప్లాయిట్ చేయడాన్ని అరికట్టడానికి గవర్నమెంటు కొన్ని స్కీమ్సు కూడా వేయబోతున్నది. తద్వారా కూడా యీ సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నిస్తున్నామని మనవిచేస్తున్నాను. అక్కడ మావోసెటుంగ్ అధ్యయ్యా

మేము యిది చేస్తున్నామని వారు కరపత్రాలు వేస్తున్నారు; అదే నేను చెప్పాను.

re : MEMORANDUM OF THE NON-GAZETTED FIRE SERVICE EMPLOYEES.

(శ్రీ) సి. వి. కె. రావు :— అధ్యక్షులవారికి, రెండవ ప్రపంచయుద్ధం తరువాత మన దేశంలో యీ ఫైర్ సర్వీసెస్‌ను ఏర్పాటుచేయడం జరిగింది. ఇది చాలా ఆత్యవసరమైనది. ఈ సర్వీసెస్‌లో పని చేసే ఉద్యోగులను ప్రభుత్వం సవతితల్లి ప్రేమతో చూస్తున్నది. అది ధర్మం కాదు ఈ ఫైర్ సర్వీసెస్ కూడా హోమ్ డిపార్టుమెంటు అధ్వర్యం క్రిందవున్నవి. ఎమర్జెన్సీ సర్వీసెస్. పోలీసు, స్పెషల్ ఆర్మ్‌డ్ పోలీస్, రిజర్వు పోలీసు .. యివన్నీ కూడా హోమ్ డిపార్టుమెంటు యొక్క అధ్వర్యం క్రిందనే వున్నవి. ఇందులో ఫైర్ సర్వీసెస్ యొక్క ప్రాముఖ్యత ఎవరికీ తెలియనిది కాదు. బ్రిటిష్ వారి పాలన కాలము నుంచి కూడా— యూరోపియన్ ఆఫీసర్సు వచ్చినప్పటికి, తదుపరి ఇండియన్ ఆఫీసర్సు అధ్వర్యం క్రింద పెట్టిన తరువాత, వారికి పోలీసుతో సమానమైన స్కేల్సు యిచ్చారు. అయితే వారి గోడును కూడా వినమని వేను ప్రభుత్వాన్ని ప్రార్థిస్తున్నాను.

Sri J. Vengal Rao:— Sir, the One Man Pay Commission appointed by the Government in 1965, submitted its report in 1967. Government constituted an officers' Committee under the Chairmanship of the Chief Secretary to Government, and this Committee after discussions with the main Service Associations submitted certain proposals. Government considered the proposals and Government issued orders in G O. Ms. No. 173 Finance Department dated 13th June 1969 revising the scales of pay of the Government servants.

In para 10 of the said G. O., the Departments have been requested to bring to the notice of the Finance Department any glaring anomaly, clarifications and other issues causing serious hardship, that would arise in the course of the implementation of the revised scales of pay. Quite a number of stereotyped representations have been received from the employees of the Fire Service Department, requesting for higher scales of pay, that those already sanctioned by Government The views of the Director of Fire Services have been obtained and the matter will be placed before the Officers' Committee appointed to examine the one man Pay Commission recommendations in due course.

దీని విషయంలో వారు రిప్రజెంట్ చేశారు; ఎనామలీ ఏదో వుందని గవర్నమెంటు దానిని కమిటీముందు పెడుతుంది. కన్సిడర్ చేస్తున్నాం.

(శ్రీ) సి. వి. కె రావు :— అన్ని విషయాలూ ఆలోచిస్తారా ?

(శ్రీ) జె. వెంగళరావు :— కమిటీ ముందు ప్రభుత్వం అన్నీ పంపుతుంది.

re : ALLEGED HARASSMENT BY POLICE IN REGIMENTAL BAZAR LOCALITY.

(శ్రీ) కొండాలక్ష్మణ్ బాపుజీ :— అధ్యక్షా, ఈ ఘటన కేవలం లోకల్ పోలీసు ఆఫీసరు భారపాటువల్లనో లేకపోతే మిస్కీఫ్ వల్లనో, కేవలం ఒకరి రెచ్చగొట్టివిలితి వైనచే జరిగిందవడం నరైనది కాదు. గవర్నమెంటు పాలసీ—

వ య్యర్ పోలీస్ ఆఫీసర్లు పాలసీగా ఒక రిప్రెసీవ్ మెజర్సు తీసుకోవాలనీ, ఏదో ఒక అవకాశం తీసుకొని పోలీసుల దౌర్జన్యం జరపాలనే పరిస్థితిలో యివి జరుగుతున్నాయి. జూన్ నెలతరువాత—ఇండియా గవర్నమెంటునుంచి ఏ కోం మినిస్టరు వచ్చి వెళ్లిన తరువాత ఇటువంటి సంఘటనలు జరిగితే నేనూ, డాక్టరు చెన్నారెడ్డిగారు కూడా కేంద్ర హోం మంత్రికీ, ఇక్కడనుకూడా లెటర్సు వ్రాసి పంపించాము.....

శ్రీ సి. వి. కె. రావు :— చెన్నారెడ్డిగారు ఎవరు ?

శ్రీ కొండాలక్ష్మణ్ బాపుజీ :— ఓపిక పట్టుకొని వినుకో ; కాసేపు.

Sri C. V. K Rao ; —You are talking as if you are.... .

Sri Konda Laxman Bapuji : —You deserve for that.

Sri C. V. K. Rao : —You deserve, is it ?

Mr. Deputy Speaker : —Mr. Rao, do not answer each other.

Sri C. V. K. Rao : —As a former Minister he should know how to address a Member. In a democratic system there will be debate.

శ్రీ కొండాలక్ష్మణ్ బాపుజీ :— ఆనరబుల్ సి వి. కె. రావుగారూ, దయచేసి కూర్చోండి.

Sri C. V. K. Rao : —Thank you, Sir:

Sri Konda Laxman Bapuji :—Then actually Dr. Chenna Reddy called upon the Governor and brought the situation to his notice. Thereupon he was kind enough to intimate to the Chief Minister and the Deputy Commissioner of Police called upon Dr. Chenna Reddy and other officers of the Panchayat Samithi and assured that due enquiry would be made into those excesses.

ఇండ్లలోకి చొచ్చుకొనివెళ్లి, కిటికీల తలుపులు కూడా పగలగొట్టి, ఆడవారిని పుస్తెల కూడా తెంపడం—గదులలో రక్తం కూడా నేను నా కళ్లతో స్వయంగా చూచాను, ఇటువంటి దారుణమైన పరిస్థితి జరుగుతూంటే గవర్నమెంటు ఎంక్వయిరీ చేయకుండా పోలీసువారిని ఎంకరేజి చేయడం, చిన్న అవకాశం తీసుకొని సామాన్య ప్రజలను కూడా కొట్టడం—ఇటువంటి వాటివల్ల పరిస్థితి అగ్రవేట్ అయింది—తెలంగాణా మూవ్‌మెంటు అని చెబుతున్నాను, మంత్రిగారు చక్కగా అర్థం చేసుకోవలసిందని వారితో మనవిచేస్తున్నాను. Government wants such repressive measures should be continued and that is why the Police at the lower level are continuing such type of activities. అది వారి పాలసీ కాదు. ఫెయిర్, జుడిషియల్ ఎంక్వయిరీ మొన్న సికింద్రాబాదులో జరిగిన విషయంలో చేయించాలి. దుకాణాలలోకి చొచ్చుకొనివెళ్లి, వారిని బజారులలోకి లాగి కొట్టుకుంటూ తీసుకువెడితే—అసలు ఇది డెమొక్రటిక్ గవర్నమెంటు అవునా, కాదా అనే సందేహం కలిగేటట్లు చేశారు. సాధారణంగా, వారు ఆఫీసర్లు పంపించిన రిపోర్టును చదువుతారు. ఒక్క కేసు విషయంలోకూడా జుడిషియల్ ఎంక్వయిరీ జరిపే ధైర్యం గవర్నమెంటుకుగాని, ఏ కోం మినిస్టరు

దగ్గరకాని లేదు. రెస్పాన్సిబుల్ పర్సన్స్ నుంచి కంప్లయింట్సు వచ్చినప్పుడు జుడిషియల్ ఎంక్వయిరీకి ఆర్డరు యివ్వాలి. Those who are the real culprits, the Police officers must be punished.

(శ్రీ) జె. వెంగళరావు :— అధ్యక్షా, ఈ సంఘటన గురించి (శ్రీ) కె. ఎస్. నారాయణరావుగారూ, (శ్రీ) కొండాలక్ష్మణ్ గారూ చెప్పారు. గవర్నమెంటు వారు కూడా సాధ్యమైనంతవరకూ ఏమాత్రంకూడా రిప్రెషను ఉపయోగించకూడదనే వుద్దేశంతోనే వున్నారు. అట్లా ఆర్డర్సుకూడా యివ్వబడినాయి. గత ఐదారు రోజులనుంచీకూడా సిటీలో స్కూల్సు, కాలేజీలు నడుస్తున్నాయి, అబ్జెండెన్సు వున్నది.

(Sri Badri Vishal Petti rose to speak)

(శ్రీ) జె. వెంగళరావు :— నేను చెప్పేది వారు పూర్తిగా విన్న తరువాత అడిగితే బాగుంటుంది. నేను అబ్జెండెన్సు వుంది అంటే ఎంత వుంది అని మధ్యలో అడిగితే ఏమి చెప్పాలి ?

मिस्टर डिप्टी स्पीकर :—वह यह कह रहे हैं कि आप को जो कुछ भी कहना है बाद में कह सकते हैं।

Sri C. V. K. Rao ;—The boot is on the other leg.

Mr. Deputy Speaker :—Mr. Rao, do not try to aggravate.

(శ్రీ) జె. వెంగళరావు :—పాఠశాలలు, మెడికల్ కాలేజీ—ఇవన్నీ రన్ అవుతున్నాయి, సికింద్రాబాదు రెజిమెంటల్ లేన్‌లో కూడా నాలుగు స్కూల్సు, ఉమన్స్ కాలేజీ నడుస్తున్నాయి. పాఠశాలలకు వెళ్లి రాళ్లు వేయడం, స్కూలు పిల్లలు బస్సులో వెడుతుంటే బడలు కత్తిరించడం, మెడికల్ కాలేజీ నుంచి వచ్చే పిల్లల మీద రాళ్లు వేయడం, కొట్టడం, పాఠశాల బయట నుంచి వెళ్లేవారిని దెబ్బలు కొట్టడం—వారంరోజుల నుంచి యీ కార్యక్రమం జరుగుతోంది.

श्री बदरी विशाल पित्ती :—और पोलिस जो कर रही है....

(శ్రీ) జె. వెంగళరావు :—పోలీసు వారు ప్రొటెక్షను యివ్వవలసిన అవసరం వున్నది. బజారులోవున్న వారందరినీ, షాపులలోవున్న వారందరినీ కొట్టమని పోలీసువారికి ఆర్డర్సు ఆఫీసర్సుగాని, గవర్నమెంటుగాని యివ్వలేదు. ఈ పరిస్థితులలో మిత్రులకందరికీ మనవి చేసేది ఏమంటే—పాఠశాలలకు వెళ్లేవారిని వెళ్లనీయనివ్వాలి, ఇష్టంలేనివారు వెళ్లకపోవచ్చు. వెళ్లి, వచ్చేవారి బడలు కత్తిరించడం, అడపిల్లలను అవమాన పరచడం, బూతులు తిట్టడం, దారం కొట్టడం జరుగుతూవుంటే పోలీసు చూస్తూ ఊరుకోలేదు. పోలీసువారు వారి రక్షణ యివ్వవలసిన అవసరం వున్నది. రెజిమెంటలు బజారులో కూడా పిల్లలు స్కూళ్ల మీద రాళ్లు వేస్తే పోలీసువారు చేతి చేతారు తప్ప ఎవ్వరినీ కొట్టలేదు. కె. ఎస్. నారాయణగారు స్పెసిఫిక్ ఇన్సిడెంటు వుంది, నాకు యిస్తే నేను స్వయంగా వెళ్లి చూచి విచారిస్తానని మాత్రం మనవి చేస్తున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—కె. ఎస్. నారాయణగారూ, మీ దగ్గరవున్న విషయాలు మంత్రిగారికి అందజేయండి.

(శ్రీ) కె. అచ్యుతరెడ్డి :—వారు ఒక్కటైనా నిజం చెబితే మేము ఇన్ని డెంట్స్ చెబుతాము. కాని, అన్నీ అబద్ధాలు చెప్పడానికే తయారయ్యారు వారు. వారు చెప్పేదంట్లో నిజం లేదు—ఇండ్లలో కత్తిరించారు, అది చేశారు, ఇది చేశారు అంటే ఎంత మందిని కత్తిరించారు, ఎవరు కత్తిరించారు అనేది చెప్పాలి. నీవు కాదు, నీ తాత అన్నట్లు యీ దెబ్బలు కొట్టడం, ఇదంతా ఏమిటి ?

(శ్రీ) కొండా లక్ష్మణ్ బాపూజీ :—ఇండ్లలో చొచ్చి దారుణంగా కొట్టారనడంతోపాటు 20 కేసులు జరిగాయని చెప్పారు.

(శ్రీ) కె. వెంగళరావు :—నాకు వ్రాత మూలంగా యివ్వలేదు.

(శ్రీ) కొండా లక్ష్మణ్ బాపూజీ :—అది జరగడం లేదని చెప్పడం న్యాయమే కాని అట్రాసిటీస్ వేరే వాళ్ళు చేశారని చెప్పి, ఇండ్లలో చొచ్చి కొట్టారనేది మంత్రిగారు జస్టిఫై చేసినట్లే కదా. స్టూడెంట్సుగాని ఎవరుగాని జడలు కత్తిరించినా, కొట్టినా, ఏమి చేసినా ఎవ్వరూ ఒప్పుకోరు. అట్లా జరుగుతుంటే అటువంటివారిని పట్టి శిక్షించవచ్చు. ఇండ్లలోకి చొచ్చి కొట్టుతున్నారు అని చెబుతుంటే జడలు కత్తిరించారు అని వారంటున్నారు. అయితే, బజారులలో జడలు కత్తిరించారని, ఇండ్లలోకి పోయి ఆడవారిని కొట్టిస్తారా ?

(శ్రీ) కె. వెంగళరావు :—ఈ కాల్ అటెన్షను మోషనులో రెజిమెంటలు బజారులలో జరిగిన లాటీ ఛార్జి గురించి చెప్పారు. వారు యీ విషయం ఇప్పుడు నోటిమాట చెప్పారుగాని వ్రాసివ్వలేదు.

(శ్రీ) పి. గోవర్ధనరెడ్డి :—ఇండ్లలోకి చొరబడి దెబ్బలు కొట్టుతున్నారు అంటే పిల్లలను చెదరగొట్టారు కాని మంత్రిగారు పోలీసువారిచ్చిన రిపోర్టుమీద అంటున్నారు.

ఆధారపడకుండా, స్వయంగా తమ బుద్ధిబలంతో ఆలోచిస్తే బాగుంటుంది. అంతేగాని, ఆఫీసరులు వ్రాసిన రిపోర్టు మాకు యిస్తే ఎట్లా ? మనకు డెమొక్రసీ వున్నది, ప్రజాస్వామ్యం నడుస్తున్నది. మరి, ప్రజాస్వామ్యములో పోలీసు రాజ్యం నడిపిస్తే ఎట్లా ?

(శ్రీ) కె. ఎస్. నారాయణ (సికింద్రాబాదు) :—నేను యిచ్చిన మోషనులో యీ మాటకూడ వున్నది. "That the police led by the Circle Inspector of Police Gopalapuram area, Secunderabad have been terrorising the people of Regimental Bazar locality by beating them brutally and indiscriminately who are innocent persons while in some cases entering the private houses. This has been going on for the past three days. People are very much agitated over this." మాట్లాడు దగ్గర

గొడవ జరిగితే నేను ఒప్పుకోవడానికి కూడా సిద్ధంగా వున్నాను. స్కూల్సుకు దూరంగా వున్న బస్తీలలోకూడా వచ్చి కొట్టడం, బూతులు తిట్టడం, అమర్యాదగా ప్రవర్తించడం జరిగింది. కావాలంటే నేను వారిని తీసుకొచ్చి చూపిస్తాను. నాలుగు రోజులైనా యివ్వటికీకూడా వారి ఒంటిమీద దెబ్బలు కనబడుతున్నాయి

Mr. Deputy Speaker:—All that I would says is..

(శ్రీ) కె. ఎస్. నారాయణ:—సిటీలో ఎక్కడైనా జడలు కత్తిరించడం వంటివి జరిగాయేమో నాకు తెలియదు కాని రెజిమెంటల్ బజారు వరియాలో ఇది మాత్రం జరగలేదని మనవి చేస్తున్నాను.

Mr. Deputy Speaker:—All that I would say to ease the situation is you give those instances and the Minister will have to make sufficient enquiries and get information and try to take serious action against the concerned. That would solve the situation.

श्री शंकरी विशाल पित्ती:—यह सदन में जो बात कही गई है।

(శ్రీ) కె. వెంగళరావు:—రిటన్‌గా నాకు యిస్తే ఎంక్వయిరీ చేయిస్తానని చెప్పాను. ఆయన యిచ్చాను అనుకుంటే నేను వెళ్లాను అని కూడా అనుకోవాలి. ఇస్తే చూస్తాను.

Mr. Deputy Speaker:—Copies of the Wanchoo Committee report are being distributed to the Members at the Enquiry counter to-day. Members can collect the same.

Now Discussion on Demand No. XXIII.

ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 1969-70 VOTING OF DEMANDS FOR GRANTS.

DEMANDS No. XXIII-CO-OPERATION-Rs. 3,21,46,000.

(శ్రీ) ఎన్. రాములు:—అధ్యక్షా; ఈ నాడు గౌరవనీయులైన ముఖ్య మంత్రి గారు సహకార శాఖ డిమాండును ప్రవేశపెట్టారు. సహకార ఉద్యమం పట్ల దేశంలో ఎవరికి వ్యతిరేక భావం లేదనే విషయం నగ్న సత్యం. ఈ నాడు సహకార ఉద్యమం ప్రభుత్వ యంత్రాంగంలో నడుపబడుతున్న తీరుతెన్నులు చూస్తే దేశంలో ఈసహకార ఉద్యమం పట్ల ఏవగింపు కలుగుతుంది. ఇది సహకార ఉద్యమానికి తలవంపులని చెప్పకతప్పదు. ఈ సహకార కార్యక్రమం ఒక గుత్త దారీ విధానంగా కనబడుతుంది. పెట్టుబడిదారీ విధానం దేశానికి ఎంతో అభి వృద్ధి నిరోధకమని భావిస్తున్నాము. సహకార ఉద్యమం క్రింద ప్రభుత్వ పెట్టు బడితో కొందరు పాలకులు సహకార రంగాన్ని గుత్తకు తీసుకుని అధికారంలో ఉండి స్వప్రయోజనానికి ఉపయోగపరచడం వల్ల సహకార ఉద్యమం అంటేనే దేశంలోని ప్రజలకు ఏవగింపుగా తయారైనది. ఎటువంటి అన్యాయాలు, అక్ర మాలు జరుగుతున్నాయో తెలిసి కూడా ప్రభుత్వం దీనిని సక్రమమైన మార్గంలో పెట్టడం లేదు. ప్రజలకు సౌకర్యంకలిగించాలనే ఏ ఉద్దేశంతో ఐతే ఈ కార్య క్రమం ఉద్దేశించబడిందో ఆ ఉద్దేశం నేరవేరడం కోసమై ప్రభుత్వం ఎటువంటి

చర్యలను తీసుకోక పోవడం శోచనీయం. ఈ డిమాండును నేను వ్యతిరేకిస్తున్నాను. ఇన్ని సంవత్సరాలుగా శాసనసభలో చర్చలు కావించబడుతున్నా ప్రతిపక్ష సభ్యులు సలహాలు, సూచనలు చేస్తున్నా. వాటిని పాటించడానికి ప్రభుత్వం శ్రద్ధ తీసుకోలేకని సహకార రంగంలో జరిగే దుర్వినియోగంబట్టి అర్థం అవుతుందని మనవి చేస్తున్నాను. సహకార శాఖను ప్రజలకు ఉపయోగపడేట్టు చేయవలసిన విధి. కాబట్టి ప్రభుత్వంపై ఉందనే ఉద్దేశంతో ఈ అరాచకాలు, అక్రమాలు ప్రభుత్వ ధనం దుర్వినియోగం అరికట్టాలనే తలంపుతో కొన్ని సూచనలు చేస్తున్నాను. ఈ గుత్తదారి విధానం పోవాలంటే సహకార వ్యవస్థ గ్రామ గ్రామాన అందుబాటులో ఉండాలి. ప్రతి గ్రామంలోను సహకార సంఘం నెలకొల్పబడాలి. ఏ గ్రామానికి ఆ గ్రామానికే సహకార సంఘం నెలకొల్పకుండా 10, 15 గ్రామాలకు ఒక సహకార సంఘం ఏర్పాటు చేస్తే అక్కడ ఉండే పెద్దలు ఆ సహకార సంఘాన్ని గుప్పిటిలో పెట్టుకొని ఎల్లకాలం తమ ఆధీనంలోనే ఉంచుకుని కావలసిన వాటికి సహకార పరపతిని అందచేస్తూ అవసరమైన వారికి అందచేయకుండా పరిపాలనా విధానం సాగిస్తున్నారు. ప్రశ్నల సమయంలో గౌరవ మంత్రులు 28 సంవత్సరాలుగా కాకినాడ సహకార సంఘం అధ్యక్షులుగా ఉంటూ ఏకచ్ఛత్రాధిపత్యం వహించినవారు 59 వేల రూపాయలు దుర్వినియోగం చేశారని చెప్పటం పొరపాటని చెప్పారు. 28 సంవత్సరాలుగా ఆ అధ్యక్షుడు ఏ విధంగా పరిపాలన చేస్తున్నాడో ఎంత దుర్వినియోగం జరిగినది తెలుసుకోలేకపోయారంటే ప్రభుత్వం ఎట్లా నడుస్తున్నది అర్థం కాగలదు. ఆడిట్ జరుగుతుంది అన్నారు. మూడు సంవత్సరాలకు ఒకసారి జరగడంవల్ల యింత దుర్వినియోగం జరిగింది, సంవత్సరానికి ఒకసారి ఆడిటు చేయించి దుర్వినియోగం జరగకుండా చేస్తామని మంత్రిగారు అంటున్నారు. అంతమాత్రంచేత ఈ వ్యవస్థ చక్కదిద్దబడుతుందంటే నాకు నమ్మకం లేదు. మూడు సంవత్సరాలకు ఒకసారి ఆడిటు జరిగింది అనుకున్నా 28 సంవత్సరాలలో ఎనిమిది సార్లు ఆడిటు జరగాలి కదా. ఒక్కసారైనా ఎందుకు పట్టుబడలేదంటే దానికి ఒక్కటే కారణం. 28 సంవత్సరాలుగా ఏకచ్ఛత్రాధిపత్యం వహిస్తున్న అధ్యక్షులు ఆడిటు స్టాఫ్‌ను బుట్టలో వేసుకుని కార్యక్రమం జరుపుకుంటూ వస్తున్నాడనేది అర్థం అవుతుంది. సహకార వ్యవస్థలోని గుత్తదారీ విధానం పోవాలంటే సహకార సంస్థలలో వరుసగా రెండు సంవత్సరాలు అధ్యక్ష పదవి నిర్వర్తించకుండా ఉండడానికి వీలుగా బాన్ ఉంటే కొంతవరకు సఫలం అవుతుందని భావిస్తున్నాను. కనీసం రెండుసార్లు కంటె వరుసగా రాకుండా ఉండాలనే భావిస్తున్నాను. ఎన్నికలు జరిపితే మూడు సంవత్సరాలు అయ్యేసరికి పెట్టనే నెక్స్ట్ టరంలో రాకపోయినా మూడవ టరంలో రావచ్చును. కాని ఇమీడియట్‌గా రావడానికి ప్రయత్నం చేస్తే లోటుపాట్లు కప్పిపుచ్చుకోడానికి అవకాశం ఉంటుందని భావిస్తున్నాను. ఒకేసారి రెండు దఫాలకు మించి సహకార సంస్థలలో అధ్యక్షులుగా ఉండకుండా ఒక నియమం పెట్టవలసిందిగా కోరుతున్నాను. ఎవరైనా సరే ఒకేసారి రెండు సంస్థలలో ఆధిపత్యం వహించకుండా ఉండాలని నా సలహా సంస్థ రెండు సంస్థలలో ఒకేసారి అధ్యక్షులుగా ఉండడం వల్ల అక్కడా ఇక్కడా పట్టుబట్టు

చేయడానికి అవకాశాలున్నాయి. అందువల్ల రెండు సంస్థలలో ఒకేసారి అధ్యక్షులుగా ఉండడం మంచిది కాదేమో. ఈ ఏర్పాట్లు చేయకపోతే సహకార వ్యవస్థను పటిష్టం చేయడానికి అవకాశం ఉందని భావిస్తున్నాను. ఈ నాడు లెజిస్లేటర్సు జిల్లా స్థాయిలోని సంస్థలలో ఆధిపత్యం వహించకూడదని బాన్ పెట్టడం భావ్యమని భావిస్తున్నాము. 500 మంది ప్రజలున్న ప్రతి గ్రామంలోను ఒక సహకార సంఘం ఏర్పాటు చేయాలి. షేరు ధనం నగం ప్రభుత్వమే భరించడానికి ముందుకు రావాలని మనవిచేస్తున్నాను. సహకార సంఘాలను రిజిష్టరు చేసేటప్పుడు డిప్యూటీ రిజిస్ట్రారు రికమెండు చేస్తే సెంట్రలు బాంకుకు డిస్ట్రిక్షనరీ పవరు లేకుండా రిజిస్ట్రారు రికమెండు చేసిన తరువాత బాంకువారు రికమెండు చేయడానికి పూనుకోవాలని నిరాకరించడానికి అవకాశం లేకుండా ఉండాలని మనవి చేస్తున్నాను. సహకార వ్యవస్థ దేశంలోని ఆర్థిక జీవిత రంగాలలో వ్యవసాయ ఉత్పత్తి, పరిశ్రమలలో ప్రాససింగ్, మార్కెటింగ్, పంపిణీ, పరపతి, గృహ నిర్మాణం, కంస్యూమర్ సీడ్స్‌కు ఉపయోగపడడానికి అవకాశాలు కలుగజేస్తున్నాయని చెబుతున్నారు. నిజమే. ఎంతవరకు ఉపయోగం కలిగిస్తున్నాయి? వ్యవసాయ డిపార్టుమెంటులో వ్యవసాయ అభివృద్ధి కావలసిన పద్ధతులు వెంట వెంటనే ఆలోచించకుండా ఉంటున్నాయి. ఎందులోనైనా సహకార సంస్థలనేవి మన ఆహార పదార్థాలలో విటమినుల వంటివి. మనం తీసుకునే అవశ్యకరమైన ఆహారం లేనప్పుడు విటమినులు ప్రత్యేకంగా తీసుకోవలసి వుంటుంది. ఆ విధంగా వ్యవసాయంలోను లఘు పరిశ్రమలలోను తదితర రంగాలలోను సహకారాన్ని ప్రవేశపెట్టడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఎంతవరకు సఫలీకృతం అవుతున్నాయో చూస్తే దుర్వినియోగం ఎక్కువ అవుతున్నదని అర్థం అవుతున్నది. అటువంటి దుర్వినియోగం అరికట్టడానికి ప్రభుత్వం ఎప్పుడైతే ముందుకు వస్తారో ప్రజలకు అందుబాటులో ఉండడానికి కట్టుదిట్టంగా అమలు జరపడానికి ఎప్పుడైతే పూనుకుంటారో అప్పుడు నెరవేరుతుంది కాని ఏదో సహకార ఉద్యమం ప్రజలది అని చెప్పినంత మాత్రాన ప్రజానీకానికి అందుబాటులో ఉండదు. పెద్దవారికి అందుబాటులో ఉంటుంది. సామాన్యరైతుకు అప్పులు పుట్టకుండా వున్నాయి. రసాయనిక ఎరువులు సహకార రంగంద్వారా లభించాలంటే సామాన్యరైతుకి అందడం లేదు. ప్రభుత్వం వారు తప్పని సరిగా సహకార రంగంలో చిన్న రైతులకు అప్పులు రసాయనిక ఎరువులు తదితర సౌకర్యములన్నీ అందచేసి తీరాలి. చిన్న రైతులకు అందచేసిన తరువాత మిగిలినవారికి అందచేయడానికి పూనుకోవాలి. వారికి యివ్వవద్దనికాదు, ప్రప్రథమంగా అట్టడుగున పడినవారికి సహకారం లేకపోతే ఎట్లా? జీవనోపాధి గడవనివారికి ప్రిఫరెన్సు యిచ్చి తక్కినవారికి చూడాలనే నియమాలు సహకార సంఘపు చట్టంలో పెడితే తప్పనిసరిగా కొంతవరకు ఫలితం కలుగుతుంది, లేనప్పుడు ఫలితం శూన్యం అని చెప్పక తప్పదు. అదే విధముగా ల్యాండ్ మార్టిగేజి బ్యాంకులలో అవకతవకలు జరుగుతున్నాయి. అప్పులు కావాలంటే వాటి అధ్యక్షులుగా ఉన్నవారికి వారి బంధువులకు, స్నేహితులకు పార్టీ పెద్దలకు అప్పులు దొరకడానికి అవకాశం ఉంది. సొసైటీలో మెంబర్సుగా

చేరడానికి వ్యతిరేకంగా ఉంటారు. మెంబర్షిప్ యివ్వడానికి కూడా ముందుకు రారు. మెంబర్ను కావాలంటే నిరాకరిస్తున్నారు. అటువంటివి చేయకుండా తప్పనిసరిగా ఎవరైతే మెంబర్షిగా చేరుదామని దరఖాస్తు పెట్టుకుంటారో వారందరినీ చేర్చుకునే అవకాశం కూడా చట్టంలో పొందుపరచాలని మనవి చేస్తున్నాను. అప్పుల బట్వాడా ఆలస్యంగా జరుగుతున్నది. మంత్రిగారు చెప్పారు. 8 వారాలలో అప్పులు బట్వాడా కావడానికి తగు నిర్దేశాలు పంపించామని అన్నారు. వారు పంపిన ఉత్తరువులు తప్పనిసరిగా అమలు జరుగుతున్నాయో లేదో చూడాలి. ఉదాహరణకు పెక్కులి, ఇచ్ఛాపురం, సోంపేట తాలూకాలలో తుఫాను వచ్చింది. ప్రభుత్వం వారు ఎంతో ఉదారంగా గ్రాంటును యిచ్చినారు. అయినప్పటికి వారు ప్రజలకు అప్పులను బట్వాడా చేయడానికి అవకాశం లేని పరిస్థితులు పర్వడుతున్నాయి. ఏ విధముగా పర్వడుతున్నాయంటే పెక్కులి తాలూకాలో ఒ ఎం. ఎస్. లోన్సు 5 లక్షలు యివ్వబడినవి. వాటిని 50 % ఫెర్టిలైజర్సు రూపంలోనూ 50 % క్యాష్ రూపంలోనూ యివ్వనున్నారు. డి.సి.ఎం.ఎస్.లో గాని మిగతా సొసైటీలలోగాని ఆ ప్రాంతానికి ఎరువులు లభ్యం కాలేదు. అందుచేత ఒ. ఎం. ఎస్. లోన్సు ముందు ఎరువులు యిచ్చిన తరువాతనే నగదు యివ్వబడుతుంది. డి సి. ఎం. ఎస్. లో ఎరువులు అందుబాటులో లేవు కాబట్టి లోను బట్వాడా చేయము సగండరు పద్ధతిలో చేస్తున్నామనే పద్ధతిలో ఉన్నారు. ప్రభుత్వం వారి విధానం ప్రజలకు సహకారం అందజేయడానికి ఉద్దేశించబడినా ఉద్యోగస్తులు 4 లక్షలు ఒ.ఎం.ఎస్ లోను యివ్వబడినప్పటికి ఫెర్టిలైజర్సు యివ్వనిది లోన్సు డిస్బర్సు చేయమంటున్నారు. ఫెర్టిలైజర్సు ఎక్కడనుంచి తేవాలో తెచ్చుకునే ఆలోచన ప్రభుత్వంలో లేదు గార్డెంట్సు సరెండరు అవుతున్నవి. ప్రభుత్వం యిచ్చిన లాభం ఒక చేత్తో యిచ్చి రెండవ చేతితో తీసుకునే పద్ధతిలో ఉంది. షుగర్ ఫ్యాక్టరీస్ ఉన్నాయి. శ్రీకాకుళంలో కోఆపరేటివ్ ఫోల్డ్ క్రింద షుగర్ ఫ్యాక్టరీ ఆముదాలవలసలో ఉంది. మొత్తం నామిజెడ్ బాడి క్రింద మూడు సంవత్సరాలలో 8 లక్షల రూపాయలు నష్టం కలుగజేసినది. అటువంటి షుగర్ ఫ్యాక్టరీకి స్పెషల్ ఆఫీసరును అప్పాయింటు చేస్తే ఒక సంవత్సరంలో 70 లక్షల రూపాయలు లాభం పొందగలిగిందని తెలుస్తున్నది. అది సంతోషకరమైన విషయం. అందుచేత ఎల్లప్పుడూ స్పెషల్ ఆఫీసరుతో ప్రజాస్వామ్యంలో పరిపాలన సాగించలేము. నష్టం లేకుండా ఉండడానికి నాన్ ఆఫీషియల్సు కొందరిపైన దురుద్దేశ్యముతో ఆపాదిస్తున్నానని కాదు. సక్రమంగా పరిపాలన చేసి లాభాలు సంపాదించడానికి మ్యానేజరుని చేయాలనే తలంపు ప్రభుత్వానికి ఉందని తెలుస్తున్నది. ఇండస్ట్రీస్ డిపార్టుమెంటు మేనేజమెంటు తప్పనిసరిగా మేనేజరును చేయాలి. దానికి బైలా అమెండు చేయాలి. అమెండు చేయడానికి అక్కడ జనరలు బాడీ పెట్టకుండా అటువంటిది జరగడానికి వీలు లేదు. మేనేజరు అప్పాయింటుమెంటు అక్కరలేదని త్రిప్పి పంపిస్తున్నారని తెలుస్తున్నది. గత చరిత్ర జ్ఞాపకం తెచ్చుకుంటే అటువంటి చరిత్ర లక్షలు నష్టం రాకుండా ఉండడానికి కనీసం మేనేజరును అప్పాయింటు చేయడానికి ప్రయత్నం చేయాలని

మనవిచేస్తున్నాను. సహకారోద్యమం బడుగు ప్రజలకు ఉద్దేశించబడినదని అయినా అందలేదనేది ఈ లెక్కనుబట్టి అర్థం అవుతున్నది. దీనిలో రిక్షాలు ఆటో రిక్షాలు నడిపే కొందరికి చిన్న తరగతులవారికి సహకారం, లేబరు కంట్రాక్టు సొసైటీలకు సహకారం చేయడానికి వారికి సంఘాలు రిజిస్టరు చేస్తామన్నారు. సైకిలు రిక్షాల సంఘాలు రాష్ట్రంలో 20 రిజిస్టరు చేసినట్లు ఉంది. ఆటో రిక్షా సంఘం ఒకటే రిజిస్టరు చేసినట్లు ఉంది. ప్రింటర్సు ఏదో రిజిస్టరు చేశారు. లేబరు కాంట్రాక్టు సొసైటీస్ ఉన్నాయి కాని సహకారం అందజేయలేదు. కూలి జనానికి వేద ప్రజానీకానికి ఏదయినా సదుపాయం కలుగజేయాలంటే సహకార వ్యవస్థలో తప్ప మరొక చోట వీలులేదు. అందుచేత తప్పని సరిగా వాటిని ఉత్సాహపరచి ఎంకరేజిమెంటు యివ్వాలని కోరుతూ శెలవుతీసుకుంటున్నాను.

(శ్రీ జి. సూర్యనారాయణ(పాయకరావుపేట) :—అధ్యక్షా, సహకార రిమాండును బలపరుస్తూ కొన్ని విషయాలు ప్రభుత్వ దృష్టికి తేదలచుకున్నాను. ఈనాడు దేశంలో వ్యవసాయకంగా ముందుకు రావాలంటే సహకార సంఘాలు చాలా అవసరం. ఈ సహకార సంఘాలవల్ల మన దేశాన్ని ముందుకు తీసుకు రావలసిన అగత్యం ఎంతయినా ఉంది. దీనిలో అనేకమైన పథకాలకు డబ్బు ఎక్కువ గ్రాంటు చేశారు. కాని యిది ఆంధ్ర ప్రదేశ్‌లో వేద ప్రజలకు బాగు పడాలంటే సహకార సంఘాలు తోడ్పడాలి. అందుచేత దీనికి ఎక్కువగా గ్రాంట్సు యిస్తే బాగుంటుంది ఈనాడు దేశంలో మన రాష్ట్రంలో అనేకమైన తరగతులవారున్నారు. సహకార సంఘాలు చాలా అవసరం. కాని వాటిని జాగరూకతతో నడిపించాలి. సహకార సంఘాలలో పనిచేసేవారిలో కొంచెం అవకతవకలు ఉండడం చేతనే సహకార సంఘాలు అక్కడక్కడ కుంటుపడుతున్నాయి. నిజం తెలుసుకోవాలి. మంత్రిగారికికూడా అనుభవం ఉంది. ఈనాడు కాకినాడ మోటారు డ్రయివర్సు సహకార సంఘాలున్నాయి. బెజవాడలో ఉన్నాయి. విజయనగరంలో కో ఆపరేటివ్ టానింగు సొసైటీ ఉంది. అదికూడా కుంటుపడిఉంది. సహకార సంఘాలు ఎందుకు కుంటు పడుతున్నాయంటే అందులో సిబ్బందికి జాగరూకత లేదు. అందుచేత వారు అవకతవకలు చేయడంలో దీనికి కీడువస్తున్నదని భావిస్తున్నాను. సహకార సంఘాలలో ప్రెసిడెంటు వైస్ ప్రెసిడెంటు అనేవారు సహకార సంఘాలలో ఎవరున్నారంటే వేదవారు లేరు. కాస్త పెట్టుబడిదారో అందులో ఉంటున్నాడు. అందువల్లనే సంఘాలు కుంటుపడుతున్నవి. మధ్యదళారీలు కూడడం చేత వారే ప్రెసిడెంటు శక్రటరీ కావడం చేత వేదవారికి సహకారసంఘాలు లాభించక పోవడం, దినదినం కుంటువడిపోవడం జరుగుతున్నది. సహకార సంఘాలవల్ల ఎవరు బాగుపడుతున్నారంటే కొంత ఉపాది ఉన్నవారే బాగు పడుతున్నారు. కాని సామాన్యజనం, తిండిలేనివారు బాగుపడడానికి ఈ సంఘాల పని చేయ లేదని భావిస్తున్నాను. కారణం ఏమిటంటే వీరవారు ఎవరైనా 10 మంది సహకార సంఘాలు ధనసహాయం చేయండి. చేతివృత్తులు చేసుకుంటాము. వ్యాపారం చేసుకుంటాము. భూమి బాగుచేసుకుంటా

మంచే పెట్టుబడి లేక పేరు క్యాపిటలు ధనం కట్టడానికి అవకాశం లేకపోవడం చేత ఈ తరగతులను మినహాయింపు చేస్తున్నారు పేదవారికి ఋణ సౌకర్యాలు దొరకాలంటే వాటా ధనము లేకుండా దీర్ఘకాల ఋణాలు యిచ్చే ఏర్పాటు చేయాలి. విశాఖపట్టణములో లాండు మార్గిగే బ్యాంకులున్నవి. వాటిల్లో ఎంతోమంది సిబ్బంది వున్నారు. సూపర్ వైజరు, సెక్రటరీ, సీనియరు సూపరువైజరు, స్పెషల్ ఆఫీసరు, డి. ఆర్. ఓ., స్పెషల్ డి. ఆర్. ఓ. వీరంతా వున్నారు. ఏదైనా దరఖాస్తు రైతు ఋణముకోసము పెట్టుకుంటే ఆ కాగితము యింతమంది దగ్గరకు పోవాలి. ఈ సంవత్సరము అప్లికేషను పెట్టుకొంటే ఏ 10, 15 సంవత్సరాలనాటికో ఋణము దొరుకుతుంది. లాండు మార్గిగే బ్యాంకులు చుట్టూ రైతులు తిరుగుతున్నారు. ఏ శాసనసభ్యులను తీసుకొని వెళ్ళినవారికో దొరుకుతుందికాని సన్నకారు రైతులకు ఏమాత్రము ఉపయోగపడడములేదు. యింతమంది దగ్గరకు కాగితము పోయేటప్పటికి ఫైల్స్ నలిగిపోతున్నవి. 6 వేల రూపాయలు దాటిన ఋణము అయితే హైదరాబాదుకు రావాలిసివుంటుంది. దానికి చాలకాలము పడుతుంది. హైదరాబాదులో చాలరోజులు వుండిపోతున్నది. ఈ విషయములో తగిన మార్పు తీసుకొనిరావాలని మనవిచేస్తున్నాను. చిన్నకారు రైతాంగమును పైకి తీసుకొనిరావాలంటే చిన్న చిన్న అడ్డంకులు లేకుండా చూడాలని మనవి చేస్తున్నాను. ఒక బ్యాంకులో 40 మంది సిబ్బంది వుండడమువల్ల కాగితము ఎన్నిరోజులకు కదలని పరిస్థితి ఏర్పడుతున్నది. యింత సిబ్బంది అనవసరము అనుకొంటాను. దీనికి కొంతమంది రైతులనుంచి పేరు ధనము వసూలు చేస్తున్నారు. వారి డబ్బును ఆయినా వారికి యిచ్చివేయాలంటే యిప్పటి పరిస్థితి వుంటున్నది. విశాఖపట్టణములో 5, 6 సంవత్సరాలనుంచి కనువు వస్తున్నది. ఏమాత్రము పంట పండించుకొందామన్న సహకారము లేదు. పైరుపేటు మనీ లెండర్సునుంచి పెంచు వడ్డీకి డబ్బును తెచ్చుకొనే పరిస్థితి వస్తున్నది. వాస్తవ విషయాలను పరిశీలించి పేదరైతులకు ఋణసౌకర్యము అందచేయడానికి ప్రయత్నము చేయాలని మనవిచేస్తున్నాను. వారిజనులున్నారు. చేతి పనివారు వున్నారు. చేపలుపట్టేవారు వున్నారు. వారిలోమంచే ప్రెసిడెంటును, సెక్రటరీని పెట్టి సహకార సంఘాలు ఏర్పాటుచేసి వారికి ఋణ సౌకర్యాలు అందచేస్తే బాగుంటుంది. మధ్య మధ్య పెట్టుబడిదారులను పెట్టవద్దని మనవిచేస్తున్నాను. ఈ సంఘాలు జాగ్రత్తగా నడిపించినవాడు రాష్ట్రము పురోభివృద్ధి చెందగలదని మనవిచేస్తున్నాను.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు:—అధ్యక్షా, సహకార సూత్రము, సహకార రంగము గురించి ముఖ్యమంత్రిగారు చాల వివరమైన సిద్ధాంతాలతో కూడిన రిపోర్టును యిచ్చారు. సహకార సిద్ధాంతము సిద్ధాంతరీత్యా ఎంత చర్చించినా చాల ఉజ్వలమైన భవిష్యత్తు కలగనేరదని అభిప్రాయము కలుగుతున్నది కాని పవిత్రమైన సహకార సిద్ధాంతాన్ని ఎవరి చేతులలో పెట్టాలనే విషయాన్ని ఆలోచించవలసివచ్చినప్పుడు పెట్టుబడిదారీ దృక్పథముతో స్వార్థమే

ప్రధానముగా ఎంచే వ్యక్తుల చేతులలో పెడుతున్నాము. వారు తమ పార్టీ ప్రాబల్యాన్ని, తన ప్రాబల్యాన్ని, తన గ్రూపు ప్రాబల్యాన్ని పెంచుకోడానికి ఈ సహకార సిద్ధాంతమును వారి యిష్టమువచ్చినట్లు ఉపయోగించుకొందామనే దృష్టి వున్నప్పుడు యిది సామాన్య ప్రజానీకము ప్రయోజనాలను పూర్తి చేయడానికి ఎట్లా ఉపయోగపడుతుంది అనేది ఆలోచించవలసి వుంటుంది. అధికార పార్టీ కీలుబొమ్మలుగా తయారైనవారి చేతులలో ఈ సహకార సిద్ధాంతము బంధించబడి, సామాన్య ప్రజానీకానికి శ్రేయస్సును కల్గించేదికాకుండా వారికి గుదిబండగా తయారై, వారి అభివృద్ధికి ప్రతిబంధకముగా తయారై నవ్వులపాలు చేయడము జరుగుతోంది. అని క్రొత్తగా చెప్పవలసిన పనిలేదు మంచికూడ చేస్తున్నాముకదా అని విజయభాస్కర రెడ్డిగారు ఉత్సాహముగా చెబుతూ వుంటారు. మంచిని ఎప్పుడైనా మెచ్చుకొంటూరా లేదా అని అంటూవుంటారు. మంచిని మెచ్చుకొందామని ఎంత ప్రయత్నము చేసినా, పెట్రోమాక్సుపెట్టి ఎంత వెతికినా మంచికంటె చెడు ఎక్కువగా వుంటున్నది. మంచిని చూడడానికి ప్రయత్నము చేసినవారి కళ్లు కప్పబడిపోతున్నవి. మంచిని చూడ్డము అసాధ్యమై పోతున్నది. ఈ సహకార రంగము సమాజాభివృద్ధికి దోహదమయ్యే కార్యక్రమాలకు ఆటంకపరిచేవారి చేతులలోకి పోతున్న అనేక ఉదాహరణలు యివ్వగలను. కో ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్ రాజకీయ నాయకుల చేతులలో కీలుబొమ్మలుగా తయారై వారి ప్రయోజనాలకు అంగాలుగా తయారైనవి. గత సంవత్సరము, వారి రిపోర్టులోనే స్పిన్నింగు మిల్లుకు 2 లక్షల 25 వేల చిల్లర నష్టము వచ్చినదని చెప్పారు. 84 లక్షల 69 వేల 660 రూపాయల ఔట్ స్టాండింగ్ లోన్సు వున్నవి. ఈ స్పిన్నింగు మిల్లు ఎప్పటికైనా ఈ లోన్ పూర్తి చేస్తుందా ? తన కాళ్ళపైన తను నిలబడగలుగుతుందా ? కార్మికులకు జీవన భృతి కలుగచేయగలదా అని అడగవలసివస్తున్నది. ఈ మిల్లు మూలన పడిపోవడము తప్ప భవిష్యత్తు లేదని మనవిచేయవలసి వుంటుంది. సెంట్రల్ హాండు లూమ్ కో ఆపరేటివ్ సొసైటీ. దీనిని గురించి ఎన్ని గ్రంథాలు వ్రాసినా తరగదు. గత సంవత్సరము జూన్ మాసములో ప్రశ్న వేస్తే 17 జూన్ నాడు పరిశ్రమల మంత్రిగారు దానికి జవాబు యిచ్చినారు. ప్రైమరీ సొసైటీలకు ఇంపోర్ట్ చేసి యిస్తున్న కలర్ కెమికల్స్ కోటాను పోలాపూర్‌లోని అరవింద కంపెనీకి అమ్ముకొని 75 వేలు లాభమును సంపాదించుకొనడము జరిగింది. సెంట్రల్ కో-ఆపరేటివ్ వీవర్సు సొసైటీ ఆదర్శవంతముగా వుండవలసినది. ఈ పని చేసినట్లయితే చిన్న సొసైటీల భవిష్యత్తు ఏమిటి ? వారు చేయగలిగినది ఏమిటి ? ఈ విధంగా బ్లాక్ మార్కెటు చేసి ఎవరికి దొరికినది వారు సంపాదించుకొంటున్నారు. కరీంనగర్ జిల్లాలో తాలూకా అగ్రికల్చరు కో ఆపరేటివ్ సొసైటీ డబ్బు 8 లక్షలు రూపాయలు ఆ సొసైటీ అధ్యక్షులు, డైరెక్టర్సు కొంతమంది, అక్కడున్న అధికారులు స్వాహా చేశారు. దానిని గురించి ఎంక్వయిరీ జరిగింది. ఆడిట్ జరిగింది. ఒక సంవత్సరము కాదు, 2, 3, సంవత్సరాలు పడుతుంది. 2, 3 లక్షల డబ్బు ను దుర్వినియోగము చేసి, ప్రజల ముందు దుర్మార్గులుగా పేరు పొందిన ప్రబుద్ధుడు

కరీంనగరులో, హైదరాబాదులో యింకా ప్రజా సామాన్యులుగా మంత్రుల వ తిరుగుతూ వ్యవహరించ గలుగుతున్నాడు. అనేక్ పైన కేసు కాకపడగలిగి బజారులో అందరు నయాపైసలు పిక్ పాకెట్ చేసి వాటిని దొంగ లెక్కకట్టి అరెస్టు చేసి, ఒక కార్యక్రమానికి పూనుకుంటాం. ఇంత ప్రయిత్ నించి కేసు ఉన్న తరువాత అడుల డబ్బు దుర్వినియోగం చేసిన వారిని పట్టుకో డానికి ప్రాసీజరు అడ్డు వచ్చినది. నాకు తెలుసు. ప్రాసీజరును గౌరవించా ప్రాసీజరు లేకపోతే దుర్వార్గులు పరిపాలన చేస్తే చాల అరాచకాలు జరుగుతా కాని ప్రజా స్వామిక సంస్థలను అభివృద్ధి చేయడానికి పూనుకున్నప్పు ప్రాసీజరును అధిగమించడానికి దానిని స్వీకరణను పూర్తి చేయడానికి సంవత్సరా తరబడి చేయడమూ వారం రోజులలో చేయలేమా ప్రజల ద్రవ్యాన్ని దుర్వి యోగం చేసి నాయకుడుగా చలామణి అవుతున్న కాంగ్రెసు పార్టీ సభ్యులు ఉన్నప్పటికి కాంగ్రెసు పార్టీ ప్రధాన కార్యకర్తలుగా చలామణి అవుతున్నప్పటి వారి చేతులకు సంకెళ్లు వేసి మీరు ప పార్టీ వారు కాదన్నండి కాంగ్రెసు వా కమ్యూనిస్టువారు అని కాదు. ప్రజాద్రవ్యం దుర్వినియోగం చేసిన దుశా ర్లులను పట్టుకొని సంకెళ్లువేసి బజారులో త్రిప్పి వారిని హింసలుచేసి జైళ్ళలో పెట్టడానికి ప్రయత్నం చేశారా చేసడానికి ధైర్యముందా—నిన్న కాదు మొన్న సిరిసిల్లలో ఆలేరు టాళాలో ఒకాయన 23 వేలు ఒకాయన 13 వేలు, ఒకాయ 7 వేలు ఒకాయన 5 వేలు కాజేశారు. అవి లెక్క వేస్తే 60 వేలు అని స్టేట మెంటు ఇచ్చాము. మొన్న నేను సిరిసిల్ల వెళ్ళి చూస్తే ఆక్కడున్నప్రజలు కొ. తమరు 60 వేలు అన్నారు ఇది 80 వేలు అని నిర్ధారించారు. 80 వేల రూప యలు అక్కడున్న కేషియర్ మొదలు క్లర్కు మొదలు అధ్యక్షులు మొదల అందరూ డబ్బు తీసుకున్నారు. యీ రోజు సహకార సంఘాలకు అధ్యక్షులుగా వచ్చి దాని డబ్బు ఎవరు ఎంత తొందరగా దిగమింగుతారు ఎవరు ఎంత తొందరగ జీర్ణించుకున్న తరువాత ప్రభుత్వం చేతుల నుంచి తప్పించుకో గలుగుతారు జీర్ణ చేసుకుంటారు. వారు చేయవలసిన రాజకీయములు అవి. వారి మండే పలుకుల అని చెప్పి యీ దుర్బుద్ధి యీ దుష్ట ప్రభుద్ధి కలిగి వారు సంఘంలో చలామణి అవ తున్నారు. ధైర్యంగా నడుస్తున్నారు. దానికి కారణం మంత్రిగారు గమ నించాలి. అది ఒకటే కాదు. లాండు మార్టగేజి బ్యాంకులున్నాయి. కో. ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీలున్నవి. క్రెడిట్ సొసైటీల గురించి మంత్రిగారు చాల లెక్కలు ఇచ్చారు. వేల గ్రామాలలో 90 శాతము గ్రామాలలో కో. ఆపరేటివ్ ఉద్యమములు వచ్చినాయి. యీ కో—ఆపరేటివ్ సొసైటీలలో నా దృష్టిలో నా జిల్లాలో అనుభవం చూస్తే మిగతా మిత్రులు మంత్రులుచేసే ఉప న్యాసాల సారాంశాలు వింటే యీ నాడు క్రెడిట్ సొసైటీస్ ద్వారా లక్షల రూపాయలు చలామణి అవుతున్నాయి. దేశంలో చాల కోట్ల రూపాయలు చలామణి అవుతున్నాయని చబుతున్నారు. కాని యీ చలామణి వలన గతిగే పర్ పస్ ఏమిటి—ఎక్ట్యువల్ డబ్బు సంపాదించుకొని ఉద్యోగాన్ని అభివృద్ధి చేసు కొనడానికి తోడ్పడుతున్నాయా లేక మధ్య దళారీలుగా బాంకర్లుగా ఉన్న

మధ్య దళారీలకు డబ్బు సర్క్యులేషను పెంచడానికి ఉపయోగిస్తున్నాయా అని పరిశీలిస్తే యీ నాడు యీ డబ్బు అంతా మధ్య దళారీలుగా ఉండి గ్రామ వ్యాపారస్థులుగా ఉండి గ్రామాలలో మనీ లెండర్సుగా ఉన్న వారే యీ సొసైటీస్‌కు అధ్యక్షులుగా కార్యదర్శులుగా ఉండి వారే తమ చేతి నుంచి డబ్బు కట్టడం సొసైటీకి మళ్లీ సొసైటీలో క్రెడిట్ 60 వేలు తెచ్చుకుని ఇంట్లో దాచుకుని మళ్లీ బుణాలిప్పడం జరుగుతోంది. ఏక్‌ట్యువల్‌గా చెప్పాలంటే 60 శాతం తగ్గకుండా గణనీయమైన సంఖ్యలో వచ్చే యీ డబ్బు మనీలెండర్సు చేతులలోకి పోయి వడ్డీ వ్యాపారం పెంచడానికి ఉపయోగపడుతోంది. యీ కో-ఆపరేటివ్ డబ్బు తప్ప డైరెక్టుగా అవసరమయిన వారి చేతులలోకి పోవడంలేదు. కాబట్టి యీ ఉపోద్ఘాతంతోనే నేను ముగించవలసివస్తుంది. అయినప్పటికి యీ నాడు యీ అనుభవాల తరువాత మనం చెప్పే మాటల్లో సోషలిజమును కో-ఆపరేటివ్ సెక్టారులో అన్ని రంగాలలో ఉత్పత్తి బహుముఖ కార్యక్రమాలలో సహకార వ్యవస్థను చర్చించి యీ విధంగా ఆద్యంతంగా చేస్తామని చెప్పుటనేముందు ఒక విషయం చెప్పక తప్పదు. అదేమంటే మనం పాలసీ రీత్యా యీ ఆక్టు అమెండు చేస్తున్నామంటున్నారు. నింతోమే ఇంకా అనేక అమెండుమెంట్లు రావాలి. అనేక అమెండుమెంటులు తెచ్చి చేస్తే మంచిదే. ఫుల్‌ప్రూఫ్ రాకపోవచ్చు. ఎందుకంటె ఎంతవరకయితే యీ పెట్టుబడిదారీ భూస్వామ్య పద్ధతిలో అనుసరించేవాళ్ళు రాజకీయ ప్రాబల్యంలో ఉంటారో ఎంతవరకయితే కాంగ్రెసు పార్టీలో ఉన్న పెట్టుబడిదారీ ఫ్యూడల్ సిద్ధాంతంలో ఉన్న నాయకులు అధికారం చలాయిస్తుంటారో అంత వరకూ యీ సంస్కరణలు రావడం అసంభవం. మీరు హృదయపరివర్తన చేసుకుని సోషలిస్టుగా మారిపోతామని అనుకుంటె అనుకోవాలవి చెబితే అదికూడ అసంభవమని మనవి చేస్తున్నాను. దేశంలో అధికారాలు యీ పెట్టుబడిదారి వర్గాల నుంచి హస్తగతమై పెదప్రజలు ప్రతినిధులపైన ప్రజాస్వామ్య సంస్థలలోకి రాదో అంతవరకు యీ సహకార వ్యవస్థలను మనం సంపూర్ణంగా బాగుచేయలేము అయినప్పటికి ఉన్న పరిమితులలో సహకార వ్యవస్థలు బాగువరచడానికి ప్రభుత్వానికి చట్టాలు చేయడానికి అవకాశం అవసరం ఉంది. దానికి మేము సహకరిస్తాము. కాని ఇదివరకే ఒక సందర్భంలో మనవి చేసినట్లు సాధ్యమయినంతవరకు ప్రయత్నించి కో-ఆపరేటివ్ డబ్బును పేద ప్రజల చేతులలోకి పోయే సందర్భం రైతుగాని కూలీలుగాని ఎవరయినాగాని వారికి ఇది కేష్ రూపంలో కాకుండా కైండ్ రూపంలో ఇచ్చేటట్లు చేస్తే బాగుంటుంది. ఆయిల్ ఇంజన్లుగాని, ఎలక్ట్రిక్ మోటార్లుగాని, ఎరువులుగాని ఇతరవస్తువులుగాని వస్తురూపంలో ప్రజలకు అందించే ఏర్పాటు ప్రభుత్వం చేస్తే బాగుంటుంది. అలా చేయడానికి ప్రభుత్వం మార్కెటింగు సొసైటీ ఏర్పాటుచేసి దానికి అవసరమయిన పరిశ్రమలు కూడ ఏర్పాటుచేసి పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించి వారిద్వారానే నేరుగా ఇప్పిస్తే బాగుంటుంది. ఎలక్ట్రిక్ మోటార్సు సంస్థలతో డైరెక్టుగా ప్రభుత్వం ఆర్డర్సు వేసి జిల్లాలలో తాలూకాలలో ఇవ్వడానికి వీలులేదా? కొంతమంది వ్యతిరేకించవచ్చు. మాకు ఇబ్బందులు వస్తాయి. వాటర్ షైట్ కంపార్టు

మెంటులో పెట్టి అబ్బందిపెడతారా అనుకున్నాను. కాని నిజంగా ప్రభుత్వం దుర్వినియోగమయిన డబ్బు వసూలు చేస్తామని చెప్పారు. ప్రభుత్వం కో-ఆపరేటివ్ ఆర్గనైజేషన్ను అమెండ్ చేయడం ద్వారానో ఆర్డినెన్స్ ద్వారానో ఆ అన్నీ యీ నాడు సైన్డ్ రూల్స్‌లో ఇచ్చే ఏర్పాటు చేయాలి. వారు తిరిగినంతవరకు కార్యక్రమం వచ్చినప్పుడు ఆ ఉద్యోగుల మీదనే ప్రధానంగా కార్యక్రమం చేయడం కాదు. యీ కో-ఆపరేటివ్ ఉద్యమం వ్యాప్తానికి అన్ని రకాల ఉద్యోగులు ఉన్నారు కాని దానికి ప్రధాన కారణం సూపర్ అధికారులు ఎగ్జిక్యూటివ్ కారణం యీ సూపర్ అధికారుల్ని ఏదైనా ఒక విధంగా కో-ఆపరేటివ్ సొసైటీస్ నాయకులుగా చలామణి అయి తమ స్వార్థానికి ఉపయోగించుకున్నారు. కాని సరియైన విధంగా న్యాయంగా పనిచేస్తున్న అధికారులను ఉపయోగించుకోలేదు. వ్యక్తిగతంగా చెడగొట్టి సొమ్ము దుర్వినియోగం చేస్తున్నారు కాబట్టి యీ సూపర్ అధికారులు ఎలిమినేట్ అయ్యేటప్పుడు ఎవరు రావాలి? ఎన్ని సంవత్సరాలయినా మొదలయిన వని అమలుపరచడానికి ప్రభుత్వం ఏర్పాటు చేయాలి. అంతేకాదు అవకతవకలు అయినప్పుడు ఎవరయినా డబ్బు దుర్వినియోగం చేసినప్పుడు వాళ్ళ ఆఫీసర్లు కాబట్టి ఇండివిడ్యువల్ బాధ్యత లేదు. వాళ్ళు పర్మిట్ చేయలేదు అని అనకుండా దుర్వినియోగం చేశారని తెలిసిన తరువాత మంత్రిగారికో కలెక్టరుగారికో ఆ విషయం వారి దృష్టికి వచ్చిన తరువాత వారం పదిహేను రోజులలో డిపార్టుమెంటువారు ప్రయివేటు ఫీల్డ్ ఎంక్వయిరీ చేసి వెంటనే పోలీసులకు అప్పగించే కార్యక్రమం చేస్తే అప్పుడు ఒక విధమయిన భయము, ప్రజల దృష్టిలో దుర్మార్గులుగా చలామణి అవుతామను అనే క్రిమినల్ లయబిలిటీ ఉంటుంది. కాబట్టి వారం పదిరోజులలో తప్పనిసరిగా వారిని పోలీసులకు అప్పగించే పద్ధతి ప్రభుత్వం అవలంబిస్తే తప్ప లాభం లేదు. కాబట్టి ఆ పద్ధతిలో ప్రభుత్వం వ్యవహరించాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి రాములు:— అధ్యక్షా! సహకార సంస్థ చాలా ఉత్కృష్టమైన సంస్థ చాలా దీర్ఘకాలంగా ఈ సంస్థ పనిచేస్తున్నది. దీని ఆశయాలు సిద్ధాంతాలు చాలా మంచివి అయినప్పటికీ, దీనిలో చాలా లోపాలు ఉన్నందువలన, వీనిలో ముందుకు పోలేకుండా ఉన్నాము. ఈ సందర్భంలో మీ దృష్టికి కొన్ని విషయాలు తెస్తున్నాను. గ్రామీణ పరపతి సంఘాలలో రైతులు అప్పులు తీసుకొనే సందర్భంలో రిజిస్ట్రార్ వద్ద ఎన్నో సాధకబాధకాలకు రైతులు గురి అవుతున్నారు. సరియైన సైజులో రిజిస్ట్రేషన్ చేసే సందర్భంలో వాళ్ళు అక్కడ లంచాలు తీసుకుని రిజిస్ట్రేషన్ చేసే అలవాట్లు ఉన్నాయి. దానిద్వారా రైతులకు ఎక్కువ ఇబ్బందులు కలుగుతున్నాయి. కాబట్టి ఈ రిజిస్ట్రేషన్ సందర్భంలో లంచాలు తీసుకోకుండా, ఆ పద్ధతిని అరికట్టాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అంతేకాకుండా రైతులు అప్పులు తిరిగి చెల్లించిన తరువాత తిరిగి బ్యాంకుల ద్వారా పొందే పద్ధతి సరియైన సైజులో రైతులు పొందలేకపోతున్నారు. కాబట్టి సరియైన సైజులో, సీజన్‌లో రైతులకు ఇచ్చేటటువంటి ఏర్పాటు చేయవలెనని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అంతేకాకుండా నాగార్జున సాగరు ఎడమకాల్వ క్రింద మిర్యాలగూడెం ప్రాంతములో చాలా అసక్తి

భూమి ఉంటె అక్కడ సొసైటీ పెట్టించి చేసి అక్కడ సహకార చక్కెర ఫ్యాక్టరీని ఏర్పాటు చేయవలెనని ప్రభుత్వం దృష్టిలో ఉన్నది ఇంతవరకు ఈ డిమాండులో దాన్ని గురించి ఏలాంటి వివరాలు చూపెట్టలేదు. అది చాలా అనువైన ప్రదేశము కాబట్టి మిరియాలగూడెములో సహకార చక్కెర ఫ్యాక్టరీని సత్వరంగా ఏర్పాటు చేసేదానికి ప్రభుత్వం పూనుకోవాలని మనవి చేస్తున్నాను. అధ్యక్షా! సహకార రంగంలో ఎంతోమందికి రైతులకే కాకుండా ఎన్నో రంగాలలో ఉన్నవాళ్ళకు, ఎన్నో వృత్తులవాళ్ళకు ఆవకాశాలు కలుగ జేసింది. కాని ఈ డిమాండులో చూస్తే చాలా విచారపడవలసివస్తున్నది. ఒక పెద్ద వృత్తిమీద జీవించేటటువంటి కొన్ని లక్షలమందిని ఆ వృత్తివాళ్ళను ప్రభుత్వ దృష్టిలో లేకుండా చేసినందుకు నేను చాలా విచారాన్ని ప్రకటిస్తున్నాను. గీతపారిశ్రామికులు తెలంగాణాలో దాదాపు 70 లక్షల మంది చాలా ఉత్కృష్టంగా వారు జీవిస్తూ ఎన్నో కష్టనిష్టూరాలకు లోబడి, కేవలం ఈ వృత్తి మీద జీవించేవాళ్ళు ఉన్నప్పుడు కొన్ని సంవత్సరాల క్రిందట కళా వెంకట్రావు గారి హయాములో గీతపారిశ్రామికులకు సహకార సంఘాల ద్వారా మాప్లూ ఇవ్వాలని వారి దయవలన వారికి కొన్ని అవకాశాలు కలుగజేసిఉండిరి. కాని నేటి వరకు అభివృద్ధి చెందే బదులు దినదినానికి చాలా వెనుకకు పోవడం చాలా విచార కరమైన విషయం. సహకార సంఘాలలో లోపాలు అటు ఉంచి, గీత పారిశ్రామికులు చాలా అన్యాయాలకు, అక్రమాలకు లోనవుతున్నారు. ప్రభుత్వము వాళ్ళకు ఏలాటి సహకారము ఇవ్వనందుకు నేను చాలా విచారిస్తున్నాను. ఇప్పుడు తెలంగాణాలో 1914 సహకార సంఘాలు నడుస్తున్నట్లు తెలిసింది. కాని వీళ్ళు ఎన్నో అన్యాయాలకు గురి అవుతున్నారు. చెట్లమీద వక్కేదార్లకు సంపూర్ణమైన అధికారాలు ఉన్నందువలన, ఎక్కడైతే, గీత సహకార సంఘము ఉన్నదో, ఆ గీత సహకార సంఘము తరఫున నుంచి ఆ వక్కేదార్లకు, పెత్తనం దార్లకు, గ్రామ కరణాలకు, మునసబులకు మొదలగువారందరికి ప్రతి సంఘము నుంచికూడా దాదాపు 50, 60 చెట్లు ఉచితముగా ఇస్తేనే తప్ప లేకపోతే అక్కడ మాప్లూ నడిచేదానికి ఏమాత్రము అవకాశము లేకుండా ఉన్నది. ఈ విషయము ప్రభుత్వ దృష్టికి ఎన్నో పర్యాయాలు తీసుకురావడం జరిగింది. ఆ రిజర్వేషన్ పద్ధతివలన వాళ్ళు స్వేచ్ఛను పూర్తిగా కోల్పోయి ఈ సహకార సంఘాలను విజయవంతంగా నడిపించలేకపోతున్నారు. దానికి చట్టములో సవరణ తీసుకువచ్చి ఆ చెట్లమీద పరిపూర్ణమైన హక్కు గీత పారిశ్రామికులకు కలుగజేస్తేనే తప్ప లేకపోతే అవి నిష్ప్రయోజనమని మనవిచేస్తున్నాను. అంతే కాకుండా ప్రతి సంవత్సరముకూడా 8 పర్సెంటు ఈ గీత పారిశ్రామికులకు ప్రభుత్వము పెంచుతూపోతున్నది. వాళ్లకు ఏలాంటి సౌకర్యాలు లేవు. ప్రతి సంవత్సరము 14 కోట్లు రూపాయలు గీత పారిశ్రామికులు కష్టించి, శ్రమించి, 8 పర్యాయాలు చెట్లు ఎక్కి దిగి ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి వారు ప్రభుత్వానికి లాభము కలుగజేస్తున్నప్పుడు, వాళ్ల విషయంలో ఏలాంటి ఆలోచన చేయక పోవడం అది సవతి తల్లి ప్రేమగా ప్రభుత్వము చూపడం చాలా విచారకరమైన విషయము. అంతేకాకుండా ఇప్పుడు, సహకార కేంద్ర బ్యాంకులో 744

మాత్రం కేటాయింపు పొందేదానికి అవకాశము కల్పించినారు అది చాలదు. ఇంకా 50, 60 మంది సహకార కేంద్ర కేటాయింపు కోస్సరకు అవకాశము కల్పించాలని మనవిచేస్తున్నాను. తరువాత, బిల్లా సహకార సూపర్వైజింగు ద్వారా, నల్గొండ బిల్లాలో అర్ధకోటి 60 వేల రూపాయలు ఈ మధ్య 7.8 వ తేదీన గల్లంతు అయింది. ఆ 60 వేల రూపాయలు ఈ సొసైటీ దగ్గర ఎందుకని పెట్టవలసివచ్చిందో ఇంతవరకుకూడా ప్రభుత్వమువారు ఇన్వెస్టిగేషన్ చేస్తున్నది. ఇంత వరకూ ఏమీ తేలడంలేదు. దానికి కారణము ఏమిటో, దానిలో ఏదో గూడుపుఠాని ఉన్నది. ఈ విషయములో సత్వర చర్యలు తీసుకొని దానిని విచారణ చేయవలసిందని నేను కోరుతున్నాను.

శ్రీ బి. శేషాచారం.—అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన బిల్లును నేను వ్యతిరేకిస్తున్నాను. ఇది చాలా వ్యవసాయ దేశం. కృషి వృద్ధికి సహకార సంస్థలు చాలా అవసరము. ఈ సహకార సంస్థలు యీనాడు పేద ప్రజానీకానికి, పేద రైతులకు ఏమాత్రం ఉపయోగకరంగా లేవు. వీటి పేరు సేవా సహకార్థ పరపతి సంఘాలు. సేవ ఎంత ఉన్నదో, ఎటులో సేవ అంత ఉన్నది. ఈ సహకార పరపతి సంఘాలలో, సేవా లేదు; సహకారం లేదు; పరపతి లేదు. ఈ సంస్థలలో డబ్బు ఉన్నవారికి భాగస్వాములకే పరపతి ఉన్నది. ఈ పేకేజి స్కీము వచ్చిన సందర్భంగా భూమి లేని రైతులకు అప్పు ఇవ్వకూడదనే నిబంధన ఉన్నది. ఎకవరకు భూములేని రైతులకు జామీనుమీద 25 రు; 50 రు; రుణం ఇచ్చేవారు. ఈ పేకేజి స్కీము వచ్చాక అది పూర్తిగా నశించిపోయింది. కౌలుదార్లకు ఇందులో అప్పు ఇవ్వవచ్చును అని నిబంధన ఉంది. అయితే భూమి యజమాని తనవాడు కౌలుదారుఅని ధ్రువపరిస్తేనే ఆ కౌలుదారుకు అప్పు దొరుకుతుంది. అతని కౌలు హక్కును గుర్తిస్తూ అతడిని కౌలుదారు అని ఏ యజమాని ధ్రువపరిస్తాడు? ఎవరూ అతడు కౌలుదారని ధ్రువపర్వటంలేదు. జామీను అప్పులు విషయంలో ఒక లోపం జరుగుతున్నది. షేర్ అమౌంట్ క్రింద కొంత, ట్రిఫ్ట్ డిపాజిట్ క్రింద కొంత వసూలు చేస్తున్నారు. ఒక అసామి 500 రు. జామీను అప్పుక్రింద తీసుకొన్నాడు అనుకోండి. ఆ 500 రు. లకు 25 రు; డిడక్ట్ చేస్తున్నారు. అతడు ఆ డబ్బు వడ్డీతో సహా కట్టుకొన్నట్లయితే అందులో 5 రు.లు విరగ కోసుకొని ట్రిఫ్ట్ డిపాజిట్ క్రింద షేర్ ధనంక్రింద కట్టుకోవడం సరైనదికాదు. అది విరమించాలని కోరుతున్నాను గ్రామాలలో విపరీతంగా వడ్డీలు పెరిగి పోతున్నవి. గ్రామాలలో సహకారసంస్థలు ఉన్నందువల్ల వడ్డీ తగ్గుతుందనే ఆలోచన రైతులకు ఉంది. ఈనాడు గ్రామాలలో 100 కి ఆరుంపావలా వసూలు చేస్తున్నారు. రైతులు పేదవారు నానా ఇబ్బందులు పడుతున్న పరిస్థితిలో యీ సహకార సంస్థలు పేదవారికి పేదరైతులకు కూలివారికి ఉపయోగపడేటట్లు చేయాలని కోరుతున్నాను. చాలాచోట్ల సహకార సంఘాలలో సుధీర్ఘకాల రుణాలు ఇవ్వటంలేదు. తనఖామీద ఇచ్చేటటువంటి మధ్యకాలిక రుణాలు ఇవి. తనఖామీద ఆస్తి వామీ పుచ్చుకొని యీ లోన్స్ ఇవ్వటం జరుగుతుంది. కాని

చాలా సొసైటీలలో ఇది జరగటంలేదు. కనీసం 5 సంవత్సరాలలో యీ మధ్య కాలిక రుణాలు ఇవ్వటానికి ఏర్పాటుచేస్తే యీ లాండ్‌మార్టిగేజ్ బ్యాంకులకు ఎక్కువగా పెళ్ళే పరిస్థితి ఉండిదు. 5 సం.లు, 10 సం.లు లిమిట్ పెట్టి భూమి వాల్యూ మీద మధ్య కాలిక రుణాలు యీ సహకార సంఘాలద్వారా మంజూరు చేయాలని కోరుతున్నాను. సొసైటీలలో బినామీ లోన్స్ ఎక్కువ అయినవని చెబుతున్నారు. బినామీలోన్స్ కొన్ని సొసైటీలలో ఉన్న మాట వాస్తవమే. కాకినాడ సొసైటీలో 20 సం. ల నుండి 60 వేల రు. లు మిస్‌ఎప్రోప్రియేషన్ అయింది అంటే ఎంతవరకు యీ బినామీ లోన్సు ఉన్నవో చూడండి. బినామీ లోన్స్ జరగకుండా ఉండటానికి పాస్‌బుక్స్ ప్రవేశపెడతామన్నారు. కాని చాలా సొసైటీలలో పాస్‌బుక్స్ ఇవ్వటంలేదు. పాస్‌బుక్స్ఇస్తే రైతులు యీ బినామీలోన్స్ ఎక్కువగా పొందటానికి వీలుండదని నేను మనవిచేస్తున్నాను. ఈ సొసైటీలకు ప్రతి సంవత్సరం ఎలక్షన్స్ జరుగుతున్నవి. ఆ ఎలక్షన్స్‌కు రహస్య బేలట్ ఉండదు. ఒక సంవత్సరం ఎన్నికైన ప్రెసిడెంటు, మొత్తం పీరియడ్ అంతా అతనే ప్రెసిడెంటుగా ఉండటం జరుగుతున్నది. పంచాయితీలకు రహస్య బేలట్‌లో ఎలక్షన్స్ జరుపుతున్నట్లు యీ సొసైటీలకుకూడ రహస్య బేలట్ పద్ధతిన ఎలక్షన్స్ చేపడితే చాలామటుకు వ్యాయం కలుగుతుంది. సహకార సంస్థలలో మెమ్బర్స్ సకాలంలో అందుబాటు ఆవటంలేదు. మార్కెటింగ్ ఫెడరేషన్ నుంచి తీసుకోవాలి. ఈ పంపకం సకాలంలో జరగటంలేదు. ఒక ప్రాంతానికి అవసరమైన ఎరువు ఇంకో ప్రాంతానికి పంపకం చేస్తున్నారు, యూరియా కావలసిన ప్రాంతానికి ఎ. ఎస్. ఎన్; సి. ఎ. ఎన్. ఇస్తున్నారు. సి. ఎ. ఎస్. కావలసిన ప్రాంతానికి యూరియా ఇస్తున్నారు. అట్లా మా ప్రాంతంలో జరిగింది. నేను అది డివిజెన్ మేనేజర్‌తో చెప్పటం జరిగింది. మా నర్సాపురం తాలుకా ప్రాంతంలో సి. ఎ. ఎస్. వాడతారు. అక్కడ సెలైన్ నేచర్ భూములు కాబట్టి యూరియా తట్టుకోలేదు. ఏ ప్రాంతానికి ఏ మెమ్బర్ అవసరమో, అది సహకార సంఘాలు గ్రహించి, అది ఎక్కువగా సరఫరా చేయాలని మనవి చేస్తున్నాను. భూమి తనఖా బ్యాంకులలో చాలా జాప్యం జరుగుతున్నది. భూమి తనఖా బ్యాంకులలో ఇన్‌సిటి ఉన్నవారికి లోన్ ఇచ్చే పరిస్థితులు ఉండవచ్చును. ఆ ఎన్‌కంబరెన్స్ సర్టిఫికేట్ బట్టి వారికి ఇవ్వవచ్చునా, లేదా అన్నది తెలిసిపోతుంది. అయితే, 20, 50 సం.ల నుండి ఉన్న దస్తావేజులు తీసుకువస్తే గాని ఆ లోన్సు శాంక్షను చేయటం జరగటంలేదు. సకాలంలో లాండు మార్టిగేజ్ బ్యాంకులు అప్పులు ఇచ్చేటట్లు చేయాలి. రిక్షా సహకార సంఘాలు 20 రిజిస్టరు అయినవని చెప్పారు. ఈ రిక్షా సహకారసంఘాలను ఎక్కువగా అభివృద్ధి చేయాలి. వారు చాలా పేదవారు; చాలా కష్టపడి పనిచేసేవారు. ఈ సంఘాలద్వారా రిక్షాపుల్లర్సు ఎక్కువ అభివృద్ధి కావటానికి అవకాశం ఉంటుంది. ఆ రిక్షాలు వారికి కొన్ని ఇచ్చి వారిచేత సహకార సంఘాలు పెట్టించి, వాటికి సహాయం చేస్తే బాగుంటుంది. కొత్త చట్టంలో భూమిలేని వ్యవసాయ కూలీలకు సహకారసంఘాలు పెట్టుకోటానికి అవకాశం ఇవ్వలేదు. ఆ అవకాశం వారికి కల్పించమని నేను కోరుతున్నాను, సొసైటీస్‌కు గోడవున్స్ కడతామనిచెప్పి

2,500 సబ్సిడీ క్రింద, 7,500 లోన్ క్రింద ఇచ్చి ప్రభుత్వం గోడవున్ను కట్టించారు. అయితే ఆ గోడవున్నులో మెన్యూరు ఉండదు. అది అద్దెకు తీసుకోవటంవల్ల జనరల్ ఫండ్సు నుండి ఆ అద్దె ఎమోంటు కట్టవలసివస్తున్నది. ఆ పరియాకు కావలసిన మెన్యూర్సు ఆ ఎరియాలో ఉన్న గోడవున్నులో ఉంచితే చాలా అద్దె కలిసివస్తుంది. ఈ విషయం మంత్రిగారు గ్రహించాలని కోరుతూ నేను సెలవు తీసుకొంటున్నాను.

(శ్రీ ఎం. వీరరాఘవరావు :—అధ్యక్షా, సహకార రంగంద్వారా వ్యవసాయానికి, ఇతరవృత్తులకు ఆర్థిక సహాయం చేస్తున్నామని, దీనికి కావలసిన డబ్బు కేటాయిస్తున్నామని, అందుకు కావలసి చట్టాలు ప్రతి సంవత్సరం శాసనసభలో సవరణ రూపంలో, చట్ట రూపంలో తెస్తున్నామని, ఆ సహకార సంఘాలన్నీ సక్రమంగా జరుగుతున్నాయని ప్రభుత్వం చెప్పుకున్నది. మంత్రిగారు ఇక్కడ సక్రమంగా జరుగుతున్నవని చెబుతున్నారేగాని; వారి నియోజకవర్గంలో వెళ్ళి చూసినపుడు యీ సహకార రంగంద్వారా ప్రజానీకానికి జరుగుతున్న అన్యాయం జరుగుతున్నదని వారికి కూడ తెలుసు. ఈ సహకార రంగంలో మధ్యతరగతి, పేదతరగతి ప్రజలకు ఏ మాత్రం న్యాయం జరగడం లేదని చెప్పగలను. ఎన్నో రూపాలలో యీ సహకార సంఘాలను పెట్టించాము, వీటివల్ల సమస్యలిశాలు పొందండని, చట్టాన్ని మారుస్తున్నామని, జూటికి మారుపాళ్ళు పేదవర్గాలవారికి ఉపయోగపడేటట్లు చేస్తామని చెబుతున్నారు. సహకార సంఘాలద్వారా, సహకార ఉద్యమం ద్వారా పేదవర్గానికి, మధ్యతరగతి వర్గానికి ఆర్థిక సహాయం కావలసిఉన్నదిగాని, పెద్దవారికి కాదు. 1968-69 వ సంవత్సరంలో మన రాష్ట్రంలో ప్రభుత్వం మూడు టాక్సీడ్రైవర్సు కాపరేటీలు స్థాపించింది ఈ 3 సంఘాలకోసరకు 3 లక్షల రు. సబ్సిడీ రూపంలో రుణ సహకార రూపంలో కాంక్షను చేశారు. ఈ సంఘాలు ఎంతవరకు ఏ విధంగా అభివృద్ధి చెందాయో, వాటి వివరాలు యీ నోట్ లో ఇవ్వలేదు. మా జిల్లాలో ఉన్న కాకినాడ టూవీలర్ డ్రయివర్స్ సహకారసంఘం యొక్క పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉంది. ఇదివరకు శాసనసభలో చెప్పుకొన్నాము. అధికారులకు పిటీషన్ పంపుకొన్నాము. కాని దానికి ఇంతవరకు ఏ విధమైన చర్యలు తీసుకోలేదని మనవి చేస్తున్నాను. టాక్సీ డ్రైవరులు కానివారిని టాక్సీ డ్రైవర్స్ అని చిత్రించి ఆ సంఘానికి చాల డబ్బులు వెచ్చించి సహాయం చేసిన పరిస్థితులలో లోన్సు పుచ్చుకొన్నవారు లోన్ రీపేచేయకుండా కంప్లీట్‌గా హస్తగతం చేసుకొన్నారు అని మీ రిజిస్ట్రార్ల ద్వారానే ఋజువు అవుతున్నది. ఆ టాక్సీలు యిప్పుడు తిరగడంలేదు. ఆ టాక్సీల గతి ఏమి అయిందో తెలియదు. లిక్విడేట్ చేయమని క్రింది అధికారులు ప్రభుత్వానికి రిపోర్ట్ పంపిస్తే ఆ ఖాతాని క్లోజ్ అఫ్ చేయించడానికి కొంత మంది రాజకీయనాయకులు ప్రయత్నాలు చేస్తున్నట్లుగా మా జిల్లాలో ప్రజానీకం చెప్పుకుంటున్నారు. ఈ విధంగా టాక్సీ డ్రైవర్లు, పేద ప్రజానీకం కోసం ప్రభుత్వం ఉద్దేశించిన పథకాన్ని కొందరు అనుభవించి గవర్నమెంటుకు తిరిగి చేయకుండా దుర్వినియోగం చేసి ప్రభుత్వం యొక్క ఆశయాన్ని

నెరవేర్చకుండా ఉన్నారంటే ఆ పరిస్థితులలో కూడ ప్రభుత్వం కఠినమైన చర్య తీసుకోకుండా కాలయాపనచేస్తూ రేపో మాపో రైట్ ఆఫ్ చేయాలనే ఉద్దేశ్యంతో ఉన్నది అంటే ప్రభుత్వాన్ని ఏమి అనుకోవాలో కూడ మాకు అర్థం అవడం లేదు. అందుపై మంత్రిగారు తప్పక చర్య తీసుకోవాలని కోరుతున్నాను. మిగతా వృత్తులు చేసుకొనే వారు సహకార సంఘాలు పెట్టుకొని అంతో యింతో ఫలితాలు తీసుకుంటున్నారు. గ్రామాలలో వ్యవసాయకార్మికులు నోరు లేని ప్రజలు అని చెప్పడానికి ఏమీ సందేహం లేదు. వారికి అతర జ్ఞానం లేదు. వెనుకబడి ఉన్నారు. వ్యవసాయ కూలీలకు ఫీల్డ్ కో-ఆపరేటివ్ సొసైటీలు గ్రామ గ్రామంలో పెట్టించి వారికి ఋణ సౌకర్యం కలుగ జేసినట్లయితే ప్రభుత్వం వారికి ఎంతో సహాయం చేసినట్లు అవుతుంది. కాని కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు జూరిస్‌డిక్షన్‌లో ఉన్న గ్రామాలలో కొన్ని కొన్ని చోట్ల మా ప్రాంతమే ఫీల్డు లేబర్ కో-ఆపరేటివ్ సొసైటిలు పెట్టి ఏదో కొంత యిచ్చినట్లుగా, కొంత యివ్వనట్లుగా చేస్తున్నారు. అన్ని గ్రామాలలో కూడ ఏ గ్రామంలో ఎంత జనాభా యున్నదో ఆ జనాభా నిష్పత్తిలో పేద ప్రజానీకం, వ్యవసాయ కార్మికులకు ఋణ సౌకర్యాల కోసం ఈ సంఘాలు పెట్టించవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. ప్రతి గ్రామంలోను ఫీల్డు లేబర్ కో-ఆపరేటివ్ సొసైటి పెట్టారా లేదా, ఎందుకు యింత ఆలస్యం చేశారు. యింత కాలంలో పెట్టి తీరాలని ప్రభుత్వం రిజిస్ట్రారులకు ఆర్డర్సు పంపించి ఆ సంఘాల ద్వారా వ్యవసాయ కార్మికులకు అప్పులు మంజూరు అయ్యేటట్లు, సక్రమంగా ఆ సంఘాలు ఫంక్షన్ అయ్యేటట్లు చేయించాలని. అటువంటి చర్య చాల ఆవసరం అని మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. దీనిపై కూడ సత్వరచర్యతీసుకోవాలని కోరుతున్నాను. లెబర్ కాంట్రాక్టు సొసైటీలని ఎప్పుడో అక్కడక్కడపెట్టి వదిలిపెట్టారు. ఆ కాంట్రాక్టు సొసైటిలద్వారా లేబర్స్‌కే వర్క్ ఇవ్వాలని, అవర్క్ సక్రమంగా జరగాలని. ఆఫలితం వారికే చెందాలని ప్రభుత్వానికి ఉద్దేశం ఉన్నట్లుగా నామ రూపంగా చెప్పడంతప్ప క్రియాపూర్వకంగా ఎక్కడా అమలుజరగడంలేదని మనవిచేస్తున్నాను. లేబర్ కాంట్రాక్టు సొసైటిలు పెట్టకుండానే గత సంవత్సరంలో మాకరువుప్రాంతంలో తూర్పుగోదావరిజిల్లాకలెక్టరు కరువు గ్రాంట్లను గ్రామాలలోఉన్న లేబరీకు కాంట్రాక్టు రూపంలోఇచ్చి వారిచేత ఆపనులు చేయించి, వారానికి ఒక పర్యాయం పేమెంట్ చేయమని ఇంజనీరులకు సర్కులర్ పంపించి చేయించారు. అట్టి పరిస్థితులలో లేబర్ కాంట్రాక్టు సొసైటిలని బ్యాంకులద్వారా, సొసైటిలద్వారా వారికి సహాయం ఉన్నట్లయితే వారంరోజులకు ఒకపర్యాయం చెక్ మెజర్‌మెంట్ చేసి డబ్బు ఇవ్వాలనే సర్కులర్ ఇస్యూచేసి కలెక్టరుగారు దానికోసం ప్రత్యేకమైన శ్రమ తీసుకోవలసిన అవసరంలేకుండా ఉండేది. కాని ప్రభుత్వం లేబర్ కాంట్రాక్టు సొసైటిలగురించి తగుచర్య తీసుకోకుండా నోట్‌లో యిచ్చి, పేపర్‌లో స్టేట్‌మెంట్ ఇచ్చి ప్రకటనద్వారా తెలియపరుస్తూ దానిని అమలుజరపకపోవడం విచారకరం. లక్షలాదిజనం అట్టడుగున మగ్గిపోతున్నపరిస్థితులలో ఈజనానికి జీవనోపాధికి కావలసిన మార్గాలుఁంచి ప్రభుత్వం సత్వరంగాచేసి వాళ్లజీవితాలు

కాగుపరచడంకోసం కృషిచేసి ప్రభుత్వానికి దేశానికి మంచిపేరుప్రతిష్ఠలు తెచ్చుకోవాలని ప్రయత్నం చేయుటకోవడం మిక్కిలి విచారకరం. లేబర్ కాంట్రాక్టు సొసైటీలు పెట్టినవి అన్నిచోట్ల్లు ఎగిరిపోయాయి. ఆ సంస్థలు సక్రమంగా నడుస్తున్నాయా లేదా అని అడగలేదు. ఏమన్నట్లయితే రూపంగుల ద్వారా దేశానికి ప్రజాస్వామ్యానికి ఎక్కువ ఉపయోగం ఉంటుందని, ప్రభుత్వంలోని వర్గాలకు సహకారంలోర్చుకుండ్వాలని కోరుతున్నాను.

శ్రీ కె. ప్రభాకరరావు (అనులాపురం): —అధ్యక్షా, కోఆపరేటివు బేసిస్ మీద సెంట్రల్ లేబర్ ఫీల్డు కోఆపరేటివు సొసైటిస్ పెట్టారు. అంతర్భాగంగా ఫీల్డులేబర్ కోఆపరేటివు సొసైటిలోఉండే మెంబర్స్ అందరిని క్రొత్తసొసైటిలో తీసుకోవడం జరుగుతుంది. రెండు ఎకరాలు మెట్టభూమిగాని 5 ఎకరాలు మెట్టభూమిగాని ఉన్నప్పటికి వారు ల్యాండ్ లెస్ పూర్ గా పరిగణించబడతారు. అందుచేత కొత్త సొసైటిలో చేరడంలో మీరు ఏవిధమైన ప్రతిబంధకం రాదు అని వారిని నమ్మించడం జరిగింది. కాని దరిమిలా డిపార్టుమెంటువారు ల్యాండ్ లెస్ పూర్ అంటే సెంటుభూమి కూడ లేనటువంటివారు అనే నిర్వచనం తీసుకురావచ్చారు. కాని 1956 సంవత్సరం జూన్ 16వ తారీఖున రెవిన్యూడిపార్టుమెంట్ వారు ఇస్యూచేసిన బి. ఓ. 1142 లో Landless poor is one who owns not more than 2½ acres of wet land or 5 acres of dry land. అని నిర్దిష్టమైన ఇచ్చి ఉన్నారు. ఆప్రకారం వేయకుండా కోఆపరేటివు డిపార్టుమెంటువారు యింకా సెక్యులియర్ యాటిట్యూడ్ లో in their own way, దాని డిస్టార్ చేసి landless poor అంటే centless man అని అంటున్నారు. ఆవిధంగా చేయడంవల్ల లంకభూములమీద ఆధారపడినటువంటి అనేకమంది ప్రజానీకం నష్టపోవలసి వస్తుంది. ఆక్కడ ఉండేటువంటి 13,350 ఎకరాలలోను సుమారు 8500 ఎకరాలు ఈవిధమైనటువంటి సొసైటీలో యిదివరకు అనుభవించిఉన్నారు. ఒకవేళ సెంట్రల్ గవర్నమెంట్ అబ్జక్ట్ ఉన్నట్లయితే వారిని మన సెక్యులియర్ పొజిషన్ తెలియచేసి అది రెక్టిఫై చేయించడానికి ప్రయత్నచేసి ల్యాండ్ లెస్ పూర్ అంటే రెండున్నర ఎకరాలు వెట్ ల్యాండ్ ఉన్నపటికి ల్యాండ్ లెస్ పూర్ గా కనిసిడర్ చేయవచ్చునని చెప్పి చేయించాలని కోరుతున్నాను. లంకభూములు దిస్ ఇయర్ లీజుకు ఇస్తూఉన్నారు. పన్ ఇయర్ లీజు ఇస్తే దానిని ఎక్కువగా డెవలప్ చేసి చేయడానికి వీలులేదు. మీడియం టర్మ్ లోను తీసుకొనడానికి అవకాశంలేదు. కాబట్టి 10 ఇయర్సు లీజుకు ఇవ్వాలని కోరుతున్నాను. గతంలో ఈకాజును నిర్వహించినటువంటి విజయభాస్కరరెడ్డిగారు కోనసీమ వచ్చినారు స్వయంగా కొన్నిసొసైటిలుచూసి ముఖ్యంగా దేవరపల్లి అనే ఊరిలో ఒకసొసైటినిచూసి సంతో పించి ఆసంవత్సరంఉన్న లీజును ఎంటనే 16 రోజులలో 5 ఇయర్సు లీజుగా చేయించడం జరిగింది. అదేవిధంగా అనేక సొసైటిలు, చక్కగా పనిచేస్తున్నటువంటి సొసైటిలు లీజుపిరియడు తక్కువవల్ల

చాలఇబ్బంది పడుతున్నారు. వీరు పిరియడు 5 ఇయర్సుగాని 10 యియర్స్‌గాని ఎక్సటెండుచేసి వారికి పెనిపిట్సు మీడియమ్ ఆరమ్‌లోన్సు వచ్చేలాగా చూడ వలసిందని కోరుతున్నాను. క్రితం సంవత్సరం విజయభాస్కరరెడ్డిగారు మంత్రిగాఉన్నప్పుడు కొత్తపేటతాలూకాలో ఫుడ్ గ్రోయర్స్ సొసైటి ఇస్తామని ప్రామిసుచేశారు. ఆ ప్రామిసుకు రైతులు ఉత్సాహపడి షేర్ కాపిటలుకట్టి సొసైటి రిజిస్ట్రేషనుకోసం, రిజిస్టరు చేయడంకోసం రిజిస్ట్రారుకు రిఫరుచేయడం జరిగింది, ఆసొసైటి రిజిస్టరు అయినవెంటనే దాని తగిన నిధులు ఏర్పాటుచేసి ఆరైతులకు సహాకారము చేయాలని కోరుతున్నాను.

తరువాత, యీ సొసైటీస్‌లో కొన్ని సొసైటీస్ ఆర్థిక యిబ్బందులవల్ల కానివ్వండి, రాజకీయాలవలన కానివ్వండి సక్రమంగా పని చేయలేక పోయినప్పటికి, కొన్ని సొసైటీస్ మాత్రం పని చేస్తున్నవి. ఏ ఉద్దేశంతో, ఏ ఆదర్శం కొరకైతే ఫార్మ్ అయినవో ఆ ఆదర్శాలమేరకు పనిచేస్తున్న సొసైటీస్ కొన్ని వున్నవి. డెడ్ లేబర్ చార్జెస్ ఎక్కువ అవుతూ వుండడంవలన, దున్నించడానికి ఖర్చులు ఎక్కువ అవుతున్నవి కాబట్టి, ఇండివిడ్యువల్ సొసైటీస్‌కు ట్రాక్టర్సు కొనుక్కొనడానికి లోన్స్ యివ్వాలని నేను కోరుతున్నాను. ఇండివిడ్యువల్ సొసైటీస్‌కు లోన్స్ యివ్వడానికి అవకాశం లేకపోయినట్లయితే, ఒక ఎకెక్స సొసైటీగా ఫార్మ్ అయి—మూడు, నాలుగు సొసైటీస్‌ను క్లబ్‌చేసి—ఆ మూడు నాలుగు సొసైటీస్‌కు కలిపి ఒక ట్రాక్టరు కొనుక్కొనడానికి స్పెషల్ లోన్ యివ్వడానికి ప్రభుత్వం వెంటనే ఆలోచించాలని కోరుతున్నాను. తరువాత, యీ కొత్త ఆక్టులో పెట్టిన ప్రొవిజన్సువలన, తప్పకుండా ఏ సదుద్దేశంతో అయితే యీ కో ఆపరేటివ్ వ్యవస్థను స్థాపించారో దానిని సాధించడానికి అవకాశం వుంటుంది. ఇదివరకు వున్న—ఎగ్జిస్టింగ్—రూల్సు వలన, ముఖ్యమంత్రిగారు చెప్పినట్లుగా ఒకసారి ప్రెసిడెంటు అయిన వ్యక్తి జీవితకాలమంతా ప్రెసిడెంటుగా కొనసాగే పరిస్థితి వున్నది. ఆ మొనాపలీ పోవాలంటే, రెండు టర్మ్స్ కంటే ఎవరూ ఎక్కువకాలం వుండకూడదని, అదేవిధంగా మిగ్రాప్రియేట్ చేసినవారికి ఇంప్రిజన్‌మెంట్ ప్రొవిజన్ కూడా పెట్టాలి. ఈ మధ్య మద్రాసు ప్రభుత్వంవారు వేసిన సంతానం కమిటీవారు సజెస్ట్ చేసినది కూడా యిదే. ఎవరైతే అక్రమంగా ఈ సొసైటీ నిధులను వినియోగించుకుంటారో వారిని ఇంప్రిజన్ చేయాలని వారు సజెస్ట్ చేశారు. ఆ విధంగా మన ప్రభుత్వం కూడా చర్య తీసుకోవాలని నేను కోరుతున్నాను.

తరువాత, రాజమండ్రిలోను, కాకినాడలోను సూపర్ బజార్స్ పెడతామన్నారు. ఒక సంవత్సరం క్రిందట—రాజమండ్రి సూపర్ బజార్ కొద్ది రోజుల్లో వస్తుందని చెప్పడం జరిగింది. కాని అదింకా మెరేజ్ క్రిందనే వున్నది. ఇంతవరకూ దానికి బిల్డింగ్ ఏర్పాటు చేయడం కూడా జరగలేదు. అది కూడా సత్వరమేచేసి, అది సక్రమంగా నడచేట్లు చూడాలని కోరుతున్నాను.

తరువాత, ఇన్‌స్టలేషన్ ఆఫ్ కో ఆపరేటివ్ ఫ్యాక్టరీస్. కో ఆపరేటివ్ రైస్ మిల్స్ గురించి పాపారావుగారు మొన్న చెప్పారు. ఎక్కడనో, వెంకట

గిరిలో నిమ్నవర్గాల వారికోసం, వరిపంట లేనిచోట్ల కో ఆపరేటివ్ సొసైటీలు పెట్టారు. "యిది ఎవరిని సంతోషపెట్టడానికి?" అని వారు ప్రశ్నించారు. అందువలన, రాజకీయ, యితర కారణాలను గాకుండా, ఆయా ప్రాంతాలలో అవసరాలను బట్టి వీటిని ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

(Mr. Speaker in the Chair)

ఆంధ్రలో, అక్టోబర్ మొదటివారంలో ప్రొహిబిషన్ తీసివేద్దాం అనుకుంటున్నారు. టాడీకి సంబంధించి, ఫుల్ పీపుల్స్ కో ఆపరేటివ్ సొసైటీస్ వున్నాయో—యీ స్లిట్ టాడి షాప్స్, ప్రివేటెక్ రెంటల్ బేసిస్ పై వారికి యిస్తే వారికి బెనిఫిట్ కలుగుతుంది, కాబట్టి ఆ విధంగా చేయాలని కోరుతూ, యీ అవకాశం యిచ్చిన అధ్యక్షుల వారికి ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ పి. పిచ్చయ్య (పాల్వంచ):—అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టిన కో ఆపరేటివ్ సొసైటీస్‌కు సంబంధించిన డిమాండును నేను సంపూర్ణంగా బలపరుస్తున్నాను. చాలా మంచివని యిది. విశేషమైన సని, పరస్పర సహకారం ఎంతో అవసరం. అయితే పెద్ద రైతులకు, మధ్య రైతులకు మాత్రమే యిది ఉపయోగపడుతుంది. మా ఇల్లెందు, టూర్గంపాడు, కొత్తగూడెం యీ ప్రాంతాలు మైనింగ్స్ వున్నటువంటి ప్రాంతాలు. కోయలు, జాగీర్దార్లు వున్న సమయంలో వారికి పట్టాలు యివ్వలేదు. అప్పటినుంచి వారు సేద్యం చేసుకుంటున్నారు ప్రజాస్వామ్యం వచ్చినప్పటికి, యింతవరకూ వారికి పట్టాలు మాత్రం రాలేదు. వారికి లోన్సు దొరకడం కష్టంగా వున్నది. వారికి కావలసినది వంద, రెండు వందల రూపాయలు మాత్రమే. వారికి ఆమాత్రం సహకారం కూడా దొరకడం లేదు. పట్టాలు యింతవరకూ వారికి యివ్వలేదు. ఇంక, సోషల్ వెల్‌ఫేర్ నుండి ఫ్రీ పట్టాలు పొందినవారికి లోన్ యివ్వ కూడదు అంటున్నారు. దానివలన, నిజంగా వీరవలసిన ఎటువంటి సహకారమూ లభించడం లేదు. పట్టా యిచ్చిన తరువాత, ఆ భూమిని రైతు చాలా అభివృద్ధి చేసి వుంటాడు అటువంటప్పుడు అతనికి ఏ మాత్రం సహకారం లభించకపోవడం చాలా అన్యాయం, ఈ విధానాన్ని ప్రభుత్వం సంపూర్ణంగా మారిస్తే తప్ప వీరి ప్రజానీకానికి ఏ మాత్రం సహాయం దొరకదని మనవిచేస్తున్నాను. ఇదేగాక, పెట్టుబడి దారులతోనే వారి సంసారాలన్నీ పాడై పోతున్నవి. పటేల్ పట్వారీలు, ఫారెస్టు ఆఫీసువారు, యిటువంటి వారు చాలా మంది వుంటారు. ఒక పావుకారు మంచిగా వున్న ఒక చేనును చూసి, ఆ రైతు భార్యను బావివద్దకు పోయి కలుసుకుని నీ భర్త నీకు సరిగా వస్తుపులు చేయించలేదు, అవి చేయించలేదు, యివి చేయించలేదు అని పులిపిస్తాడు, చివరకు, దానివలన ఆ రైతు పావుకారువద్దకు రావడం, డబ్బు తీసుకొనడం జరుగుతుంది. ఆ పావుకారు బాకీ జమచ్రింద ఆ వంటనంతా చాలా చీప్‌గా కొనేస్తూ వుంటాడు. అక్కడి ప్రజానీకం యిటువంటి పరిస్థితులలో వున్నదో ఫ్రీ పట్టాలు పొందినవారికి అప్పులు యివ్వకూడదనే నిబంధన వుండడంవలన వారుకూడా యీ సహకారాన్ని పొంది

లేకపోతున్నారు. ప్రభుత్వం యీ విధానాన్ని వెంటనే మార్చవలసిన అవసరం ఎంతయినా వున్నది. ప్రభుత్వం తప్పకుండా ఆ విధంగా చేస్తుందని ఆశిస్తున్నాను. పల్లెలలోను, టౌన్స్‌లోను యీ సొసైటీస్ చక్కగా వారు నిర్వహించుకుంటున్నారు. అయితే ప్రభుత్వం యీ సొసైటీస్ పెంచకూడదనే నిబంధన ఏర్పాటు చేసినది. పల్లెలలో, టౌన్స్‌లో బీదజనం పీటివలన ఉపయోగపడుతూ వున్నారు కాబట్టి యీ సొసైటీస్ పెంచకపోతే వారికి అన్యాయం చేసినవారం అవుతామని మనవిజేస్తున్నాను. ఆ విధంగా చేయవలసిందిగా కోరుతున్నాను. ఇంక, చాలమంది సభ్యులు సహకార సంస్థలలో కార్యకర్తలు డబ్బు తింటున్నారు అన్నారు, ఎట్లా తింటారు? తినడానికి అవకాశం ఎక్కడ వుంది? అట్లా అనడం సరికాదు. ప్రభుత్వ విధానంలో కొన్ని లోపాలు వుండవచ్చు. వాటిని సరిజేసుకొనవచ్చును. కాబట్టి, కల్లు సొసైటీస్‌ను పెంచమని, కోయలకు త్వరగా పట్టాలు యిప్పించమని, తద్వారా వారికి సహకారం అందించమని మనవిజేస్తూ నేను సెలవు తీసుకుంటున్నాను.

(శ్రీ వి. రామారావు (సికిందరాబాద్-కంటోన్మెంట్):—అధ్యక్షా, యీ కో ఆపరేటివ్ డిమాండును నేను వ్యతిరేకిస్తూ కొన్ని విషయాలు చెప్పవలచుకున్నాను. ఇది అధికార పక్షానికి ఒక మూలస్థంభం వంటిది. ఇది ఎవరికైతే ఉపయోగపడుతుందని ప్రభుత్వం చెప్పిందో వారికి ఏ మాత్రం కూడా ఉపయోగపడనటువంటిది యిది. పలుకుబడి, అధికారం కలిగిన వ్యక్తులకు మాత్రమే యిందులో స్థానం వున్నది. వారు మాత్రమే లాభం పొందడం జరుగుతున్నది. ప్రభుత్వం చెప్పే సిద్ధాంతాల ప్రకారం వేదజనానికి, చిన్న వ్యక్తులకూ ఉపయోగపడే మాట నిజమైతే యీ కృషి చేస్తున్న ప్రభుత్వాన్ని అభినందించక తప్పదు. గౌరవనీయ విజయభాస్కర రెడ్డిగారు ప్రశ్నలకు జవాబులు చెప్పేటప్పుడు కో ఆపరేటివ్ స్టోర్సు నష్టం మీద నడుస్తున్నాయని చెప్పడం జరుగుతోంది.

(శ్రీ కె. విజయభాస్కర రెడ్డి:—అన్నీ కాదు. ప్రశ్నలు వచ్చినవాటిని గురించి చెప్పాను.

(శ్రీ వి. రామారావు:—ఈ కోఆపరేటివ్ స్టోర్సు లాభాల కోసం ప్రయత్నించకపోయినా, ప్రభుత్వం పెట్టిన పెట్టుబడికి అయినా నష్టం రాకుండా చూచే బాధ్యతను ప్రభుత్వం విస్మరిస్తుందని నేను చెప్పక తప్పదు. మిల్లుల మీద గోడౌన్సు మీద పెట్టిన పెట్టుబడుల మీద తగిన ప్రతిఫలం వున్నదా అనే విషయం ఎవ్వరూ పరిశీలించడం లేదు. విజయనగరంలో గోడౌన్సు కట్టారు. అవి గాలివానకో, ఎండుకో కూలిపోయింది. ఇప్పటికి సుమారు సంవత్సరం అయింది కాని వాటిని రిప్లేస్ చేయడంకాని, కొత్తవి కట్టడంగాని చేయలేకపోవడం వల్ల ప్రజలకు నిరుపయోగం, ప్రభుత్వానికి నష్టమూ వస్తున్నది. కో ఆపరేటివ్ బ్యాంక్ వలన గాని, స్టోర్స్ వలనగాని వారికి దగ్గరగా వున్నవారికి ఉపకారం జరగడం తప్ప నిజంగా అవసరంలో, ఆపదలోవున్న వ్యక్తులకు సహాయం అందడంలేదు. అవసరంలో వున్నవారికి పదిమందికి సహాయం జరిగినా—వారికి దగ్గరగా వుంటున్న వారికి వేయి మందికి చేసేబదులు—యీ కో ఆపరేటివ్ సంస్థల ద్వారా ప్రభుత్వం

తమ పిడ్యూ ప్తిధర్మం నెరవేర్చినట్లు అవుతుందనుకొన్నాను. రిఫూలవారికి యిటువంటి సంస్థలు కో ఆపరేటివ్ బేసిస్ మీద చాలాచోటకూ పెలకొల్పడం జరిగింది. ఈ సంస్థల నడిపించే అధికారులు సక్రమంగా నడిపిస్తున్నారా, పేద్లసులవారికోసం వీటిని ఉపయోగపెట్టాలనుకున్నామో వారికి ఉపయోగం లభిస్తున్నదా లేదా అనే చెకింగ్ లేకపోతే నిష్ప్రయోజనం. ఎసెన్షియల్ కమోడిటీస్ అని కంట్రోల్డు గూడ్స్‌గా దేశంలో కొరతగా వున్న వస్తువులను యీ స్టోర్సుల ద్వారా సప్లయి చేయడం జరుగుతూ వుండేది. అది సక్రమంగానే జరిగింది. కాని అట్లా చేయవలసిన అవసరం లేని వస్తువులకు ఫ్రీ డిస్ట్రిబ్యూషన్‌ను పెడితే బాగుంటుంది. ఎరువుల గురించి వున్నది. విజయనగరంవంటి ప్రాంతాలలో, పిత్తనాలు, ఎరువులు—అక్కడ ఉపయోగించే రకాలు కాక యితరరకం సప్లయి కావడం వల్ల వాటిని ఉపయోగించడం లేదు. ఉపయోగిస్తే పేద పంట కూడా నిష్ప్రయోజనం అవుతోంది. ఆ నేల పరిస్థితిని బట్టి అక్కడకు ఎటువంటి ఎరువులు కావాలో వాటినే సప్లయి చేయాలి. ఎల్. ఎం. పి. యి అప్పులు యిచ్చే పద్ధతి చూచినట్లయితే నాకు తెలిసినంతవరకు అవి సక్రమంగా జరగడం లేదు. ఎన్నో కోట్ల రూపాయలు ఎంతోమందికి అప్పు సహాయ పడినట్లు లెక్కలలో చూపిస్తారు కాని నిజంగా వేలకొలదీమందికి అవసరంలో వున్నవారికి యివి సహాయ పడటం జరగడం లేదు. ఇటువంటి లోపాలను సరిదిద్దవలసిందని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. విజయనగరంలో రైస్ మిల్స్, ఆయిల్ మిల్స్ వెట్టారు. ప్రభుత్వం మంచి ఉద్దేశంతోనే పెట్టవుండవచ్చును. కాని, మిగతా మిల్లులలో వచ్చే లాభాలు చూస్తే యీ మిల్లులు సరిగా చేస్తూ గలుగుతున్నాయా, ఉపయోగం వున్నదా అనేది చూడవలసియున్నది. ఈ పెట్టిన మిల్లులను సంవత్సరంలో కొన్ని నెలలు గడిలోగా వుంచడం జరుగుతున్నది. పెరుగుతున్న కొనే ధరకు యీ మిల్లు ఆయిల్ యీడ్సు మీద వచ్చేధర—ధర కిట్టుబాటు కావడంలేదు కాబట్టి వీటిని కొని రన్ చేయడం లేదని తెలుస్తున్నది. ప్రభుత్వం ఇన్ని లక్షల రూపాయలు అటువంటివాటిమీద ఇన్వెస్టు చేసేబదులు యింకొక విధంగా డెవలప్‌మెంటు చేసినట్లయితే బాగుంటుందని మనవి చేస్తున్నాను. ఆర్బన్ బాంక్సు వున్నాయి. ఎల్. ఎం. పి. లు అర్బన్ బాంకులు, కోఆపరేటివ్ బ్యాంకులు వున్నాయి. వీటిమీద నష్టం వచ్చినప్పుడు వీటి యాజమాన్యములో దీనికి బాధ్యులు ఎవరో చూచి, బాధ్యులైన వారిని వెంటనే తొలగించి, యీ నష్టాన్ని వారినుంచి రాబట్టడానికి ప్రయత్నం చేయడం జరగడంలేదు. మేనేజింగ్ డైరక్టర్సుగాని, డైరెక్టర్సుకుగాని—వారికి బాధ్యత అప్పజెప్పినప్పుడు మాల్ ప్రాక్టిసెస్‌గాని, అన్యాయంగాని జరిగినట్లయితే ఆ నష్టాన్ని వారినుంచి రికవర్ చేసే పద్ధతి ప్రభుత్వం పెట్టకపోతే యిన్నికోట్ల రూపాయలు కూడా వృధా అవుతాయనుకుంటాను. ఇది డైరెక్టర్సు చేస్తున్న పక్షపాతమని చెప్పకతప్పదు. విజయనగరం సెంట్రల్ కోఆపరేటివ్ స్టోర్సుకు ఎన్నో లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టారు. ఈనాడు దాని ఆపరేషను సరిగాలేదు. ఎంత నిలవ వున్నది, ఎంత నష్టం వచ్చింది, దీనికి బాధ్యులు ఎవరు, ఎందుకు జరిగింది అని ప్రభుత్వం విచారణచేసి ప్రభుత్వం చర్య తీసుకోకపోతే

యిట్లాగే వున్న స్టోర్సుకూడా అసందర్భంగా ప్రవర్తించడానికి అవకాశం వుంటుంది. కాబట్టి ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని ప్రార్థిస్తూ నేను సెలవుతీసుకుంటున్నాను.

(శ్రీ) వి. వి. రమణయ్య :—అధ్యక్షా, గౌరవ సభ్యులు చాలమంది చెప్పినట్లుగా సహకార రంగంలో అశేషమైన సామాన్యప్రజానీకానికి సేవచేసే సదవకాశం యీ కో ఆపరేటివ్స్‌కు యివ్వాలనేచాంట్లో ఎవ్వరికీ రెండవ అభిప్రాయం లేదు. కాని, ఇంతకంటె ఎన్నో రెట్లు ఎక్కువగా రాజకీయమైన స్వప్రయోజనాలకోసం వీటిని ఉపయోగించుకుంటున్నారనేది వున్నది. సామాన్య ప్రజల ఉద్ధరణకోసం ఉపయోగపడే పరిస్థితులకు ఇవి దోహదం కావడం లేదని యిన్ని సంవత్సరాలనుంచీ సహకార రంగంలో జరుగుతున్న అవకతవకలే నిదర్శనమని చెప్పకతప్పదు. ఇప్పుడే వీరరాఘవరావుగారు చెప్పారు. కాకినాడలో టాక్సీ డ్రైవర్సు కో ఆపరేటివ్ సొసైటీ పెట్టినప్పుడు 80-40 ఎంబాసిడర్ కారులు వారికి యిచ్చారు. అవి ఎర్రకారులు. ఈవేళ కాకినాడ పట్టణంలో ఒక్క ఎర్ర కారుకూడా కనబడటం లేదు. ఏమయ్యాయి? ఈ లోపం ఎక్కడ వుంది? 6 లక్షల 78 వేలు మూడు సొసైటీలకు యిచ్చారు అన్నారు. ఇన్ని లక్షల ఖర్చు చేసినతరువాత యీ విధంగా జరగడానికి కారణం ఏమిటి? ఇట్లా సీరియస్ ఛార్జస్ పెట్టుతున్నప్పుడు ఎంక్వయిరీ చేసి, రెక్టిఫై చేసేబదులు యీనాటికి కూడా సరైన సమాధానం చెప్పకపోవడం వల్ల అనుమానాస్పదంగా వుంటున్నదని మనవిచేస్తున్నాను. (శ్రీ) ప్రకాశరావు గారు చెప్పినట్లు, కోనసీమ ప్రాంతములో పైలట్ ప్రాజెక్టు స్కీము, ఫీల్డు లేబరు కో ఆపరేటివు సొసైటీలు, కలెక్టివ్ ఫార్మింగ్ సొసైటీలుగా పెట్టడం జరిగింది. కోనసీమలో రెండు పైలట్ ప్రాజెక్టులు పెట్టారు. ఒకటి, మాస్టర్ ప్లాన్ ఆఫ్ ది ఫిషర్‌మన్ కో ఆపరేటివ్ సొసైటీ. 70-70 సొసైటీలు కలిపి సెంట్రలు లెల్లాలో అమలాపురం కేంద్రంగా పెట్టి 50 లక్షల రూపాయలవథకం—సెంట్రల్లీ స్పాన్సర్డ్ అండ్ అసిస్టెడ్ స్కీముగా తీసుకొని కోల్డు స్టోరేజి ప్లాంటు పెట్టాలని, మెకనైజ్డ్ బోట్సు యివ్వాలని, డీప్ సీ ఫిషింగు ఏర్పాటు చేయాలనీ, నైలాన్ నెట్స్ యివ్వాలని ఏర్పాటు చేశారు. ఎక్స్‌పోర్టు ఫెసిలిటీస్—కలకటాకుగాని, హైదరాబాదుకుగాని యీ ఫిష్‌ను ఎక్స్‌పోర్టు చేయడానికి నూతనమైన మార్కెటునుకూడా సంపాదించే అనేకరకాలైన వనర్లు కోనసీమలో వున్నాయి. దీని మేనేజిమెంటులో చాలా లోపాలు జరుగుతున్నాయి. ఇందులో రాజకీయ పార్టీలు కాని రాజకీయమైన పద్ధతులు కాని ఉంటున్నాయి. (శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డిగారు ఫిషర్మెన్ కో-ఆపరేటివ్ సెంట్రల్ సొసైటీని ఇనాగరేట్ చేసారు. అదే రకంగా కోనసీమలో పైలటు ప్రాజెక్టు స్కీమును కూడా వారే ఇనాగరేట్ చేసారు. వీకర్ సెక్షన్లకు ఉపాధి కల్పించడానికై ఇది ఉద్దేశించబడిందని మాస్టర్ ప్లానుగా ఒక పద్ధతి ఆవలంబిస్తున్నామని వారు చెప్పారు. చాలా సంతోషం. ఈ పథకం ప్రకారం కోనసీమలో లంక భూములు కాని బంజరు భూములు కాని 18,500 ఎకరాలు ఉన్నాయి. 210

సొసైటీలున్నాయి. ఎస్. ఎల్. సొసైటీలనేవి ఎక్కువ భాగం హరిజనులు ఏర్పాటు చేసుకుని బ్రిటిషువారి కాలంనుంచి వస్తున్నాయి. లేబరు కలెక్టరుగా పేరు పొందిన తలారి గోపాలరావు నాయుడు గారి వంటి పెద్దలు పూనుకుని సంఘాలు ఏర్పాటు చేసి ప్రభుత్వం కూడా కొంత సహాయం పీటికి ఇవ్వడానికి ఏర్పాట్లు జరిగాయి. కళా వెంకట్రావుగారున్నప్పుడు ఆల్ క్లాసు సొసైటీ అంటూ కొన్ని ప్రవేశపెట్టారు. వాటిలో అన్ని జాతుల వారు ఉండాలని ఉద్దేశం. భూమి లేకుండా ఇందులో ఆసక్తి ఉన్న వారుండాలని ఉద్దేశం. కోనసీమలో ఆల్ క్లాస్ సొసైటీలు రాజకీయంగాను కులరీత్యాను పలుకుబడి కలిగిన ఒకే కులానికి ప్రాబల్యాన్ని సంపాదించడానికి కొన్ని సొసైటీలను రిజిష్టరు చేయించినారు. అంతకుముందున్న బి. వోలకు వ్యతిరేకంగా 10 సొసైటీలను రిజిష్టరు చేసారు. హైకోర్టు వరకు వెళ్లడం, కోఆపరేటివ్ రిజిస్ట్రారు ఇల్లీగల్, ఇరెగ్యులర్ అని చెప్పడం జరిగింది. మంత్రిగారి వద్దకు వెళ్ళి అపీలు చేసుకోడం జరిగింది. విజయభాస్కరరెడ్డిగారు సహకార మంత్రిగా ఉండగా రిప్రెజెంటేషను ఇచ్చాము. సంవత్సరం చాటిపోయింది. నిర్ధారణ కాలేదు. ప్రభుత్వ ఉద్దేశం ఏమైనప్పటికి కొన్ని రాజకీయ కారణాలవల్ల సామాన్య ప్రజలకు అన్యాయం జరుగకూడదని చెబుతున్నాను. 100 సొసైటీలకు పైగా హరిజన సొసైటీలున్నాయి. ఆ సొసైటీలకు ఇచ్చే భూమి పనికిరాని భూమి, ఇసుక భూములు. ఆల్ క్లాస్ సొసైటీలకు ప్రసిద్ధమైన ఫిల్టర్ పాయింటు పడి చెరుకు, అరటి, పొగాకు పండ భూములను ఎలాట్ చేయడం జరిగింది. ఇందులో అన్యాయం జరిగిందని పదేపదే విజయభాస్కరరెడ్డిగారిని కోరడం, వారు వచ్చి చూడడం, గన్నవరం సభలో వారికి విజ్ఞాపన చేయడంకూడా జరిగింది. ఈ ఎలాట్‌మెంటులో అన్యాయం జరిగిందని ఆల్ క్లాస్ సొసైటీలకు ఇచ్చిన భూములకులేబర్ సొసైటీలని పేరు పొందిన హరిజన సొసైటీలకు ఇచ్చిన భూములకు తేడా ఉందని అన్ ఈక్విటబుల్‌గా డిస్ట్రిబ్యూషను జరిగిందని పదేపదే చెబుతున్నాను. ఇప్పటికైనా రెక్టిఫై చేసి సామాన్య హరిజనులకు న్యాయం చేయాలని కోరుతున్నాను. మాస్టరు ప్లాను ప్రకారం 50 ఎకరాలు వయబుల్ యూనిట్‌గా ఉండాలని నిర్దేశించారు. 14 ఎకరాలు ఉండేవి మాస్టర్ ప్లానులో పెట్టారు. 49½ ఎకరాలకు అర్థ ఎకరం కలిపితే మాస్టర్ ప్లాను క్రింద వయబుల్ యూనిట్ అవుతుందని ప్రభుత్వం ఇచ్చే రెండు వేల రూపాయిల పెట్టుబడి నాలుగు వేలు ఫిల్టరు పాయింటుకు 11 వేలు గోడౌన్ సౌకర్యాలకు ఇచ్చేది లేకుండా ఇగ్నోర్ చేయడం జరిగింది. మాస్టరు ప్లానుల్లో ప్రజలందరికి న్యాయం జరగాలంటే వయబుల్ యూనిటుగా ఉండాలి, మాస్టరు ప్లానులో ఉండే 186 సొసైటీలకు ఖచ్చితంగా 50 ఎకరాలు తక్కువ కాకుండా భూమి ఈక్విటబుల్ డిస్ట్రిబ్యూషను లేకుండా రివైజ్ చేయాలి. కొన్ని సొసైటీలకు 10 సంవత్సరాలకు లీజు ఇచ్చారు. కొన్ని సొసైటీలకు ఒక సంవత్సరానికే ఇచ్చారు. కలెక్టరుగారిని అడిగితే ఒకసారి లీజు ఇచ్చిన తరువాత మేము చేసేది లేదు, రెవెన్యూ బోర్డు కాని గవర్నమెంటు కాని చేయాలని వారు చెప్పడం జరిగింది. దీనిని మొత్తం రివైజ్ చేయాలని అన్ని సొసైటీలకు 50

ఎకరాలకు తక్కువ కాకుండా ఉండాలని మేలు కీడు పద్ధతిలో వంపిణీ చేయాలని చెబుతున్నాను. ఈ మాస్టర్ ప్లాను రివైజ్ చేసి న్యాయం చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. మునిస్వామి (సత్యవేడు):— అధ్యక్షా, సహకారం వేద ప్రజలకు సరిగా అందడం లేదనేది ముఖ్యమైన లోటుగా ఈ సహకార రంగం గురించి గౌరవసభ్యులు చెబుతున్నారు. ఈ రంగంలో ఉన్న సంఘాలు మూడు రకాలుగా ఉన్నాయి. ఎఫ్. ఎల్. కో-ఆపరేటివ్ సొసైటీలు, లేబరు కంట్రాక్టు సొసైటీలు, క్రెడిట్ సొసైటీలు. ఈ మూడు రకాలైనవి సరియైన పద్ధతిలో వ్యవహారం చేసి సహకారం అంది స్తే ఏ లోపం రాదు. ఈ విషయం ప్రభుత్వం తీవ్రంగా ఆలోచించి శ్రద్ధ తీసుకుంటారని ఆశిస్తున్నాను. ప్రతి తాలూకాలోను ఎఫ్. ఎల్ సొసైటీలున్నాయి. 50-100 ఎకరాలు ప్రభుత్వ బంజర్లు కాని పోరంబోకులు కాని సంపాదించుకుని సహకారంతో నడిపించుకుంటే అందరూ బాగు పడే అవకాశం ఉంది. తతిమ్మా స్కీములు వేద వర్గానికి మించినవారు అనుభవించడానికి అవకాశం ఉంది కాని ఎఫ్. ఎల్. సొసైటీలు మాత్రం అట్టడుగున ఉన్న వేద వ్యవసాయ కూలీలు బాగుపడడానికి ఉపయోగపడతాయి కనుక వీటికి ప్రత్యేకమైన శ్రద్ధ ఇవ్వాలని కోరుతున్నాను. 1955 వ సంవత్సరంలో మన ప్రభుత్వం దేశం మొత్తం మీద అనేక రకాలైన అడ్వాన్సెయిజ్ మెంట్లు ఇచ్చి దేశం మొత్తం మీద ఎఫ్. ఎల్. సొసైటీలు ఓపెన్ చేసారు. ఇప్పటివరకు రాజకీయ ప్రభావంవల్ల The F. L. Co-operative Societies still lie as fieldless co-operatives అని చెప్పడానికి బాధపడుతున్నాను. మా ప్రాంతంలో ఎక్కువగా లేబరు కంట్రాక్టు సొసైటీలున్నాయి. సూళ్లూరుపేట, సత్యవీడు, కాళహస్తి తాలూకాలలో చాలా సొసైటీలు ఏర్పడ్డాయి. వాటికి ఇంతవరకు ఒక్క పని కూడా అంటగట్టినది లేదు. శ్రీహరికోటలో 200 కోట్ల రూపాయిల ఖర్చుతో పెద్ద వర్క్ రాబోతోంది. ఎక్కడ నుంచి వచ్చిన వారో దానిని కొట్టేయడం కంటె లోకల్‌గా ఉన్న లేబరు కంట్రాక్టు సొసైటీలకు ఆ వర్క్ ఇస్తే ఆ ప్రాంతంలోని వేద ప్రజానీకం బాగు పడడానికి అవకాశం ఉంటుంది. మంత్రిగారు శ్రద్ధగా ఆలోచించి లేబరు కంట్రాక్టు సొసైటీలను పునర్వవస్థీకరించాలని కోరుతూ వేద ప్రజానీకానికి సహాయం చేయాలని కోరుతున్నాను. మరి పరవతి సంఘాలు. నేను సంవత్సరం నుండి విచారిస్తున్నాను. మా ప్రాంతాలలో ఎప్పుడో చిన్నాడు ఏర్పడిన పరవతి సొసైటీలు లిక్విడేట్ అయి పోయి బాకీలు ప్రెసిడెంటు ఎవరో సెక్రటరీ ఎవరో గుర్తించి అడిగే పాపాన ఎవరూ పోలేదు. యిప్పుడు యితర సొసైటీలు విజృంభణలో ఉన్నాయి. ఏమి అయిపోయాయంటే సెక్రటరీ ప్రెసిడెంటు మిస్‌అప్రాపియేటు చేసి ఎక్కడికో వెళ్ళారు, మెంబర్లు లేరు, ఎవరూలేరు అన్నారు. నేను సిన్సియర్‌గా రిక్వెస్టు చేయడం ఏమిటంటే, ఇలాంటి పాత అసోసియేషన్సును యిన్వెస్టిగేటు చేసి వాటిని పూర్తిగా రద్దు చేసి క్రొత్తగా ఏర్పడ్డ సంఘాలకు అవకాశం యిచ్చి అప్పులు వేద ప్రజానికి యిచ్చి చిన్నచిన్న పరిశ్రమలకు ఋణములు కల్పించే విధానం

ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. ఎంప్లాయిమెంట్ పిసయ్యంలో యివ్వడు మనకు ఉన్న పరిస్థితి చూస్తే పిధాల వెను బడిన పిధానంలో ఉన్నాము. వాళికి ప్రొవిజెంటుఫండు గాని యితర పిధాలు ఏ ... ను పెరిస్తే వాటికి ఆవకాశాలున్నాయి. కాలనీలలో స్టైసుక్కల్ని కాంక్రీటు పెట్టాలి. పిటీలో నూపరు బజారు పెట్టినట్లే టీవర్లు, సేవ ఎంప్లాయిమెంటు పుపా ... నడే పిధానంగా వీటిని ఏర్పాటుచేస్తే చాలా ఉపయోగంగాఉంటుంది. ఇండియా లెవెలులో ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఆర్. పున్నయ్య :—పరిశ్రమల శాఖ నిర్ణయం నుండి కాని ఆరిగేటు వంటి పడు, పద్ధతి విచారం రపిగించేట్లు ఉంది. ప్రయివేటు సొసైటీలు ఎట్లా ఉన్నాయంటే మన దగ్గర ఒ ... మెంబరు ఉంది. పదులార్లు రివాళా తీస్తే వెళ్ళి పిల్లను యివ్వమన్నారు. ఒకవారి సహకార ... కి ప్రెసిడెంటుగా పనిచేస్తే వానికి కోరినంత అప్పు పెట్టి యిస్తామన్నారు. ఎంతమాత్రమైనా సహకార సిద్ధాంతం ఆ విధమైన సంపు ధరించింది. అయితే సహకార సంఘాలు విశేష లెవెలులో ఉండాలి. 1966 సంవత్సరంలో వేసిన కమిటీ సొసైటీలను క్లబ్ చేయాలంటున్నారు. కాని క్లబ్ చేస్తే చిక్కులు వస్తాయి అందువల్ల పంచాయతీకి ఒక సొసైటీ ఉంటే పద్ధతి ఉండాలి. ప్రయివేటీ సొసైటీ రిజిస్ట్రేషనులో కూడా డిపాజిట్టు చేసిన తరువాత కో-ఆపరేటివ్ డిపార్టుమెంటు ఒప్పుకుంటే వెంటనే రిజిస్టరు అయే పద్ధతి ఉండాలి. అప్లయి చేస్తే సెంట్రల్ గవర్నమెంటు ఒప్పుకుంటే గాని శాంక్షను కాకుండా అనే పద్ధతి ఉంది. లోనుకు అప్లయి చేసిన తరువాత బారోయింగ్ కెపాసిటీ ఉన్నంతవరకు డిపార్టుమెంటు ఎంతవరకు రికమెండు చేస్తాగో అంతవరకు విధిగా లోను శాంక్షను అనే పద్ధతి ఉండాలి. ముఖ్యమంత్రిగారు ఇచ్చినదానినిబట్టి మూడవప్లానులో ఆళుకు మెంబరు ఒక్కొక్కరికి 7.5 రూపాయలు అప్పు ముట్టినట్లు కనిపిస్తున్నది. నాలుగవ ప్లానులో ఆళుకు 166 60 మెంబరుకు వచ్చేటట్లు కనిపిస్తున్నది. ఇది చాలా తక్కువ. మనీ లెండర్సు దేతిలోకి పోయి 5 రూపాయలు 6 రూపాయలు వడ్డీ ... టి కొన్ని సందర్భంలో 90 రూపాయలు మాత్రం తీసుకుని 100 రూపాయలకు ప్రామిసరీ నోట్సు ... పాసి యివ్వడం జరుగుతున్నది. అది పోవాలంటే ప్రయిమరీ సొసైటీలలో లోన్సు ఎక్కువ వచ్చేటట్లు చూడాలి. వినామీ లోన్సు లేకుండా చేయడానికి డైరెక్టు చెక్ సిస్టం మీద కాలూకా లెవెలులో పెడతామన్నారు. అలా కాకుండా డైరెక్టుగా చెక్ సిస్టం వచ్చేటట్లు చూడాలని మనవి చేస్తున్నాను. స్పెషల్ ఆయకట్టు డెవలప్ మెంటు లోను చాలా మంచిది. ఇప్పుడు యిచ్చేది చాలడం లేదు. ఎక్కువ మొత్తం యివ్వాలి. 800 వందల రూపాయలు ఇస్తున్నారు. అలా కాకుండా కనీసం వాలుగు వందలు లేక అయిదు వందలు ఎకరానికి యిచ్చేటట్లు చేయాలని కోరుతున్నాను. మార్కెటింగు సొసైటీలము. ఎల్. ఎం. బీలు రకరకాలుగా ఉన్నాయి ఎక్కువ ఈ ఫోల్డులోకి వచ్చేటట్లు చేయాలి. ఎర్రనేలలో పొగాకు పండించడానికి లోన్సు యిస్తామంటున్నారు. అవి సక్రమంగా అందడం లేదు. ఆగ్రికల్చరు డిపార్టుమెంటుకి కో-ఆపరేటివ్ డిపార్టుమెంటుకి సమన్వయం కుదరక మా జిల్లాకు యిచ్చినది మిరిగిపోయింది.

కో-ఆపరేటివ్ డిపార్టుమెంటుక్రిందనే ఉంచాలనిమనవిచేస్తున్నాను. లేవర్సు సొసైటీలు, బిడీ అకు సొసైటీలు, ఫారెస్టుకూపు సొసైటీలు, రిజర్వు పుల్లర్సు సొసైటీలు అని పేరుపెట్టి కొంతమంది మేక పన్నె పులులు దీనిలో చేరారు. లాభం ఎవరికోసమని ఉద్దేశించబడినదో ఆ ఉద్దేశ్యము నెరవేరడం లేదు. అలాంటిది లేకుండా మెంబర్సును ఎన్ లిస్టు చేసేటప్పుడు చాలా స్ట్రిక్ట్‌గా చేయకపోతే దుర్వినియోగం అవుతుంది. ఆడిటు గురించి ఉదయం మంత్రిగారు చెప్పారు. ఆడిటు లేకపోయినందువల్ల 45 నుంచి 69 వరకు 60 వేలు కాణీసినారు. తిరుపతి వెంకటేశ్వరులే కనుక్కోలేక పోయారు. ఆడిటు అనేటటువంటిది ఆ శాఖనుంచి తగ్గించే ఎ.జి. క్రిందగాని ఎల్.ఎఫ్. ఆడిటు క్రిందగాని ఆడిటు జరగకపోతే చాలా అన్యాయం జరుగుతుంది. పీకర్ బ్యాంక్సుకి సహాయం చేస్తామంటున్నారు. మంచిది. పెద్ద లక్షలు అప్పు తీసుకుని బినామీ ట్రాన్సాక్షన్సులో ఒవర్‌డ్యూ అయిపోతే నష్టపడేది బీదవాడు. కందుకూరు డివిజనులో 4 తాలూకాలలో అప్పు యిచ్చినారు. గూడూరు తాలూకాలో నెల్లూరు తాలూకాలో రెండు మూడు సొసైటీలకు యిచ్చారు. వారు ఓవర్‌డ్యూ. మేము పూర్తిగా చెల్లించినప్పటికి మాకు అప్పులు రావడం లేదు. పీకర్ బ్యాంక్స్ అనే టటువంటి విషయంలో స్ట్రిక్ట్‌గా ఓవర్‌హాల్ చేయండి. పెద్ద పెద్దవారు ఎవరైతే ఓవర్‌డ్యూస్ ఉన్నారో ఒకసారి పట్టండి, అది పట్టకుండా ఎంత డబ్బు యిచ్చినప్పటికి ప్రయోజనం లేదు. బ్యాంక్స్ వేషనలైజేషన్ చేసినాము అంటున్నారు. దాని వల్ల సన్నకారు రైతులకు లాభం పొందడానికి అవకాశం ఉంటుందని చెబుతున్నారు అయితే ఎల్. ఎం. బీస్‌లో ప్రభుత్వం రిజిస్ట్రేషనుకు ఏ విధముగా కొంత ముదరా యిచ్చి రైతులకు సదుపాయం కలుగజేస్తున్నారో బ్యాంకు నేషనలైజేషను ద్వారా వచ్చే దానికి ఆలాంటి హామీ లేకపోతే యధా ప్రకారంగా రిజిస్ట్రేషనుకు కావలసిన డబ్బు కట్టాలంటే రైతులు లాభపడడానికి వీలులేకుండా పోతుంది అన్న విషయం గమనించాలి. సొసైటీస్ యిచ్చే వడ్డీ రేటు ధర 8న్నర, 8 పావు ఉంది. ఇలా కాకుండా వడ్డీ రేటు తగ్గించే పద్ధతి చేస్తే చాలా బాగుంటుంది. సహకార సిద్ధాంతంలో పెచ్చు తగ్గులు పోయి రాజా పేద అనే తేడా లేకుండా కుల తక్కువకి అవకాశం లేకుండా సమాన స్థాయికి తీసుకురావాలంటే సహకార సిద్ధాంతాన్ని ఆచరణలో పెట్టాలి. అప్పుడే అట్టడుగున ఉన్నవానికి లాభం చేకూరుతుంది. ఈ అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు చెబుతూ శలవు తీసుకుంటున్నాను

శ్రీ ది. వెంకటేశం :— అధ్యక్ష. రూరలు కో-ఆపరేటివు సొసైటీస్‌లో క్రాప్ లోన్ సిస్టం పెట్టారు. చాలా సంతోషం. షార్టు టర్మ్, లాంగు టర్మ్ లోన్సు యిస్తున్నారు. అవి సకాలంలో రైతులకు అందేటట్లు చూడాలి. ఒక వ్యక్తి డిఫాల్టరు అయినప్పటికి సొసైటీకి లోన్సు యివ్వడానికి అవకాశం లేదు. 100 మంది ఉన్న సొసైటీలో ఒక మెంబరు డిఫాల్టరు అయితే 99 మందికి అవకాశం కలుగకుండా పోతుంది. రూరలు కో-ఆపరేటివ్ సొసైటీలలో డిపాజిట్స్ టు ఆడిషనల్ షేర్ కాపిటల్ 8%, థ్రిఫ్ట్ డిపాజిట్ 2% మొత్తం 5% లోను యిచ్చేటప్పుడు

ంటెక్టు చేస్తున్నారు. దానిని అక్యుములేటు చేసి రైతు దగ్గర యింటరెస్టు వసూలు చేస్తున్నారు. సెంట్రలు బ్యాంకుకి విజయవ్వ బ్యాంకు యిస్తుంది. సెంట్రలు బ్యాంకు నుంచి కో-ఆపరేటివు బ్యాంకుకి వస్తాయి. చేంజ్ ఆఫ్ యింటరెస్టుతో రైతు డిపాజిట్లు 5% ప్రకారం అక్యుములేటు చేసి 100కి 100 పాళ్లు పట్టి పెట్టి రైతు దగ్గర వసూలు చేస్తుంటే ఆది పరాన్ సిస్టం అనిపిస్తుంది. దానిని ప్రత్యేకంగా గమనించాలి. చెక్ సిస్టం యింట్రొడ్యూస్ చేస్తున్నారు. చాలా మంచిది. అభినందిస్తున్నాను. ఇంటెన్సివ్ అగ్రికల్చర్ ఏరియా ప్రోగ్రామును కొంత యింటెన్సిఫై చేయాలని కోరుతున్నాను. ఏరియా డెవలప్మెంటు స్కీము మైసూరు రాష్ట్రంలో అగ్రికల్చరల్ రీ ఫైనాన్సింగ్ కార్పొరేషన్ అనే సెపరేట్సు చానలు పెట్టి ప్రత్యేకంగా రైతు భావి త్రవ్వుకోవాలంటే 5 వేల రూపాయలు లోన్సు యిస్తున్నారు. పర్సు ఎంతయిందో దాని గురించి యింజనీరు వద్ద సర్టిఫికేటు పొందిన తరువాత డబ్బు ఇన్‌సాల్‌మెంటు బేసిస్‌మీద యిస్తున్నారు. మైసూరు రాష్ట్రంలో ఎల్. ఎం. బ్యాంక్సు ద్వారా చానలైజు చేస్తున్నారు. ఎ. ఆర్. సి. స్కీములు వాల్యుయేషనుకి ఎల్. ఎం. బి. వాల్యుయేషనుకి ఏ మాత్రం పరిపోదు. ఎ. ఆర్. సి. స్కీము ప్రత్యేకంగా ప్రవేశపెట్టి రైతుకి అవ కాశం కలుగ చేయాలని ప్రత్యేకంగా కోరుతున్నాను. కో-ఆపరేటివ్ ఫార్మింగ్‌లో కూడా ప్రత్యక్షంగా నేను చూసినంతవరకు రెక్కలను చూస్తే ప్రోగ్రెసిపుగా లేదు. ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలి. కన్‌స్యూమర్స్ యిండస్ట్రీస్ పెడుతున్నామన్నారు, వుమన్ వెల్ఫేర్ యాక్టివిటీస్ క్రింద పెట్టడం చాలా సదుద్దేశ్యముకో చేశారు. కన్ స్యూమర్ యిండస్ట్రీస్‌ను ప్రత్యేకంగా యింటెన్సిఫై చేయాలని మనవిచేస్తున్నాను. కో-ఆపరేటివ్ డిపార్టుమెంటులో కొన్ని సాధకబాధకాలు వున్నవి. కొన్నిచోట్ల నెడ్డవారు వున్నారు. ఏ మెంబరు అయినా కాని రెండు టరమ్సు కంటె ఎక్కువ వుండకూడదని అన్నారు. ఆ గ్రామములో వారు తప్ప గతి వుండదు. మంచి వారు కనుక వుంటే వారిని రెండు టరమ్సు తరువాత కూడ వారిని పెట్టండి. మంచికి, చెడుకు ఒకే రకముగా చేయడము బాగాలేదు. బాగుగా పనిచేసే ప్రెసిడెంటు వుంటే కంటిన్యూ చేయండి. Why should you put a restriction for it, I cannot understand. I request the Government to consider it again. కో-ఆపరేటివ్ సొసైటీలను, సూపరు బజారులను 50 వేల జనాభా పైనవున్న ప్రదేశాలలోనే కాకుండా 5, 10 వేలు జనాభా వున్న ప్రదేశాలలో కూడ ఏర్పాటు చేయడానికి ప్రయత్నము చేయాలని మనవిచేస్తున్నాను.

Mr, Speaker :—That Bill is coming up some time later.

(శ్రీ) కె. అంజనరెడ్డి :—అధ్యక్షా, ఆట్టడుగున వున్న వర్గాలను బాగు చేయడానికి అవకాశాలు ఏమి వున్నవో ఈ సహకార పద్దులో చూపించారు. వాటిని నిక్కచ్చిగా అమలుజరపాలని కోరుచున్నాను. ప్రధానముగా ఈ పంచాయితీ పునర్వ్యవస్థీకరణ అనేదానిలో చాల ఆవశ్యము జరుగుతున్నది. చిన్న చిన్న సొసైటీలుగా వుండి ప్రజల అవసరాలను తీర్చలేని పరిస్థితులలో చిన్న సొసైటీలను పెట్టి

చేసి వాటిద్వారా సభ్యులకు సౌకర్యము కలిగే పద్ధతులను అనుసరించారు. ప్రాథమిక సొసైటీలకు సంబంధించినంత వరకు క్రెడిట్ యిచ్చే విషయములో కొన్ని అనవసరమైన జాప్యాలను నివారించడానికి వీలుంటుంది. రిజిస్ట్రేషనుకు సంబంధించినంతవరకు రిజిస్ట్రేషను ఫీ కి ఎగ్జమ్ప్షన్ వుండేది. మొన్న మరల చాల అవసరముగా యిచ్చారనుకోండి. దానివల్ల సబ్ రిజిస్ట్రారు ఆఫీసులో యిటు ప్రభుత్వానికి, అటు ఆఫీసులోను రెండు రకాలుగాను ఫీజును చెల్లించడము జరిగింది. వాటిని వాపసు యిచ్చే ఏర్పాటు చేయాలి. ఆ కాల పరమితి మించిపోతున్నది. కాబట్టి ఆ ఎగ్జమ్ప్షన్‌ను మరల కంటిన్యూ చేయాలని కోరుచున్నాను. సెంట్రల్ బ్యాంకుల దుర్బలత్వానికి కారణాలు చాల వున్నవి. యిచ్చిన అప్పులు బుక్ అడ్జస్టుమెంట్సు జరుగుతున్నవి ఎక్కువగా వుంటున్నవి. దానిని అరికట్టడానికి ప్రయత్నము చేయాలి, కొంతమంది ప్రైవేటు వ్యాపారస్తులు బాగుపడే అవకాశము వున్నది. దానిని అరికట్టాలని మనవి చేస్తున్నాను. బినామీ ఋణాలను అరికట్టడానికి చెక్ పద్ధతిని అమలు జరిపితే వెంటనే డబ్బు అందడానికి అవకాశము వుంటుంది. ఇంతవరకు పంచాయతీ రాజ్ ఇన్‌స్టిట్యూషన్సులోనే ఒక రకమైన అక్రమ పద్ధతులు జరుగుతున్నవి. కాని మార్కెటింగ్ సొసైటీల విషయములోకూడ ఓటర్సును ఎత్తుకొని పోయే పద్ధతి జరుగుతున్నది చాల పొరపాట్లు జరుగుతున్నవి. వాటిని మార్పించడానికి ప్రయత్నము చేయాలి. లింకింగ్ క్రెడిట్ విత్ మార్కెటింగ్ అనే దానితో రైతు తన సరుకును క్రెడిట్ సొసైటీకి యివ్వడము, మార్కెటింగ్ సొసైటీలు అమ్మించడము, ఆ తరువాత డబ్బును సెంట్రల్ బ్యాంకుకు సంబంధించినంతవరకు అప్పులు జమ కట్టడము జాగానే వున్నది. అది అమలు జరగడములేదు. దానిని నిక్కచ్చిగా అమలు జరిపినప్పుడు ఈ పద్ధతి సరిపోయింది. కాని ఈ పద్ధతిలో ఎన్నికలు మాత్రము చాల అన్యాయముగా వుంటాయి. దీనిని పరిశీలన చేయాలి. లింకింగ్ క్రెడిట్ విత్ మార్కెటింగ్ అనేదానిని వెంటనే అమలు జరిపి మార్కెటింగ్ సొసైటీ మంచి అభివృద్ధికి రావడానికి కృషి చేయాలని మనవిచేస్తున్నాను. రైతు తను సకాలములో బాకీ తీర్చుకోడానికి వీలుంటుంది. L. M. Bs. కి సంబంధించినంతవరకు రాయలసీమ ప్రాంతములో ప్రతి తాలూకాలోనుకూడ ఆ బ్యాంకు ప్రెసిడెంటు, యస్. ఆర్. డి. ఆర్ లతో ఒక కమిటీని వేశారు. వారు బావుల క్రింద సాగు అయ్యేదానికి యింత అని, చెరువుల క్రింద సాగు అయ్యేదానికి యింత అని, హైలెవెల్ కెనాల్‌కి సంబంధించి యింత అని, డ్రై భూములకు సంబంధించి యింత అని రేటు నిర్ణయించారు దానిని జిల్లా లెవెల్‌లో కలెక్టరు ఫైనలైజు చేసి పంపించినతరువాత దానిని మార్పు చేసి 1000, 1200 రూపాయలని నిర్ణయించడము చాల అన్యాయము కలెక్టరు నిర్ణయించిన మేరకయినా 2 వేలకు పెంచితే క్రెడిట్ ఫెసిలిటీస్ ఎక్కువగా కల్గించినట్లు అవుతుంది. L. M. Bs. విషయములో ఈ రకముగా అమలు

చేయాలని మనవిచేస్తున్నాను. మూపరు బజారులలో సర్వీసింగ్ చార్జెస్ ఎక్కువగా వేస్తున్నారు. సౌకర్యం వుండాలనే పద్ధతి పెట్టి బూత్ చేయాలనే పద్ధతిని ప్రవేశపెట్టడము మంచిదికాదు. దానిని అరికట్టే ప్రయత్నము చేయాలని మనవి చేస్తున్నాను. రాష్ట్రములో కొద్ది రకమైన సంఘాలు మాత్రమే వున్నవి. అనంతపురములో ఒక సంఘము ప్రారంభించబడినది. దానికి వెంటనే క్రెడిట్ గ్యారంటీ యివ్వాలని కోరుచున్నాను.

శ్రీ ఎం. వి. పరాంకుశం: అధ్యక్షా, ఈ డిమాండును నేను వ్యతిరేకిస్తున్నాను. 2 1/2 సంవత్సరాలు సహకార శాఖ మంత్రిగా వున్న పిజమ్ భాస్కర రెడ్డిగారి నుంచి ఈ శాఖ మార్పు చేసినప్పుడు వ్రాతపూర్వకంగా నాకు ఒక విషయము జ్ఞాపకము వస్తున్నది. బస్సులో పోతున్న బండి ప్రమాదములో అయినా దిగబడితే ఆ వ్యక్తిని ఆ బండిని కదపలేనప్పుడు పెలసలి ఎద్దును దానికి, దానికి ఎద్దును పెలుపెలకు మారుస్తాడు. అట్లాగే ఆంధ్రప్రదేశ్ అనే రథము తెలంగాణా బురుప్ లో బండిలో దిగినప్పుడు గట్టెక్కడము కోసము ముఖ్యమంత్రిగారు మంత్రుల శాఖలను మార్చారు. వాటి ఫలితాలు ఎట్లా వుంటాయనేది అనుభవముమీద గాని తెలుసుకొనడము కష్టము. ప్రభుత్వము ఇచ్చిన స్టేట్మెంటును చూస్తే సహకార రంగములో మన ప్రగతి చాల బలహీనముగా వుందని స్పష్టముగా తెలుస్తున్నది. 1965 లో మన ప్రభుత్వము ఒక సర్వే చేయించినది. మన రాష్ట్రములో 14,614 ప్రాథమిక సహకార సంఘాలు వున్నవి. అందులో ఎక్కువ భాగము బలహీనముగా వున్నవి. అవి సభ్యుల అవసరాలను తీర్చు స్థితిలో లవు అని కనుగొనబడింది. అందులో 364 సొసైటీలు మాత్రమే స్వయంపోషకముగా వున్నవి. మిగిలిన 14,870 స్వయంపోషకముగా లేవని ప్రభుత్వ లెక్కలే చెబుతున్నవి. ఇందులో 616 సంఘాలను రద్దు చేయడమో, పునరుద్ధరించడమో అవసరమని చెబుతున్నారు. సహకార రంగములో అభివృద్ధి కుంటుపడింది. బలహీనముగా వుందని ప్రభుత్వమే తన అశక్తతను వెల్లడించినది. దుర్బలముగా వున్న సెంట్రల్ బ్యాంకులను పునరుజ్జీవము చేస్తామని చెప్పారు. విజయవాడ, నెల్లూరు, శ్రీకాకుళం, నల్గొండ, భువనగిరి, వరంగల్లు, ఖమ్మం, కడప బ్యాంకులు దుర్బలమైనవని నిర్ణయించారు. కొన్ని అడుగులు వేసియిచ్చి ఈ బ్యాంకులను పనిచేయిస్తామని ప్రభుత్వము చెప్పడము మంచి ఉద్దేశ్యముగా బయటకు కనిపిస్తున్నది కాని శ్రీకాకుళం సెంట్రల్ బ్యాంకు ప్రస్తుతము స్పెషల్ ఆఫీసరు చేత నడుపబడుతున్నది. స్పెషల్ ఆఫీసరు చార్జి తీసుకొనే నాటికి సుమారు 78 లక్షల రూపాయలు ఓవర్ డ్యూ అయిపోయినవి ఈ బ్యాంకులలో వున్నవి. ఈ డబ్బు ఎట్లా దుర్వినియోగమయినది, వినామీలో వున్న ఎన్ని ఆవేది ఆ బ్యాంకుకు అధ్యక్షులుగా వున్నవారు యింతవరకు తేల్చలేదు. ఈ బ్యాంకు అధ్యక్షులు జిల్లా కాంగ్రెసు ప్రసిడెంటు. పార్లమెంటుకు రెండు సార్లు కాంగ్రెసు అభ్యర్థిగా నిలబడినారు. శ్రీకాకుళం జిల్లాలో ఈయనను కోఆపరేటివ్ దళారీ కంతుడు అని అంటారు.

పది కో ఆపరేటివ్ సంఘాల అధ్యక్షులుగా ఉండి అన్నింటిలో ద్రవ్యం దుర్వినియోగం అయి పనిచేయలేని దుస్థితిలో ఆ సంఘాలున్నాయి. అందుచేత ఈయనకు కో ఆపరేటివ్ దళకంటుడు అంటారు. అది నేను చెప్పడం కాదు. దానిపైన కాంగ్రెసువారు జిల్లాపరిషత్తు చైర్మన్ రెండు రోజుల క్రిందట చీఫ్ మినిస్టరుగారికి, సహకార మంత్రిగారికి దానిపై విచారించాలని ఫిర్యాదు చేసినప్పటికి యీనాటివరకు ఆ డబ్బు ఎవరు దుర్వినియోగం చేశారో పోల్చలేదు. ఈ విధంగా దివాలా తీసిన బాంకులకు సహకారమిచ్చి తమ ఆశ్రిత పక్షపాతులనుమళ్ళీ సొమ్ముచేసుకునే అవకాశం కల్పించారు అధ్యక్షా. నష్టం వచ్చిన బాంకులను దానికి బాధ్యులయిన ఉద్యోగులనుగాని కార్యనిర్వాహక సభ్యులపైనగాని తగిన చర్య తీసుకోలేదు సరికదా తిరిగి దిగజారిన బాంకులకు సహకారమిచ్చి తమ ఆస్థులను కాలక్షేపం చేయడమనేది ఆశ్చర్యంగా ఉంది. భూమి తనఖా బాంకుల గురించి చెబుతాను. శ్రీకాకుళం జిల్లాలో పార్వతీపురం తాలూకాలో భూమి తనఖాబాంకు మూడు సంవత్సరముల నుంచి ఎన్నిక లేకుండా స్పెషల్ ఆఫీసర్ చేత నడుపబడుతోంది. ఈ బాంకులో నాలుగువేలమంది సభ్యులున్నారు. ప్రారంభం నుంచి మూడు సంవత్సరములు ఎన్నికలేకుండా ప్రజాప్రతినిధులు అందులో లేకుండా స్పెషల్ ఆఫీసర్ చేత నడిపిస్తున్నారు. ప్రాంతీయ అభివృద్ధి పథకాలు 6వలో 88 చేపట్టారు. కాని మా శ్రీకాకుళం జిల్లాలో ఒకటి కూడ చేపట్టలేదు. అన్ని విషయాలలోను మా జిల్లాను సీతకన్నుతో చూస్తున్నట్లుగా ఉంది. సహకార చక్కెర ఫాక్టరీలగురించి చెప్పారు. రాష్ట్రంలో ఉన్న చక్కెర ఫాక్టరీలన్నీ లక్షల రూపాయల నష్టంతో నడుస్తున్నాయి. మా దురదృష్టం. రాష్ట్రంలో ఉన్న అన్ని ఫాక్టరీలకంటె యీ ఆముదాలవలస సుగర్ ఫాక్టరీ ఉన్నది. నేను చెప్పిన దళకంటులు అధ్యక్షులుగా ఉండగా మూడు సంవత్సరములలో 72 లక్షల రూపాయలు నష్టం వచ్చింది. ఇప్పుడు మళ్ళీ ఆయనే అధ్యక్షులు. ప్రయివేటు సుగర్ ఫాక్టరీలు రెండు మూడు సంవత్సరములలో పెట్టిన పెట్టుబడి తిరిగి సంపాదించి లాభాలు గడించుకుంటే ప్రభుత్వ సహకారంతో నడిచే చక్కెర ఫాక్టరీలు అన్నీ నష్టంతో నడుస్తున్నాయంటే కారణం ఏమిటని ప్రభుత్వం ఆలోచించలేదు. వచ్చే నష్టం భర్తీ చేసే ఆలోచనే తప్ప నష్టానికి కారణమేమి దానికి బాధ్యులెవరు—ఉద్యోగులా లేక కార్య నిర్వాహక సభ్యులా—అని విచారించి చర్య తీసుకునే పరిస్థితిలో ప్రభుత్వం లేదు. రాష్ట్రంలో యీ సహకార సంఘాలన్నీ కూడా చిన్న ఎస్టేటుల మాదిరిగా ప్రభుత్వం తాలూకు యజమానులకు ఉపయోగపడుతున్నాయి. ఈ చక్కెర ఫాక్టరీలో టన్నుకు మూడున్నర రూపాయల చొప్పున మేరుధనంకోసం వసూలు చేసిన డబ్బు యీ రోజుకు రైతుకు మేరుధనం క్రింద మార్చకుండా సస్పెన్సు ఎకౌంటు క్రింద ఉంచి రైతులకు నష్టం కలిగిస్తున్నారు. హైకోర్టు మూడున్నర రూపాయలు మేరుధనంక్రింద మార్చాలని తీర్పు ఇచ్చి సంవత్సరమయినా చేర్చే దిక్కు లేదు. హైదరాబాదు డిస్ట్రిక్టు సెంట్రల్ బాంకులో 1968 జూన్‌లో జి. వెంకటనరసింహారెడ్డి తాలూకు సొమ్ము ఆయనకు తెలియకుండా పాస్ బుక్కులో మార్పుచేయకుండా బాంకునుంచి వెయ్యి రూపాయల తస్కరణ జరి

గింది. ఫిర్యాదువచ్చింది. కాని ఇంతవరకు ఆ డబ్బు వసూలు కాలేదు. శేష మయినదో తెలియదు. ఆ పంపు రెడ్డిగారు పాస్ బుక్కులో వ్రాయకుండా పెయ్యి రూపాయలు ఎవరో తీసుకుంటే రెండు సంవత్సరములయినా విచారించే పక్కు లేకుండా ఉంది. ఆఫీసులో ఉన్న రోనియోబోర్డు చింపిపోయినట్లు తెల పుతోంది. ఇప్పటికి పెద్దిరెడ్డిగారికి 680 రూపాయలిచ్చాము. ఎవరో మాయ చేసి డబ్బు తీసుకుపోతే ఖాతాలో దాచుకున్న ఆసామికి సంవత్సరమయినా చెల్లించకుండా కేసుసంగతి తేలనివ్వకుండా ఉన్నది. ఆ విషయం చెబితే ప్రభుత్వం కేసుసంగతి తేలనివ్వండి అంటున్నారు. ఆ విధంగా అయితే ప్రజలకు ఖాతాల మీద సహకార సంస్థలమీద నమ్మకం విశ్వాసం ఏమి ఉంటుంది. ఇప్పుడయినా యీ చెల్లింపుకు సహకారశాఖ మంత్రిగారు తగిన ఏర్పాటు చేస్తారని నమ్ముతున్నాను. సహకార బిల్లు వెడుతున్నారు. దానిలో విప్లవాత్మకమైన మార్పులు తెస్తున్నా మని ప్రభుత్వం చెప్పింది. ఏమిటి ఆ విప్లవం అంటే రెండు టరమ్సులు అధికా రంలో ఉండడం గాని రెండు సొసైటీలలో సభ్యులుగా ఉండడంగాని లేకుండా చేస్తున్నారు. ఇది బ్రహ్మాండమయిన మార్పు అని ఆర్భాటపు సంఘాలు చెక్కబడుతా యని ప్రభుత్వ అభిప్రాయంగా ఉంది. కాని అంతమాత్రం చేత యీ లోపా లన్నీ తొలగవు. అసలు ప్రభుత్వం తన అసుయాయకులయినా ఎవరయినా దుర్వినియోగం చేసినప్పుడు ఉద్యోగులయినా వారిని క్షణంగా శిక్షించడానికి సిద్ధం అవు తేనే యీ రంగం కాసుపడుతుంది. కాని రెండు సంవత్సరములు ఉండడానికి వీలులేదని చెప్పినంతమాత్రాన ఇది చక్కబడుతుందని అభిప్రాయపడడం సరికాదు. ఈ బిల్లులో నే చిన్న రైతులకు ఉపయోగపడేట్లుగా ఉందని అది ప్రభుత్వ సంకల్ప మని చెప్పారు. ఈ బిల్లు చివర చూస్తే ఒకటిన్నర రెట్లు కుటుంబకమతం తక్కు వుంటే రైతులకు అప్పులివ్వబడతాయని చెప్పారు. అసలు లాండు సీలింగు ఆక్టు వచ్చిన తరువాత ఏనరాష్ట్రంలో కుటుంబపరిమితి మించిన పెద్ద భూస్వాములు ఎవరయినా ఉన్నారా అధ్యక్షా. ఎవరిదగ్గరయినా భూమి తీసుకున్నారా? ఎవరూ లేరు. అంటే యీ చట్టంలో పెట్టిన సూచనవలన చిన్న రైతులకు ఉపయోగపడుతుందని భ్రమతప్ప వేరే కాదు. కుటుంబ కమతంటే మా శ్రీకాకుళం జిల్లాలో 2½ ఎకరాల పల్లం భూమి ఉండవచ్చు. ఒకటిన్నర రెట్లు అంటే కుటుంబానికి ఎంత ఉండవచ్చునో తెలుస్తుంది. అందుచేత చిన్న రైతు లకు ఉపయోగపడాలన ఉద్దేశం ప్రభుత్వానికిఉంటే అది 10 ఎకరాలకో అయిదు ఎకరాలలోపు రైతుకో అని స్పష్టమైన నిర్ణయం జిల్లాలవారిగా చేస్తే తప్ప యీ శాసనం వస్తే సహకార రంగం చక్కబడుతుందనుకోవడం చాలపొరపాటు. అందుచేత తగిన మార్పులు తెచ్చి బలహీనంగా ఉన్న సహకార రంగాలను అభి వృద్ధి చేయడానికి కొత్త సహకార మంత్రిగారయినా మనస్ఫూర్తిగా ప్రయత్నిస్తా రని ఆశిస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి :— అధ్యక్షా, 15 మంది గౌరవసభ్యులు సహకారపద్ధతిపై సూచనలు ఇచ్చారు. గతసంవత్సరం కూడా ఇదే విధంగా ఇంకా ఎక్కువ సంఖ్యలోనే ఉపన్యసించారు. మంచి సలహాలు వస్తాయని ఆశిం చాను గాని సహకార సంఘాలలో ఉండే లోపాలను చెప్పటం, తప్పులే చూపించ

డం పనిగా పెట్టుకొని దానిని సవరించుకొనడానికి సలహాలు ఇచ్చే ఉద్దేశం లేనట్లుగా సివి, కె. రావుగారు చెప్పిన ప్రకారం తెలుస్తున్నది. పూర్తిగా సహకార సంస్థలలో లోపాలు లేవని నేను అనను, కాని వాటిని సవరించవలసిన బాధ్యత సిందరిపైన ఉన్నది. సహకార సంస్థలు తప్ప మీదవారికి వేరే సహాయము చేయడానికి అవకాశము లేదని మనము అనుకొంటే న్నప్పుడు, లోపాలపైన నిర్దాక్షిణ్యంగా చర్యతీసుకోవలసిందే కాని వాటిని సవరించడానికి కూడా సలహాలు కావాలి. మరి వారి అనుయాయములను, వారికి సంబంధించిన వారిని దృష్టిలో పెట్టుకొని వారుచేసిన చర్యలపై action తీసుకోవడం లేదు, వారే అధ్యక్ష స్థానము వహిస్తున్నారు. అని చాలా విషయాలు చెప్పడం జరిగింది కొందరు సభ్యులు. ఇది ప్రజాసామ్యము. ఏదైనా ఎవరైనా పొరపాటుచేస్తే, వారిని ఉమించాలనో తప్పించాలనో ఆ ఉద్దేశం ప్రభుత్వానికి ఎన్నడూ లేదు. అనే విషయం కూడా ఈ సభలో ఎనోసార్లు నేను చెప్పాను. ఈనాడు కూడా అదే చెప్పుకున్నాను. ఎన్నికలలో ఎవరోవస్తే దానికి ప్రభుత్వానికి ఎట్లా బాధ్యతో ఉంటుందో తెలియదు. తప్పులు చేస్తున్నారు అని చెప్పేవారు పోటీచేసి, లేక చేసిన పొరపాట్లను చూపించి తప్పక మంచి management పెట్టాలనే మా ఉద్దేశం కూడా కాని ఎన్నికలలో మేము జోక్యము చేసుకొనిడానికి వీలులేదు. అది సభ్యులకు సంబంధించిన విషయము. ఎన్నికలలో ప్రభుత్వము జోక్యము కలుక జేసుకొనే ఉద్దేశం లేదు. కాని ఎన్నికలలో ఎవరు వచ్చినా, ఎవరు పొరపాటు చేసినా, ఉమించడంలేదు. ఏమైనా సహకార ఉద్యమంలో ఉండే లోపాలను సవరించుకొంటూ దీనిని వీరవారికి, చిన్నరైతులకు, చిన్న వృత్తులవారికి ఇది ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో ఈనాడు కొన్ని విప్లవాత్మక మార్పులను మేము ప్రవేశపెడుతున్నాము. ఏదైనా ఒక సంఘంలో, ఒక పాలక వర్గంలో రెండుసార్లు కంటె ఎక్కువగా ఉండకూడదని మేము చెప్పితే దానిని సంపూర్ణంగా అర్థంచేసుకోరు, కాని మీరే చెప్పుతూ ఉంటారు. పలానావారు 80 సొసైటీలకు అధ్యక్షులుగా ఉన్నారు, ఎనాళ్ల నుంచో ఉన్నారు, అదిచేశారు, ఇదిచేశారు అని మరి ఈనాడు మేము చేసే ఈ amendment దానికి ఉపయోగపడుతుందా లేదా అనే దాన్ని గురించి చెప్పడంలేదు. అదే విధంగా ఒక సభ్యుడు 2 సార్లు కంటె ఎక్కువగా ఉండకూడదని అనేటటువంటి నియమము కూడా మేము పెడుతున్నాము. అంతే కాకుండా ముఖ్యంగా ఈ చిన్న credit societies, వారు తీసుకొనే అప్పులలో 90 percent చిన్న రైతులకే పోవాలి అనేది మీ సలహా తీసుకొని చేసిందా కాదా అని నేను అడుగుతున్నాను. ఇదివరకు ఏమో ఏ అప్పులు ఇచ్చినా, ఏ societies ఇచ్చినా, పెద్దవారికే తప్ప చిన్న వారికి లేదు అనే వాదన వస్తున్న విషయం అందరికి తెలుసు. ఇది కొంతవరకు వాస్తవమే. ఆ వాస్తవాన్ని తప్పించి, చిన్న వారికి—

(శ్రీ) జి. శివయ్య :—ఈ societies లో పెత్తనం చేస్తున్నవాళ్లు చిన్న వారికి తెలియకుండానే 10 మంది, 20 మంది పేర్లలో వాళ్లే తీసుకొంటున్నారు.

(శ్రీ) కె. విజయభాస్కరరెడ్డి :— నేను పూర్తి చెప్పిన తరువాత మళ్లీ

చెప్పండి అటువంటిది కూడా, 90 percent తీసుకొనే అప్పు చిన్నవారికి ఇవ్వాలని నిర్ణయం చేస్తే, మరి ఈ విధంగా ఆలోచన చేస్తున్నారు. ఎవరు ఏమనుకొన్నా మా ఉద్దేశం ఒకటే. ఈ సంస్థలను చిన్నవారికి ఉపయోగపడే విధంగా రూపొందించాలనే ఉద్దేశంతోనే ఈ విస్తృతాత్మక మార్పులు ఈ సభా పేశంలో ప్రవేశ పెట్టాము. అది select committee వారికి కూడా చెప్పడం జరిగింది.

(శ్రీ సి. వి. కె. రావు :— ఇది విస్తృతాత్మక మార్పుగా ఉందా విజయభాస్కరరెడ్డికి ?

(శ్రీ కె. విజయభాస్కరరెడ్డి :—మీ దృష్టిలో అనుకొన్నది విప్లవం కాదండి. మా దృష్టిలో ఉన్నది విప్లవము. ఇంకా చేయవలసిన మార్పులు లేవని నేను చెప్పను. అనుభవ పూర్వకంగా ఇంకా కొన్నాళ్లు అయిన తరువాత చేసుకోవచ్చును. ఏమైనా, ముఖ్యమంత్రిగారు ఇచ్చిన speech లో ఎక్కడ సంస్థలు, సహకార సంఘాలకు సంబంధించి పనిచేసిన విషయాలు లేక్కిచెప్పి చెప్పారు. Short term loan గాని, long term loan గాని ఇంకా అభివృద్ధి అవుసుంది. కాలపరిమితి అవసరం ఇంకా ఎక్కువ ఉన్నదని సభ్యులు సూచనలు చెప్పారు. అక్కడక్కడ కొన్ని బ్యాంకులు మరి పాలక వర్గాల లోపాలుల్లగాని లేక కాంపైపు రీతాల్ల వల్లగాని వారికి కొన్ని ఇబ్బందులు కలిగినందువలన వారికి సహాయం చేస్తే మరి వారి బంధువులకు ఎవరికో సహాయం చేసుకొనడానికి సహాయం చేస్తున్నారు, అని అంటున్నారు. జిల్లాలో ఉండేటటువంటి Central Bank బాగా పనిచేయకపోతే లేక ఏదో కరువుకాటకాలు వచ్చి వసూలు రాక ఇబ్బంది పడుతూ ఉంటే జిల్లాలో ఉండే రైతులందరికి ఉపయోగపడేవిధంగా కొంత సమయం సహాయం చేసి వాటిని బలపరచాలనే ఉద్దేశంతోనే చేశాము గాని మరి వేరే ఉద్దేశంతో కాదు. మన వ్యవస్థలో సహకార సంఘాలు అన్నీ, ఏవైనా సరే, ఈ సంఘాలు చక్కగా పని చేయడానికి కావలసిన మూల స్థంభాలు, ఈ Central Banks వీటిని బాగా పటిష్టం చేసుకొనినవాడే, ఇతర సంఘాలు బాగుపడతాయి అనే విషయం మీ దృష్టికి తెస్తున్నాను. మన కేంద్ర బ్యాంకులు బాగా వసూలు చేయడానికి 2 సంవత్సరాల క్రితం ఒక ఉద్యమంగా పెట్టి వసూలు చేశారు. ఒక ప్రామ శిక్షణ శైబిరాలలో అలవాటు కావాలని, సకాలంలో వారికి అప్పులు ఇవ్వాలని, సకాలంలో అవి తీర్చే విధానాన్ని ప్రవేశపెట్టాలని ప్రయత్నం చేశాము కాని, గత సంవత్సరం కరువుకాటవలనగాని లేక cyclone వల్లగాని బాధపడడంవలన అనుకొన్న విధంగా జరిగనందువ ఈ collections లో కొంత లోపము ఉన్నది. దానిని ఈ విపత్తులకు లోనైన వారికి short term loans ను medium terms గా convert చేసి కొంతవరకు ఆ Banks కు over dues కాకుండా మరి వారికి అప్పులు ఇచ్చే విధానాన్ని రూపొందించాలనేటటువంటి ఉద్దేశంతో ఇవ్వడం జరిగింది. తరువాత, Land Mortgage Banks గురించి అవి చక్కగా పనిచేస్తున్న విషయం మీరందరికి తెలుసు. Area Development schemes విషయంలోకూడా, మనం భారతదేశంలో అన్ని రాష్ట్రాలకంటే ముందుగా పనిచేస్తున్నాము. వేరే ఎవన్నీ పెట్టిప్రయత్నం చేయండి, మైసూరులో చేస్తున్నారు అని వెంకటేశంగారు చెప్పి

నారు. కాని ఇది మంచి బలీయమైన సంస్థ, బాగా పనిచేసి, ప్రతి తాలూకా స్థాయిలో ఉన్న సంస్థ అటువంటప్పుడు మనం వేరే ఆశించవలసిన అవసరంలేదు. దీనిని ఇంకా పటిష్టము చేసుకొంటూ, దానిద్వారానే ఆ Area Development schemes తీసుకోవాలని ప్రభుత్వముయొక్క ఉద్దేశము. అంతే కాకుండా ఈ Land Mortgage Banks లో ఇచ్చేరుణాలు అలస్యంగా ఇస్తున్నారు. అనే వాదన ఇంకొకటి ఉన్నది. గత కొన్ని సంవత్సరాలుగా కొన్ని మార్పులు ప్రవేశ పెట్టడం జరిగింది. ఈమధ్య మనం అనుకొనిన ప్రకారం 8 వారాల లోపల ఎవరైనా అప్పుకు వెడితే తప్పకుండా ఆ విధంగా ఇంతలోపల ఇవ్వవలసిందే, అదేవిధంగా అమలుజరుగుతున్నాయి. ఎక్కడైనా ఏదైనా కొంత ఆలస్యం అవుతుందేమోగాని చాలాసార్లు Land Mortgage Banks దగ్గర letter కూడా తెప్పించి ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా పనిచేస్తున్నారు. అంతే కాకుండా, అయిదువేలకు మించితే ఆ Bank వారికి ఇచ్చే అధికారములేదు, Central Land Mortgage Bank కు రావలసివస్తుంది. దానివల ఆలస్యం అవుతుందని అంటున్నారు. ఇదికూడా Central Land Mortgage Bank సమావేశంలో చర్చించడం జరిగింది. ఎమైనా కొంతడబ్బు ఆ ప్రాథమిక సొసైటీల దగ్గరనే పెట్టి, వారికి ఏదైనా కొంత అధికారాలు ఇవ్వవలెనా లేదా అనే విషయాన్ని Central Land Mortgage Bank వారు ఆలోచిస్తున్నారు. ఆ ఆలోచన తేలిన తరువాత ఏదైనా నిర్ణయానికి రావచ్చు. ఈ Land Mortgage Bank వారు ఇచ్చే అప్పులమ గురించి కూడా Land valuation సరిగా లేదు, గ్రామాలలో ఉండేవిలువ న్యాయమైన విలువ ఇవ్వకపోవడం వలన వీరికి సరియైన అప్పులు ఇవ్వడానికి వీలులేని పరిస్థితి ఉందనికూడా చెప్పారు. ఇది ప్రభుత్వము ఆలోచించి 2 సంవత్సరాలక్రితం తాలూకా level లో ఉండే కొందరు ఆఫీసర్లు పెట్టి, షేర్హోల్డారును గాని, Bank Society ప్రెసిడెంటుగాని, మిగతావారినిగాని సభ్యులుగాచేసి వారినే నిర్ణయం చేయమని చెప్పడం జరిగింది. వారు నిర్ణయించిన ధరనే ప్రభుత్వము ఒప్పుకోవడం జరుగుతున్నది నిజంగా వారు recommend చేసినది ఒప్పుకోకపోవడం చాలా అరుదు. అంతే కాకుండా, Land Mortgage Banks వలన చాలా చక్కని ఫలితాలు కూడా వచ్చినాయనే విషయం ప్రతిపక్ష సభ్యులే చెప్పారు. ఇంకా దానిలో కొందరగా అప్పు ఇచ్చేవిధానాన్ని రూపొందించవలసిన అవసరం ఉన్నది. కాని మన Land Mortgage Banks బాగా పని చేస్తున్నాయి. దానినే మనం ఇంకా పెంచుకోవలసిన అవసరం ఉన్నది. Crop loans విషయంగురించి కొంత ఇబ్బందులు ఉన్నమాట వాస్తవమే. అదే Reserve Bank వారితో గత సంవత్సరం చర్చించడం జరిగింది. మరి ఒక్కొక్క జిల్లాలో ఒక్కొక్క వరి విత్తనం వేసే అలవాటు ఉన్నది. పంటలో కూడా ఆ season పైన ఆధారపడి ఉంటుంది. కాబట్టి ప్రత్యేక పరిస్థితులు దృష్టిలోపెట్టుకొని మరి ఆ loans తీసుకొనిన తరువాత, ఆ recovery date fix చేయడంలో ఏ పరిస్థితులు దృష్టిలో పెట్టుకొని చేయాలని, ఆరు నెలలుకాకుండా 9 నెలలు చేయాలని Reserve Bank వారికి చెప్పడం జరిగింది. అదేవిధంగా చేస్తున్నారు. ఈ Crop loans ఇచ్చేవిధానంకూడా జిల్లాస్థాయిలోనే జరుగుతుంది.

ఆక్కడఉండె కలెక్టరుగాని లేక Agricultural Officer గాని ఏ జిల్లాలో ఏపైరు ఎప్పుడు వేస్తారు, ఎప్పుడు తిరిగివస్తుంది అనే విషయం చృష్టిలో పెట్టుకొని ఆ dates fix చేస్తారు. ఎప్పుడు అప్పుతీసుకొన్నట్లయితే, పలానాపైరు వేస్తే first instalment ఎప్పుడు చెల్లించాలని నిర్ణయించేది వారే. ఆ విధంగా జిల్లా స్థాయిలోనే ఆ విచారణమును పెట్టడం జరిగింది, అన్నింటికంటె ముఖ్యంగా ఈ misappropriation cases అప్పుడప్పుడు నాదృష్టికి తెచ్చడం. ఎన్నాళ్ళగానో ఇది audit జరగడంలేదనే విషయం చెప్పుకువచ్చారు. ప్రతి సొసైటీ కనీసం సంవత్సరానికి ఒకసారి audit అయితే తప్ప ఏదైనా లోపాలు ఉంటే వెంటనే బయటపడవు అనేసమ్మకం ఉన్నది. అందువల్లనే ఈ Co-operative Audit Department ను strengthen చేయాలని అది independent గా పెట్టడానికి కూడా ఆలోచన చేయాలని ఉన్నది. ఈనాడు ఉండే సిబ్బందిచాలదు. దానికి కొన్నాళ్ళు R. C, S. Office లో A. G. S.'s Office నుంచి కూడా ఒక Officer ను పిలిపించి పెట్టాము, దానివలన కూడా ఇదికావడంలేదు ఏదైనా private auditors కూడా దీంట్లో involve చేయాలని చేస్తున్నాను. అంతే కాకుండా ఈ machinery ని బాగా srengthen చేయాలి దాదాపు 36 వేల సొసైటీలు ఉన్నాయి, మనపని అన్నిరకాల సొసైటీలు ఉన్నాయి, వీటిని audit చేయడం సులభంకాదు. దీనికి కావలసిన machinery తొందరగా పెట్టి ప్రతి సొసైటీని తొందరగా audit చేసే విధానం పెట్టకపోతే ఇటువంటి లోపాలు వెంటనే బయటపడడానికి వీలుండదు. కన్జూమర్ సొసైటీస్, మన సూపర్ బజార్ సక్రమంగా పనిచేస్తున్నవి. కంకరెంట్ ఆడిట్, స్టాక్ వెరిఫికేషన్ సక్రమంగా జరగకపోతే, కొన్ని సంవత్సరాలు అయినతర్వాత చూస్తే-అందులో ఎన్నో లోపాలు ఉండటం, యీ సంస్థలు చాలా దెబ్బతినడం జరుగుతుంది. సూపర్ బజార్‌లో కంకరెంట్ ఆడిట్ స్టాపు వెరిఫికేషన్ సైమల్‌టెనియస్‌గా జరుగుతూ సక్రమంగా పనిచేస్తున్నవి. తక్కిన సొసైటీలలో ఆడిట్ చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. బినామీ లోన్స్‌గురించి చెప్పారు. బలవంతులు ఎవరిపేరుతోనో అప్పులు తీసుకొని వడ్డీ వ్యాపారం చేస్తున్నారనే మాట చెబుతున్నారు. దీనికి చెక్ సిస్టమ్ ఇంట్రడ్యూస్ చేయాలనే ఉద్దేశ్యములో-కొన్ని ప్రాంతాలలో ఇది ప్రవేశపెట్టడం జరిగింది. జిల్లా హెడ్‌క్వార్టర్సుకు రైతులువచ్చి అక్కడ క్యాష్ చేసుకోవాలంటే ఇబ్బంది కలుగుతున్నదని ప్రతి తాలూకా కేంద్రంలో ఒక బ్యాంకు బ్రాంచి అయినా పెట్టాలని నిర్ణయించడం జరిగింది. ఇపుడు 184 తాలూకాలలో 127 తాలుకాలలో బ్రాంచెస్ ఉన్నవి. ఇప్పుడు అన్నిచోట్ల చెక్ సిస్టమ్ అమలుపెట్టాలని రిజిస్ట్రార్ గారు ఆదేశం ఇచ్చినట్లు నాకు తెలిసింది. దానివల్లదాలావరకు బినామీ ట్రాన్సాయాక్షన్స్ తగ్గుతాయి అనే ఉద్దేశ్యంతో అదిచేయటం జరిగింది. లాండ్ మార్టిగేజ్ బ్యాంకువారు ఇచ్చిన లోన్స్‌కు ట్రాక్టర్స్ సరిగా సప్లయి కావటంలేదని చెప్పారు. అది ఇప్పుడు దేశంలో ఉన్న ప్రొడక్షన్ డిమాండ్‌పై ఆధారపడిఉంటుంది. మన రాష్ట్రప్రభుత్వం అగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ పెట్టి వారిద్వారా ఇతర దేశాలనుండి ఇంపోర్ట్ చేసి, కావలసిన స్పేర్స్ కూడ విల్లప్ చేసి రైతులకు అందించాలని

నిర్ణయం జరిగింది. ఈ అగ్రోఇండస్ట్రీస్ కార్పొరేషనువారు తెప్పించే ట్రాక్టర్స్‌లో నూటికి 60 వంతులు లాండ్ మార్టిగేజ్ బ్యాంకువారు ఎవరికైతె లోన్స్ ఇచ్చారో, వారికే ఇవ్వవలసినది అని కూడ నిర్ణయం జరిగింది. ఎంతవరకు వీలైతే అంతవరకు డ్యూ ట్రాక్టర్స్ సప్లయిచేయటానికి యీ ప్రభుత్వం కృషి చేస్తున్నది. మనం పెట్టిన ప్రాసెసింగ్ యూనిట్స్ అన్ని సరిగా పనిచేయటం లేదని అన్నారు. ప్రాసెసింగ్ యూనిట్స్ ఏ ప్రాంతములో ఉన్నవో, ఆ వివరాలు సభ్యులకు ఇవ్వటం జరిగింది. వీటికి ఒక ఇబ్బంది వస్తున్నది. వ్యాపారం చేయటానికి కావలసిన డబ్బు దొరకడంలేదు. గత సంవత్సరం స్టేట్ బ్యాంకు వారితో, ఇతరులతో నెగోషియేట్ చేసి కొంతడబ్బు ఇప్పించాముగాని అది చాలటంలేదు. ఇవి బాగా పనిచేయాలంటే, ఇంకా డబ్బుమనం సేకరించవలసిన అవసరం ఉంది. కేంద్రసహకార బ్యాంకులు బాగా పటిష్టంగా ఉంటే ఇవి ఉపయోగపడేవి. అక్కడక్కడ రెండుబిల్లాలలో మాత్రం ఉపయోగపడినవి. కాని, మిగతా అన్నిచోట్ల ఉపయోగపడటంలేదు కేంద్ర సహకారబ్యాంకుల వారు బాగానే సహాయం చేసినారు. స్టేటుబ్యాంకువారు సహాయం చేసినారు. ఇంకా డబ్బుకావలసిన అవసరం ఉన్నది. వారికి వ్యాపారం చేయటానికి కావలసిన పరతులు కలుగజేస్తే ఉపయోగపడుతుందని ఆశిస్తున్నాను. క్రెడిట్ లింకింగ్ పద్ధతిని మనం ప్రవేశపెట్టాముకాని, అనుకొన్నంత ఎఫెక్టివ్‌గా జరగడం లేదు. ఈ ప్రాసెసింగ్ యూనిట్స్ బాగాపనిచేస్తేతప్ప, చాలా బలీయమైతే తప్ప అదిపనిచేయదు. ఈనాడుకొన్ని ఉన్నవిగాని, అవిచాలవు. మన మార్కెటింగ్ పద్ధతి చాలా డెవలప్ కావలసివ అవసరం ఉంది. ఐదారు సంవత్సరాలుగా యీ వ్యాపారసంస్థలు ధాన్యానికి సంబంధించిన వ్యాపారం చేస్తున్నా అనుకొన్నంత చేయటంలేదు. ఇంకా పెద్దఎత్తున పోవలసింది. దానికి ధనాభావం వల్ల కొంతలోపంవున్నది. గత రెండు సంవత్సరాలుగా స్టేట్ బ్యాంకువారు బాగానే సహాయం చేస్తున్నారు. వారిసహాయంతో యీ ప్రాసెసింగ్ యూనిట్స్ అన్నింటిని బాగా డెవలప్ చేసుకోవలసిన అవసరంఉంది. ఆముదాల వలస సుగర్ ఫ్యాక్టరీ గురించి పదేపదే చెప్పారు. ఆముదాలవలస సుగర్ ఫ్యాక్టరీకి 2, 3, సంవత్సరాలక్రితం నష్టం వచ్చినమాట వాస్తవమే. గతరెండు సంవత్సరాలుగా బాగానే లాభంవచ్చింది. ఈ సంవత్సరం చాలా చక్కగా పనిచేశారు. అక్కడ పనిచేసిన ఆఫీసర్స్‌కు నేను అభినందనలు తెలుపుతున్నాను. ఎవరుఎన్నికైనారు అంటే—ప్రభుత్వం ఆ ఎన్నికలలో జోక్యం కల్గించుకొనే పద్ధతి లేదు. ఎవరు మెజారటీలో ఉంటే వారు ఎన్నిక అవుతారు. అందులో ఒక మేనేజింగ్ డైరక్టర్ ఉండాలని ప్రభుత్వ ఉద్దేశ్యము. దానికిగానుబైలాస్ అమెండ్ చేసి మేనేజింగు డైరక్టరును ఎపాయింటు చేయటానికి అవకాశం కలిగించమని చెపితె జనరలుబాడివారు దానిని రిజక్టుచేశారు. రిజిస్ట్రారుగారు మళ్ళి వారికి ఆదేశాలుఇచ్చారు. మళ్ళి జనరలుబాడి మీటింగుపిల్చి మేనేజింగు డైరక్టరును ఎపాయింటు చేయటానికి బైలోసును అమెండు చేయవలసిందని చెప్పారు. వారు అటువంటిది చేయకపోతె రిజిస్ట్రారుగారు చేయటానికి వారికి అధికారం ఉన్నది. తప్పకుండా వారుచేస్తారు. మేనేజింగు డైరక్టరును ఎపాయింటు

చేయటానికి వీలవుతుంది. సి. హెచ్. రాజేశ్వరరావుగారికి సహకార సంఘాల గురించి ఉన్న ఆతురత ఉద్దేశ్యం నాకు తెలుసు. వాటిని సక్రమంగా పని చేయించాలనే ఆతురతతో చెప్పారు. టాకాకరీంనగర్ విషయంకూడచెప్పారు. నేను మూడుసంవత్సరాలక్రితం చూసినపుడు నేను అదిఎంతో బ్రహ్మాండంగా పనిచేస్తుంది అనేఉద్దేశ్యంతో ఉండినాను. కానితర్వాతచూస్తే—చాలా పొరపాట్లు జరిగాయి. కలెక్టరుగారు చర్యలు తీసుకున్నారు. దానిపైన ప్రాసిక్యూషన్‌కూడ చేస్తున్నారు. ఎంక్వయిరీ అయింది. పోలీసువారికి అప్పగించటం జరిగింది. బహుశా ప్రాసిక్యూషనుకూడ పైలుచేసిఉంటారు. సిరిసిల్లావిషయం ఎంక్వయిరీ చేయిస్తున్నాము: అని రిజిస్ట్రారుగారుచెప్పారు. నిమ్మల రాములుగారు రైతులకు సకాలంలో అప్పులు ఇవ్వటంలేదు అన్నారు అది వాస్తవమే. రైటుపైములో అక్కడక్కడ ఇవ్వటానికి వీల్లేకుండా పోతున్నది. దానికి ఏ విధానం బాగుంటుంది అన్నది ఆలోచిస్తున్నాము. గీత పనివారినిగురించి చెప్పారు. వారికి సొసైటిలు ఉన్నవి. వారు చెప్పిన విషయాలు ఎక్సయిజు మినిస్టరుగారికి సంబంధించినవి. అవి ఆ డిపార్టుమెంటు వారికి పంపిస్తాను. ట్రిప్టు డిపాటుగురించి శేషావతారంగారు చెప్పారు. అది తప్పదు. మన సొసైటిలు బలహీనంగా ఉన్నప్పుడు వాటిని బలంగా చేసుకొనటానికి వీదవారికి నిల్వపెట్టుకొనటానికి ఈ 5 పర్సెంటు 3 పర్సెంటు 2 పర్సెంటు చేస్తున్నాము. ఇది ఇంకా కొన్నాళ్ళు సాగించాలని మాఉద్దేశ్యము. ఎరువుల విషయంలో ఇబ్బందులు లేవు. అన్నిసొసైటిలలో—అన్ని మార్కెటింగు సొసైటిలలో కావలసినంత ఎరువులు ఉన్నవి. ఇతరప్రాంతాకూడ ఎరువులు లభ్యం అవుతున్నది. ఈ ఎరువులు అవసరంఉన్న ప్రాంతాలకు పంపకుండా కొంత మార్కుటింగు సొసైటిలో స్టాకు నిలబడిపోయినందువల్ల మార్కెటింగు సొసైటిలు ఇబ్బంది పడుతున్నవి. వెస్టుగోదావరిజిల్లాలో యూరియా వాడరు. అక్కడకు యూరియా ఎంతో పంపించారు. ఈవిధంగా జరిగింది. 15 కోట్ల రూపాయల సరుకు కోఆపరేటివు సొసైటిలలో ఉంది. దానిని ఏవిధంగా అమ్మాలనేది ఆలోచిస్తున్నాము. ఏప్రాంతానికి అవసరంఉన్న ఎరువులు ఆప్రాంతానికి పంపిస్తే ఈ ఇబ్బందివచ్చేదికాదు. మనకు అమోనియావాస్ఫేటు విపరీతంగా పంపించారు. అది మంచి ఎరువేకాని మనరైతులలో ఆదిపాపులర్ కానందువల్ల చాలాస్టాక్సు ఉన్నవి. ఈమధ్యనే ఇతరరాష్ట్రాలకుకూడ ఇది పంపిస్తున్నాము. కాబట్టి రైతులకు ఎరువులకొరతలేదు. మార్కెటింగు సొసైటిలో విరివిగా దొరుకుతున్నవి. ఇతరచోట్లకూడ విరివిగా దొరుకుతున్నవి.

శ్రీ ఎస్. రాములు:—మా శ్రీకాకుళంజిల్లాలో కావలసిన ఎరువులు లేవు.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి:—మీరుచెప్పిన పాయింటు రిజిస్ట్రారుగారిని అడిగాను. అవిధంగా జరగటానికి వీలులేదు. షెడ్యూలులో సైక్లోనుకుఇచ్చిన షోన్సుగురించి చెప్పారు. రమణయ్యగారు కోనసీమ మాస్టరుప్లానుగురించి

అల్కాసొసైటిస్ అవన్నీ పెట్టాలిఅన్నారు. అందులోఉన్నలోపాలుగురించి వారు పదే పదే ప్రభుత్వదృష్టికి తెస్తున్నారు. చాలామటుకు ఆలోపాలు ఎగ్గించటానికి మేము ప్రయత్నంచేస్తున్నాము. సాధ్యమైనంతవరకు 10 సంవత్సరములు ఇస్తున్నాము. ఎక్కడైనా పాతఫీల్డులేబరు కోఆపరేటివు సొసైటిలకు ఒకసంవత్సరం ఇస్తున్నాముకాని, సాధ్యమైనంతవరకు 10 సంవత్సరములు ఇవ్వాలనే ప్రభుత్వనిర్ణయము. అదేవిధముగా చేస్తునట్లు నాకు ఇన్ఫర్మేషనుఉంది.

(శ్రీ) బి. వి. రమణయ్య:—నేమచెప్పినది సొసైటిలు ఇరెగ్యులరుగా కాన్స్టిట్యూటు చేసినవాటిమీద గవర్నమెంటు సైనలుగా డిసిషన్ తీసుకోనందు వల్ల—బహుశా ఆ 10 సొసైటిలకు ఒక్కొక్క సంవత్సరం ఇచ్చినట్లుఉన్నారు. ఇంకా 74 సొసైటిలు మిగిలివున్నవి. వీటన్నింటికికలిపి మొత్తం సక్రమంగా చేయాలని కోరుతున్నాను.

(శ్రీ) కె. విజయభాస్కరరెడ్డి:—మేము అదే లైన్‌లో చేయాలని అనుకొంటున్నాము. సాధ్యమైనంతవరకు మీరు 10 సం.లకు ఇస్తున్నాము. మునుస్వామిగారు సూపర్ బజారులు హైపెయిడ్‌వారికే ఉన్నవి ఉన్నారు. అది వాస్తవంకాదు. సూపర్ బజారులో కన్‌జూమర్‌గుడ్సుయే ఎక్కువ ఉన్నవి. కన్‌జూమర్సుసొసైటీలుపెట్టి గ్రామాలలో ఉన్నవారికికూడ సప్లయి చేయాలి అన్నారు. అక్కడక్కడ ఎంప్లాయీస్ సొసైటీస్ ఉన్నవి. డిస్ట్రిక్టు కనుబూ మన్సుసొసైటీస్ ఉన్నవి. కొన్నిజిల్లాలలో ఎంప్లాయీస్ కో-ఆపరేటివ్ సొసైటీస్ ఇతర ప్రాంతంలో ఉన్నవారికి కూడ అందజేస్తున్నారు.మీ జిల్లాలో ఎంప్లాయీస్ కో-ఆపరేటివ్ సొసైటీస్ ఉంటాయి. వారు బాగా చక్కగా పని చేసి ఇతర ప్రాంతాలలో సప్లయి చేస్తామంటే ఏమీ ఇబ్బంది ఉండదు. ఈ ఎంప్లాయీస్ కన్‌జూమర్ సొసైటీస్‌కు ప్రభుత్వం బాగా సహకారం ఇచ్చింది. ఒకటి రెండు పెద్ద సొసైటీలు దెబ్బతినటంవల్ల, ఇతర సొసైటీస్‌ను జాగ్రత్తగా పోమ్మనికూడ చెబుతున్నాము. మహానుభావులు ఎర్రనేలలో పొగాకు పండించటానికి ప్రత్యేకమైన పథకం, కర్నూలు నెల్లూరుజిల్లాలలో ప్రవేశపెట్టారని, అక్కడ సరిగా అప్పులు ఇవ్వటంలేదని అంటున్నారు. ఎగ్రికల్చర్ డిపార్టుమెంటుకు, లాండు మార్టిగేజ్ బ్యాంక్‌కు అనేది ఏమీ లేదండి. ఇక్కడ మార్టిగేజ్ బ్యాంకువారే నిర్వహిస్తారు. అటువంటిది ఏమీ జరగదు. వాకు తెలిసినంతవరకు సక్రమంగా జరుగుతున్నది. ఫలానాచోట్ల ఇవ్వలేదని స్పెసిఫిక్ ఇన్‌స్టెన్సెస్ తెలిపితే నేను సవరించటానికి ప్రయత్నం చేస్తాను.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య:—టొబాకో ఎక్స్‌టెన్షన్ చేస్తున్నది. నాకు తెలిసినంతవరకు ఆ అప్పులన్నీ సెంట్రల్ గవర్నమెంటు యిస్తున్నది.

(శ్రీ) కె. విజయభాస్కరరెడ్డి;—సెంట్రల్ గవర్నమెంటు ఆధ్వర్యంలో మన రాష్ట్ర ప్రభుత్వం ఎల్.ఎమ్.బి.వారు చేస్తున్నాము. ఎఱ్ఱనేలలో పొగాకు పండించడానికి మార్కాపూర్ తాలూకాలో, దర్శి పొదిలి ఆ ఏరియాలో

చేస్తున్నాము. సక్సెస్‌ఫుల్‌గా అయింది. దానివల్లనే వారు చెప్పిన యిబ్బందులు ఏమీ లేవు. వెంకటేశంగారు చెప్పినయిబ్బంది ఒకటిఉన్నది ఒక సొసైటిలో ఎవరైనా ఒకరు డిఫాల్ట్ అయితే ఆ సొసైటివారు అప్పును తీసుకోడానికి వీలు లేని పరిస్థితి యున్నది. ఓవర్ డ్యూ కవర్ లేకనే ఈ పరిస్థితిలో ఉన్నాయి. దానికి ట్రిప్టు డిపాజిట్, మేరువు వసూలు చేసుకొని కొంత వారు స్వంత రిసోర్సెస్ ఉంచే యిటువంటి యిబ్బందులు లేకుండా పోతాయి. ఈ యిబ్బంది ఉన్నమాట వాస్తవమే అందుకనే మేము సభ్యులందరికి పదేపదే మనవి చేసుకుంటున్నాము. పకాలంలో తీసుకొనే విధానము, సకాలంలో వెనక్కు తిరిగి యిచ్చే విధానం అలవాటు చేయాలి. ఎవరో ఒకరు యివ్వనందువల్ల. సొసైటి నష్టపడడం కాదు. సభ్యులందరు సకాలంలో యిచ్చే విధంగా ఆ సొసైటి పాలకవర్గం, సభ్యులు సహకరించాలని నేను వారిని కోరుతున్నాను Unless the credit soceties build up their resources, ఈ యిబ్బంది పోవడానికి వీలులేదు. అంజనరెడ్డిగారు భూమి విలువను గురించి క్రింది కాలువ లెవల్ కమిటీనే రికమెండ్ చేసిన వానిని ఒప్పుకోవాలని అంటున్నారు. సాధ్యమైనంతవరకు ప్రభుత్వ పాలసీ కూడ అదే. అదే విధంగా ఒప్పుకుంటున్నాము. పరాంకుశంగారు చెప్పిన విషయాలన్నిటికీ నేను ముందే చెప్పాను. అక్కడో యిక్కడో లోపాలు ఉన్నా వాటిని సవరించడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నది. ఏమైనా చిన్నవారికి సహాయం చేయడానికి సహకార సంస్థలు తప్ప వేరే మార్గం లేదు. ఈ సహకార సంస్థలు బాగా పని చేయడానికి సహకార సంస్థలలో ఉండే సభ్యులు శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను. పాలకవర్గం ఎన్నుకొన్న తరువాత బొరపాట్లు జరుగుతూ ఉంటే వారు చూస్తూ ఉండడం మంచిది కాదు. సహకార సంస్థలు ఏర్పాటు చేయడం, వారి మేలు కొరకు అని చేసినప్పుడు వారు తగు శ్రద్ధ తీసుకొని ఆ సంస్థలను సక్రమంగా నడిపే పాలకవర్గాలను ఎన్నుకుంటూ సక్రమంగా నడుపుకోవాలని కోరుతూ ఈ డిమాండు పాస్ చేయవలసిందని కోరుతున్నాను.

శ్రీ కె. ప్రభాకరరావు:—లాండ్ లెస్ పూర్ అంటే డిఫిసిషన్, మినిమమ్ రెండున్నర ఎకరాల వెట్ లాండు అని రెవిన్యూ డిపార్టుమెంటు వారు ఎప్పుడో 1956 లో యిచ్చినటువంటి జి. ఓ. యున్నది. ఆ విధంగానే కోఆపరేటివ్ వారు ఇంటర్ ప్రింట్ చేయడం మంచిదని, అవసరం అయితే సెంట్రల్ గవర్నమెంటుకు రిప్రజంట్ చేసి మనకు స్పెషల్ ఎగ్జంప్షన్ యిచ్చే లాగా చూడాలని కోరుతున్నాను.

శ్రీ కె. విజయ భాస్కరరెడ్డి:—అది ఆలస్యం చేయడానికి వీలులేదు.

శ్రీ డి. వెంకటేశం:—ఈ ప్రొసీజర్‌లో జాయింట్ పట్టాదారులు పడే బాధలు చూస్తూ ఉంటే చాల యిబ్బందిగా యున్నది. జాయింటు పట్టాదారుల విషయంలో, Unless other person gives the consent, no loan will be granted by Land Mortgage Bank. ఈ డిఫికల్టీస్‌ను వారు ప్రత్యేకంగా గమనించాలని కోరుతున్నాను. మైసూర్ స్టేట్‌లో ఎ. ఆర్. పి. స్కీము వెన

రేట్‌గా ఖాళరైజ్ చేయడం లేదని వారు అన్నారు. ఆ ఇన్‌ఫర్మేషన్ సరైనది కాదు. వారు ప్రత్యేకంగా దానిని గమనించాలని కోరుతున్నాను.

The val ation by the L. B. Ps. is very less when compared to the A. R. C. ఒక రైతు ర్. 6 తీసారులు తీసుకుంటే కూడ వాని డబ్బు సొసైటి దగ్గర ఉండి పోతున్నది. ఆ డబ్బు ఎప్పుడు వానికి యిస్తారు? వాని దగ్గర వడ్డీ వసూలు చేస్తున్నారు గాని ఆ రైతుకు వడ్డీతో యివ్వడం లేదు.

(శ్రీ జి. శివ య్య :—లాండ్ మార్ట్‌గేజ్ బ్యాంక్సులో ఎవ్వడెప్పుడు ఎంతెంత డబ్బు యిస్తారు, ఎంతెంత డిస్‌పర్స్ చేస్తారు అనే ఇన్‌ఫర్మేషన్ తెలియడం లేదు. అసలు ఎమ్ ఏల్. ఏస్. ప్రభుత్వ దృష్టిలో లేనట్లుగా యున్నది. Why don't they supply this information to us once in two or four months so that we can repres nt the matter. They are trying to ignore us. Let them not do that.

(శ్రీ సి. వి. కె. రావు :—కాకినాడ కోఆపరేటివ్ డిపార్టుమెంటును ఆడిట్ చేయడానికి ఒక ఆఫీసరును నియమించివప్పుడు ఆ ఆడిటర్ అందులో ఉన్న లోపాలన్నీ పూర్తిగా బహిరగం చేస్తున్నాడనే ఉద్దేశ్యంతో ఆయనను చంపివేశారు. ఇప్పటివరకు కూడ ప్రభుత్వం కనబడడం లేదు, అంటున్నది. దానిని గురించి తమరు కూడ రిపోర్ట్ యిక్కడ పెట్టమన్నారు. ఈ విషయమై ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంటుందో తెలుసుకోవాలి. కోఆపరేటివ్ డిపార్టుమెంటులో ఉన్న లోపాలను చూచే వారికి ఏ గతి పడుతుందో యిది ఒక మచ్చుతునకవంటిది కాకినాడలో టాక్సి డ్రైవర్స్ కోఆపరేటివ్ సొసైటి ఏర్పాటుచేసి చాల గోల్‌మాల్ చేసి దివాళా పరిస్థితిలో చేసి పెద్ద పెద్ద వాళ్లు ఇన్‌వాల్వ్ అయి ఉన్నారు దాని మీద యిక్కడ ప్రస్తావన లేవదీసినప్పటికి కూడ మంత్రిగారు దానికి సమాధానం చెప్పలేదు

(శ్రీ సి. హెచ్ రాజేశ్వరరావు :—హోండ్‌లూమ్ సెంట్రల్ కోఆపరేటివ్ సొసైటి గురించి ఇంపోర్టెడ్ కెమికల్ 76 వేల రూపాయలు బ్లాక్ మార్కెట్ చేశారనే విషయం నేను మనవి చేశాను; అరవింద్ అనే కంపెనికి. గత సంవత్సరమే మంత్రిగారు జవాబు కూడ యిచ్చారు. దానిని గురించి ఏమి యాక్షన్ తీసుకొన్నారు? ఆ మేనేజింగ్ కమిటిని యింతవరకు 20 సార్లు డైరక్టరుగారు ఎక్స్‌టెండ్ చేస్తూపోతున్నారు. ఇది పైవైటీ సంస్థగా తయారైందా? కోఆపరేటివా? దానిని గురించి ప్రభుత్వం ఎంక్వయిరీ చేసి తతుమే చర్య తీసుకుంటారా?

(శ్రీ కె. రామనాధం :—కోఆపరేటివ్ సొసైటిలో మెంబర్స్‌ను కంపల్సరీగా చేర్చుకోవాలని యాక్ట్ ప్రకారం రూల్ ఉన్నప్పటికి, వాళ్లు ఆ అప్లికేషన్ పెట్టిన తరువాత 60 రోజుల వరకు ఊరుకుంటే ఆటోమేటిక్‌గా మెంబర్స్ అవుతారనే ప్రొవిజన్ ఉన్నప్పటికి, ఎవరైనా ఆ సొసైటికి అప్లికేషన్స్ పంపినప్పుడు వాళ్లు తీసుకోకుండా రిజక్ట్ చేయడం వాటిని రిజిష్టర్ చేసుకోకుండా, ఆ రూపేణ వాళ్లు మెంబరులు కాకుండా ఫోవడం జరుగుతూ యున్నది. కనుక

డిప్యూటి రిజిస్ట్రార్‌కో, అసిస్టెంట్ రిజిస్ట్రార్‌కో అప్లికేషన్ వచ్చిన వెంటనే వాళ్ళు ఆటోమేటిక్‌గా మెంబరులు అవుతారనే ప్రొవిజన్ వంటిది ప్రభుత్వం ఆలోచిస్తే బాగా ఉంటుంది.

శ్రీ ఆర్. మహానంద :—ఎన్ని నేలలో ధాన్యాలు ఏమి యిబ్బంది లేదని చెపుతున్నారు మంత్రిగారు. మా తాలూకాలో అలాంటి యిబ్బందే లేదు. అగ్రికల్చర్ డిపార్టుమెంటు సిఫారస్ చేస్తేనే గాని సెంట్రల్ బ్యాంక్ లోన్ చేయడం లేదు. అక్కడ సెంట్రల్ బ్యాంక్‌కు డబ్బు వచ్చేలోపల పిల్లల సిఫారసులు పోవడం లేదు. అందువల్ల పిల్లలకి సబ్సిడీ రాకుండా పోతున్నది. అది కోఆపరేటివ్ డిపార్టుమెంటు మీదనే ఉంచేటటువంటి ఏర్పాటు చేస్తే మంచిది.

శ్రీ కె. మునుస్వామి :—లేబర్ కాంట్రాక్ట్ సొసైటీలు పునర్వ్యవస్థీకరించి యిలాంటివి ప్రతి తాలూకాలో ఏర్పాటుచేసి అక్కడ ఉన్నటువంటి స్థానిక కాంట్రాక్ట్ వర్కర్స్ వారికి యిస్తే ఆలోచన చేస్తారా?

శ్రీ ఎన్. రాములు:—శ్రీకాకుళం బిల్లాలో సెంట్రల్ బ్యాంకు ప్రెసిడెంటుగారు బ్యాంకు నిధులు దుర్వినియోగం చేశారని శ్రీకాకుళం జిల్లా పరిషత్ చైర్మన్, తదితరులు ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు. దానిపైన స్పెషల్ రిపోర్టు కాల్‌ఫర్ చేశామని చెప్పారు. అది డ్రాప్ చేశారా, ఏమి చేశారో తెలియజేస్తారా?

శ్రీ మహమ్మద్ రజబలి:— దుర్బలంగా ఉన్న సహకార బ్యాంకులని మూడు నాలుగు బ్యాంకులను చెప్పారు. వాస్తవంగా వర్షాభావానికి గురియై నటువంటి ప్రాంతాలలో రైతాంగానికి సకాలానికి అప్పులు చెల్లించలేనటువంటి కాటగిరి ఒకటి ఉండగా కిస్తు వగైరాలు చెల్లించే సందర్భాలలో ఎగా బిల్లాకు వచ్చినప్పుడు అన్నిటిలో ప్రొగ్రెసివ్‌గా ఉన్నదని, తీరా బ్యాంకులు చూస్తే దుర్బలంగా ఉన్నవనే ఉద్దేశ్యంతో ఖమ్మాన్ని ఈ కాటగిరీలో చేర్చడం, దీని భావం— అసలు అడిట్ జరపకుండా ఉండడం అనేది ఒకటి, రెండవది తమ అనుయాయులకు యిచ్చి వారిదగ్గర నుంచి డబ్బులు వసూలుచేయలేక ప్రొగ్రెసివుగా 18 సంవత్సరాల నుంచి ప్రతిపక్షాల చేతులలో ఉన్నటువంటి సెంట్రల్ బ్యాంకును తీసుకొని యివ్వాళ దుర్బలంగా ఉన్న సహకార సంఘాలలో ఖమ్మం జిల్లా కేంద్ర సహకార సంఘాన్ని చేర్చి యింకో 10 లక్షల రూపాయలు యిట్లాంటి దుర్బలంగా ఉన్నటువంటివారికి యిచ్చారు అంటే వాస్తవముగా డ్రాట్ కండిషన్సుకు గురియైనటువంటి వరంగల్‌లో కొంత ప్రాంతంగాని, భువనగిరిగాని, నల్లగొండగాని యిలాంటివాటిని చేర్చడంలో అర్థం ఉన్నది. కాని ఖమ్మంను చేర్చడం, అందులో కొంత భాగాన్ని ఖమ్మానికి చెల్లించే ఏర్పాటు ఎందుకు చేస్తున్నారు, ఈ విషయాన్ని ఎందుకు చెప్పరు?

(శ్రీ జి. వెంకటరెడ్డి:— అధ్యక్షా! రిసెంట్‌గా మద్రాసు స్టేట్‌లో, వారు నియమించిన సంతానం కమిటీవారు తమ రిపోర్టు సబ్మిట్ చేశారు. ఈ మిసప్రొప్రియేషన్ ఎక్కువగా కనబడుతున్నది కాబట్టి వీరికి వన్ యియర్ యింప్రిజన్‌మెంట్, అయిదువేల రూపాయల ఫైన్ చేయడానికి అవకాశం వున్నది అని వారు రికమెండ్ చేశారు. మన గవర్నమెంటు వద్ద కూడా అటువంటి ప్రపోజల్ ఏమైనా వున్నదా?

(శ్రీ కె. విజయభాస్కరరెడ్డి:— అధ్యక్షా! ప్రభాకరరావుగారు లాండ్ లెస్ పూర్ లాండ్ డెఫినిషన్‌లో రెండున్నర ఎకరాలు వున్నవారిని కూడా చేర్చాలన్నారు. ఆ విషయం చాలాసార్లు ఆలోచించాముగాని, అది చేయడం వీలుకాదు. లాండ్ లేనివారు ఎంతోమంది వున్నప్పుడు కొంత వున్నవారిని చేర్చాలనడం సాధ్యం కాదు.

తరువాత ఫ్రూట్ గ్రోవర్స్ సొసైటీ ఒకటి అమలాపురం ఏరియాలో స్పాన్సర్ చేశారని, దానిని రిజిష్టరు చేయించమన్నారు. వారు గనుక ఆకండిషన్సు ప్రకారంగా షేర్ ధనాన్ని వసూలుచేస్తే వెంటనే రిజిష్టర్ చేయడానికి రిజిష్ట్రార్‌గారికి పుత్తర్వులు యివ్వడం జరుగుతుంది. తరువాత మెంబర్‌షిప్— అడ్మిషను విషయమున్నది. 64 లో చేసిన చట్టంలో అందరికీ సభ్యత్వం యివ్వాలని చెప్పాము. దానితరువాత కూడా కొన్ని యిబ్బందులు వస్తున్నాయి.

(శ్రీ కె. రామనాధం:— అప్లికేషన్స్ తీసుకోవడములేదు, రిజెక్టు చేస్తున్నారు.

(శ్రీ కె. విజయభాస్కరరెడ్డి:— వారు అవిధంగా చేయడానికి వీల్లేదు. అథారిటీస్‌కు స్ట్రిక్టుగా యిన్‌స్ట్రక్షన్సు యివ్వడము జరుగుతున్నది. స్ట్రిక్టు సూపర్‌విజన్ వుంచబడుతుందని మనవిజేస్తున్నాను.

తరువాత హోండ్‌లూం సెంటర్సు విషయమున్నది. అరవింద సొసైటీకి మందులు అమ్మిన విషయం చెప్పారు. ఆ వివరాలు నాకు సరిగా తెలియవు. తరువాత ఆ ఆన్‌ఫర్ మేషను సభ్యులకు యివ్వడానికి వీలవుతుంది.

వీకర్ బ్యాంక్స్ అంటే అది కలెక్షవ్స్‌ను బట్టి నిర్ణయించడం జరుగుతుంది. రిజర్వుబ్యాంకు నుండి డ్రా చేయలేకపోతున్న సందర్భంలో, రైతులకు యిబ్బంది కలుగకుండా వుండే నిమిత్తం కొద్దిగా సపోర్టు యిస్తున్నాం. అంతకంటే మరేమీ లేదని మనవిజేస్తున్నాను. రెడ్ సాయిల్‌లో టొబాకో వండించే విషయంలో వారు ఆడిగితే వారికి యివ్వమంటున్నారు. ఇది ఎక్స్‌పెరిమెంటల్ స్టేజ్‌లో దీనిని కొద్దిగా మన రాష్ట్రంలో ప్రవేశపెట్టాము, కేంద్రప్రభుత్వం చెప్పినందువల్ల అగ్రికల్చర్ డిపార్టుమెంటువారు ఫలానా పొలంలో వండుతుంది అని రికమెండ్ చేయకుండా మనం యివ్వడానికి వీలువుండదు. వారి రికమెండేషన్సు ప్రకారం మనం పోవలసివుంటుంది.

[illegible]

Mr. Speaker :-The question is :

To reduce the allotment of Rs. 3,21,46,000 for Co-operation by Rs. 100

To criticise the Government for its partisan outlook in conducting enquiries and taking actions against the co-operative institutions which committed serious nature of irregularities.

To reduce the allotment of Rs 3,21,46,000 Co-operation by Rs. 100

[illegible]

The cut motions were negatived.

Mr. Speaker :-The question is :

To reduce the allotment of Rs. 3,21,46,000 for Co-operation by Rs. 100

[illegible]

The cut motion was declared negatived.

Sri Vavilala Gopalakrishnayya Pressed for division and the House divided thus:

Ayes--18, Noes--85, Neutrals -Nil

The cut motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 3,21,46,000 for Co-operation by Rs. 100

[illegible]

To reduce the allotment of Rs. 3,21,46,000 for Co-operation by Rs. 100

[illegible]

The cut motion were negatived.

Mr. Speaker :—The question is :

To reduce the allotment of Rs. 3,21,46,000 for Co-operation by Rs. 100

వ్యక్తి పేరిపై అప్పులిచ్చు పద్ధతిని ప్రవేశ పెట్టినామని చెప్పుచూనే గ్రామాల్లోని పేదల వ్యవసాయకులకి సహకార సంఘాల అప్పు సౌకర్యం కలిగించలేని ప్రభుత్వ విధానానికి నిరసనగా

The cut motion was declared negatived.

Sri Ch. Rajeswara Rao Pressed for the division and the House then divided.

Ayes—18; Noes—83; Neutrals—Nil.

The cut motion as negatived.

Mr. Speaker :—The question is :

To reduce the allotment of Rs. 3,21,46,000 for Co-operation by Rs. 100

కరువుతో బాధపడుచూన్నా కాబులీవాలాలాగా, రైతులను పీడించి పుచ్చై బోగు ఇప్పుచేసి అప్పులు వసూలు చేస్తున్న సహకారశాఖ విధానానికి నిరసనగా

To reduce the allotment of Rs. 3,21,46,000 for Co-operation by Rs. 100

For not opening sufficient field labour societies in each district.

Mr. Speaker:—The cut motions were negatived.

Mr. Speaker :—The question is :

"That the Government be granted a sum not exceeding Rs. 3,21,46,000 under Demand No. XXIII-Co-operation"

The motion was adopted.

DEMAND No. XVIII-MEDICAL-Rs. 15,70,23,400

DEMAND No. XIX PUBLIC HEALTH-Rs. 12,29,72,000

Sri Mohd. Ibrahim Ali Ansari: Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 15,70,23,400 under Demand No. XVIII-Medical; and

"That the Government be granted a sum not exceeding Rs. 12,29,72,000 under Demand No. XIX-Public Health.

Mr. Speaker:—Motions moved.

(Pause)

Mr. Speaker:—I now request the Members to move their cut motions.

Sri P. Seshavataram :—Sir, I beg to move :

To reduce the allotment of Rs. 15,70,23,100 for Medical by Rs. 100

గవర్నమెంటు ఆస్పత్రిలో మందులు లేనందున పేదవాళ్లను సరియైన వైద్య సదుపాయములు కలుగజేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 15,70,23,100 for Medical by Rs. 100

నల్లగొండ కేంద్రంలోని ఆస్పత్రిలో 6 మానాలుగా సూపరింటెండెంట్ లేక, లేడీ డాక్టరు, పిల్లలు స్పెషలిస్టు లేకున్నా చూస్తూ కూర్చున్న ప్రభుత్వ విధానానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 15,70,23,100 for Medical by Rs. 100

మూడు ప్రణాళికలు అమలు జరిసిన తర్వాత పల్లెటూళ్లలో బాలింతలకు మరణాల సరికట్టలేని ప్రభుత్వ విధానానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 15,70,23,400 for Medical by Rs. 100

స్వాతంత్రం వచ్చి 22 సంవత్సరాలగుచున్నా ఈ నాటికి సంభవిస్తున్న మరణాలలో 57 శాతం వైద్యం ముఖం చూడకుండా ఉండవలసిన స్థితిని కల్పించిన ప్రభుత్వ విధానానికి నిరసనగా.

Mr. Speaker :—Cut motions moved :

To reduce the allotment of Rs. 15,70,23,400 for Medical by Rs. 100

డాక్టర్ల ప్రయివేటు ప్రాక్టీసును నిషేధించుతూ జీతాలు పెంచి ప్రైవేటు ప్రాక్టీసును ఆరికట్టవలసిందిగా.

Mr. Speaker :—Cut motion moved.

Sri Md. Rajabali :—Sir, I beg to move :

To reduce the allotment of Rs. 15,70,23,400 for Medical by Rs. 100

ఆసుపత్రులలో పేద ప్రజలకు మందులివ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వ విధానానికి నిరసనగా.

Mr. Speaker :—Cut motion moved.

Sri K. Butchirayudu :— Sir, I beg to move :

To reduce the allotment of Rs. 15,70,23,400 for Medical Rs. 1

for not supplying the required Medicines to Government Hospitals and Primary Health Centres.

Mr. Speaker :—Cut motion moved.

Sri Teegala Satyanarayana :— Sir, I beg to move :

To reduce the allotment of Rs. 15,70,23,400 for Medical by Rs. 100

for not sanctioning adequate beds in the newly constructed General Hospital in Rajahmundry.

Mr. Speaker :—Cut motion moved.

Sri G. Sivaiah :— Sir, I beg to move :

To reduce the allotment of Rs. 15,70,23,400 for Medical by Rs. 100

ప్రభుత్వపు ఆస్పత్రులలో పేదలను చేర్చుకొనుటలో జరుగుచున్న అన్యాయము, ఒంచగొండి తనం పడకలు, మందులు ఇచ్చుటలో జరుగు అన్యాయమును గూర్చి ప్రభుత్వ విధానమును చర్చించుట.

Mr. Speaker :— Cut motion moved.

Sri K. Muniswamy :- Sir, I beg to move :

To reduce the allotment of Rs. 15,70,23,400 for Medical by Rs, 100

for having wasted money by way of giving non-practice allowance to Medical Officers by imposing ineffective ban on private practice by Government Doctors.

Mr. Speaker :— Cut motion moved.

Sri D. Venkatesham :— Sir, I beg to move :

To reduce the allotment of Rs. 15,70,28,400 for Medical by Rs. 100

రాష్ట్రములోని ప్రైమరీ హెల్త్ సెంటర్సుకు మందులకుగాను యివ్వ బడు మందుల కేటాయింపులను పెంచక ఆలస్యము చేస్తున్నందున.

Mr. Speaker :— Cut motion moved.

Sri K. Muniswamy :— Sir, I beg to move ;

To reduce the allotment of Rs. 15,70,23,400 for Medical by Rs. 100

for not supplying sufficient medicines, equipment, food for all Head Quarter Hospitals.

To reduce the allotment of Rs. 15,70,28,400 for Medical by Rs. 100

for not upgrading the Hospital of Sullurpet Nellore district and [illegible]apuri of Sathyavedu taluk in to Head Quarter Hospitals.

To reduce the allotment of Rs. 15,70,28,400 for Medical by Rs. 100

for not eradicating corruption in the department.

Mr. Speaker :— Cut motions moved.

Sri R. Mahananda :— Sir, I beg to move :

To reduce the allotment of Rs. 15,70,28,400 for Medical by Rs. 100

Government failed to create medical facilities in Samithi areas, by opening one more Primary Health Centre and also to supply medicines regularly and also to arrange maternity facilities in rural areas.

To reduce the allotment of Rs. 15,70,28,400 for Medical by Rs. 100

Government failed to open B. D. S. course in any one of the Medical Colleges in Andhra area and also enhance the Bed Strength of T. B. Hospitals.

To reduce the allotment of Rs. 15,70,23,400 for Medical by Rs. 100

Government failed to grant subsidy to all the Rural Private Medical Practioners in the villages.

Mr. Speaker :— Cut motions moved.

Sri C. Vengaiah :— Sir, I beg to move :

To reduce the allotment of Rs. 15,70,28,400 for Medical by Rs. 100

for not opening hospitals in Bestavarapet and Gajjalakonda Kurnool district and for not appointing a Lady Doctor in Cumbum Government Dispensary.

Mr. Speaker :— Cut motion moved.

Sri K. Butchayya :— Sir, I beg to move :

To reduce the allotment of Rs. 15,70,23,400 for Medical by Rs. 100

గుంటూరు జిల్లా చిలకలూరిపేటలోవున్న లోకల్ ఫండు ఆసుపత్రిని ప్రభుత్వ ఆసుపత్రిగా మార్చి, పడకల సంఖ్య పెంచి, ఒక లేడి డాక్టరును నియమించుటలో ప్రభుత్వం పక్షపాతంతో వ్యవహరిస్తున్నందుకు ప్రభుత్వమును విమర్శించుటకుగాను.

Mr. Speaker :— Cut motion moved.

Sri C. V. K. Rao :— Sir, I beg to move :

To reduce the allotment of Rs. 15,70,23,400 for Medical by Rs. 100

To criticise the Government in its negligence to patients belonging to poor community.

To reduce the allotment of Rs. 15,70,28,400 for Medical by Rs. 100

To criticise the Government for not providing [illegible] to all M. B. B. S. Colleges and not providing [illegible] Graduate studies.

To reduce the allotment of Rs. 15,70,28,400 for Medical by Rs. 100.

to crititicise the Government in not granting enough staff to Kakinada Government General Hospital.

To reduce the allotment of Rs. 15,70,28,400 for Medical by Rs. 100

to criticise the Government in spending enarmous sums for amily planning ins ead of being economical in this.

To reduce the allotment of Rs. 15,70,23,400 for Medical by Rs. 100.

to critise the Government in not taking Rangaraya Medical College Kakinada now being managed by outside vested interests.

To reduce the allotment of Rs. 15,70,23,100 for Medical by Rs. 100

to criticise the Government in permitting Rangaraya Medical College in collecting abnormal fees from the students parents for admission.

To reduce the allotment of Rs. 15,70,23,400 for Medical by Rs. 100.

To criticise the Government for its failure to improve the conditions in the Hospitals in the State.

To reduce the allotment of Rs. 15,70,23,400 for Medical by Rs. 100.

To criticise the Government for not providing enough medicines in the Hospitals.

Mr. Speaker:—Cut motions moved.

Demand No. XIX-Public Health – Rs. 12,59,72,000

Sri P. Seshavataram:—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 12,29,72,000 for Public Health by Rs. 100.

రాష్ట్రములో అంటువ్యాధులు నిరోధించుట చేయుటలో విఫలమైనందుకు నిరసనగా.

Mr. Speaker:—Cut motion moved.

Sri K. Muniswamy:—I beg to move:

To reduce the allotment of Rs. 12,29,72,000 for Public Health by Rs. 100.

For having posted Malaria Sureillance Inspectors as Lab. Technicians without giving pay protection.

To reduce the allotment of Rs. 12,29,72,000 for Public Health by Rs. 100.

Having kept the same officer for 14 years in Malaria Dept. in Srikakulam even though he said to have represented that he has lost interest and control due to long association with the staff.

To reduce the allotment of Rs. 12,29,72,000 for Public Health Rs. 100

For having failed to supply tyres and tubes for an essential department like the Medical and Healh due to which 60% of

the Vehicles are said to be off the road and the turnover of work came down to 40% leading to failure to control communicable diseases in time causing misery and death to people.

To reduce the allotment of Rs. 12,29,72,000 for Public Health by Rs. 100

For having imposed unrealistic petrol sealing on public health vehicles as a result of which proper and timely remidial measures could not be taken leading to loss of money spent on the eradication programmes, suffering to the people through these diseases, discredit to our country in the eyes of aid giving countries and reversal of the eradication programmes to pre-programme stage.

To reduce the allotment of Rs 12,29,72,000 for Public Health by Rs. 100

For the neglect of Public Health (Preventive Side) in Medical and Health Department after the integration of Medical and Health Departments.

To reduce the allotment of Rs. 12,29,72,000 for Public Health by Rs. 100

For having failed to eradicate Malaria and Small-Pox due to unrealistic austerity measures and thereby putting the people and the Government to loss.

To reduce the allotment of Rs. 12,29,72,000 for Public Health by Rs. 100

For the neglect of public health (Preventive side) in Medical and Health Department after the integration of Medical and Health Departments.

To reduce the allotment of Rs. 12,29,72,000 for Public Health by Rs. 100

For having given scope for going to court for the anomuly created in status of Civil Asst. Surgeons and senior Entomologists through G. O. Ms. No. 173/Fin (P. C. Dated: 13-8-1969.

To reduce the allotment of Rs. 12,29,72,000 for Public Health by Rs. 100

For having continued Non-Gazatted Unit Officers to some of the N. M. E. P. Units.

To reduce the allotment of Rs. 12,29,72,000 for Public Health by Rs. 100

Failure to sanction E T. A. to Basic Health Workers in N. M. E. P even though they are entitled for it as per G. O Ms. No. 1122 Health Dated: 28-4-1970 in view of the fortnightly surveillence now imposed on them.

To reduce the allotment of Rs. 12,29,72,000 for Public Health by Rs. 100

For having continued Non-Gazetted Unit Officers to some of the N. M. E. P. Units.

To reduce the allotment of Rs. 12,29,72,000 for Public Health by Rs. 100

For failure to remove the anomaly in the Pay Scales of Entomological Assistants in N. M. E. P. even though 4 years elapsed since the Government promised to Sri Tenneti Viswanatham in response to a Call Attention Motion, to remove the anomaly.

To reduce the allotment of Rs. 12,29,72,000 for Public Health by Rs. 100

For having created an anmaly in the position of Civil Assistant Surgeons and the Senior Entomologists by virtue of giving different starts in scale of Rs. 400 and Rs 250 through G. O. Ms. No: 173/Fin (P. C.) Dated: 13-6-1969, whereas the starting scale used to be the same i. e. 325.

To reduce the allotment of Rs. 12,29,72,000 or Public Health by Rs. 100

for failure to traceout Jeep A. P. V. 1172 belonging to Medical and Health Department missing since 1962.

To reduce the allotment of Rs. 12,29,72,000 for Public Health by Rs. 100

To criticise the Government for having ignored the applications of Lab. Technicians and Microscopists for sanitary Inspectors course and thus shown discrimination.

To reduce the allotment of Rs. 12,29,72,000 for Public Health by Rs. 100

for having given scope for going to court for the anomaly created in status of Civil Asst., Surgeons and Senior Entomologists through G O. Ms. No. 173/Fin. (P. C.) Dated 13-6-1969.

To reduce the allotment of Rs. 12,29,72,000 for Public Health by Rs. 100

having kept the same officer for 14 years in Malaria department in Srikakulam even though he has said to have represented that he has lost interests and control due to long association with the staff.

To reduce the allotment of Rs. 12,29,72,000 for Public Health by Rs. 100

For having failed to Eradicate Malaria and Small Pox due to unrealistic austerity measures, and there by putting the people and the Government to loss.

To reduce the allotment of Rs. 12,20,72,000 for Public Health by Rs. 100

for failure to fix up responsibility for the loss caused to Government for spoiling vehicles A. P. S. 60 and A. P. V. 193 by the Health Officer, N.M.E.P. Visakhapatnam.

Mr. Speaker :— Cut motions moved.

Sri D. Venkatesam :—Sir, I beg to move :

To reduce the allotment of Rs. 12,29,72,000 for Public Health by Rs. 100

To critcise the Government for not providing X-Ray Plants for all Taluk Headquarter Hospitals.

To reduce the allotment of Rs. 32,29,72,000 for Public Health by Rs. 100

to criticise the Government for not maintaining the cleanliness in hospitals specially in Ruia Hospital, Tirupathi.

To reduce the allotment of Rs. 12,29,72,000 for Public Health by Rs. 100

to criticise the Government for not providing a T. B. Clinic at Palmaner, Chittor district.

To reduce the allotment of Rs. 12,29,72,000 for Public Health by Rs. 100

రాష్ట్రములోని బేసిక్ హెల్తువర్కర్సుకు ఇవ్వవలసిన రూ. 10 లను రెటు అండ్ ఫిక్సెడ్ డి. ఎ. క్రింద ఇవ్వ నందుకు నిరసనగా

Mr. Speaker :—Cut motions moved.

Sri R. Mahananda :—Sir, I beg to move :

To reduce the allotment of Rs. 12,29,72,000 for Public Health by Rs. 100

Government failed to supply drinking water to florine affected villages of Kellampalli, Pulipadu, Vellagallu, Chalivendra, Venkatapuram etc., villages of Darsi taluk in Nellore Dist. from the last 30 years.

Mr. Speaker :—Cut motion moved.

Sri C. Vengaiah :—Sir, I beg to move :

To reduce the allotment of Rs. 12,29 72,000 for Public Health by Rs. 100

for not providing employment to all qualified Health Workers and Auxiliary nurses.

Mr. Speaker :—Cut motion moved.

(The House then adjourned till Four of the clock on 16th September 1969.)

అనుబంధం

ఆరోగ్య వైద్య శాఖలకు సంబంధించిన డిమాండ్లపై వివరణ
1969_70

ఏ అభ్యుదయ దేశమైనా తన ప్రజల ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్య మివ్వవలసి వుంటుంది. ఇక శ్రేయోరాజ్యమే ధ్యేయంగా పెట్టుకున్న దేశం సంగతి ప్రత్యేకంగా చెప్పనవసరంలేదు. ఆర్థికపరంగా చూచినట్లయితే ప్రజా ద్రవ్యాన్ని రాష్ట్ర ఉత్పత్తి కార్యకలాపాలకు వెచ్చించడం వాంఛనీయమే. అయినప్పటికీ ఆరోగ్య పథకాలపై చేసే వ్యయంలోకూడా అంతర్గత ప్రయోజనాలు లేకపోలేదు. ఎందుచేతనంటే వివిధ ఆర్థిక పారిశ్రామిక కార్యకలాపాలలో పాల్గొనే ప్రజలు రాష్ట్ర సమగ్ర అభ్యున్నతికి పరిపూర్ణంగా తోడ్పడే నిమిత్తం వారిని దైహికంగాను మానసికంగాను యోగ్యులను చేసేవి ఈ వ్యయమే

ఈ దృష్ట్యా, ఆరోగ్య, వైద్యశాఖ చేస్తున్న వ్యయం సమర్థనీయమేనని ప్రభుత్వం సదా భావిస్తున్నది. ఇపుడు కోరుతున్న ద్రవ్యం పైకి గణనీయమైన మొత్తంగా కనిపించవచ్చు. కాని వాస్తవానికి ఇది తప్పనిసరి అయిన కనీస మొత్తం మాత్రమే. సాధారణ ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా వున్న తరుణంలో అంతకుమించి చేయగలిగింది లేదు. కనుక ఈ డిమాండును పరిశీలించి యథాతథంగా ఆమోదించవలసిందని సభవారిని కోరడమైనది.

ప్రజారోగ్యేతరం :

గత ఏడాదికి పవరించిన అంచనాలో రూ. 13.0881 కోట్లు కేటాయించబడగా, ఈ యేడాదికి రూ. 14.6505 కోట్లు కేటాయించబడింది. దీని మూలంగా సుమారు 21.4 శాతం పెరుగుదల జరిగింది. మందులు, ఆహార ధాన్యాలు, తదితర వస్తువుల ధరలు పెరిగినందువల్ల, వేతనాలను పెంపుచేసి, బ్రయివేటు ప్రాక్టీసును నిషేధించిన కారణంగా ప్రత్యేక వేతనాన్ని మంజూరు చేసినందువల్ల యీ పెరుగుదల జరిగింది.

ఈ శాఖయొక్క వైద్య విభాగానికి చెందిన బడ్జెటులోని ముఖ్యాంశాలు యీ క్రింద తెలుపబడ్డాయి :

సంగ్రహం	సవరించిన అంచనా 1968-69 రూ.	బడ్జెటు అంచనా 1969-70 రూ.
(ఎ) వైద్య సిబ్బంది	60,30,000	1,39,77,400
(బి) ఆస్పత్రులు, వైద్యశాలలు	8,98,19,600	10,13,98,800
(సి) వైద్య కార్యాలకు గ్రాంట్లు	24,51,700	25,36,700
(డి) వైద్య కళాశాలలు, పాఠశాలలు.	1,42,48,000	1,64,93,400
(ఇ) పిచ్చి ఆసుపత్రులు	15,50,600	16,04,700
(ఎఫ్) కెమికల్ ఎగ్జామినరు.	1,58,000	1,6 ,700
(జి) ఉద్యోగుల రాష్ట్ర భీమాపథకం	71,02,900	1,03,87,900
పెరిగి మొత్తం	12,08,60 800	14 65 05,400

భారతీయ వైద్యశాఖకు చేసిన కేటాయింపులుకూడ పై మొత్తంలో చేరి వున్నాయి. వాటి వివరాలు తరువాత తెలుపబడతాయి.

ప్రయివేటు ప్రాక్టీసుపై నిషేధం

ప్రభుత్వ వైద్య అధికారులు అందరూ ప్రయివేటు ప్రాక్టీసు జరపడాన్ని నిషేధిస్తూ ప్రభుత్వం 1968-69 లో ఉత్తరువులు జారీచేసింది. ఈ కారణంగాను, స్పెషలిస్టులతో సంప్రదించి, వారి సేవలు పొందదలచిన ప్రజల సౌకర్యార్థము రాష్ట్రమందలి అన్ని బోధనా ఆసుపత్రులలోను జిల్లా కేంద్ర ఆసుపత్రుల లోను, ఇతర ముఖ్యమైన ఆసుపత్రులలోను పే క్లినిక్కులు (జవరలు). కేంద్ర ప్రభుత్వోద్యోగులకు స్పెషల్ పే క్లినిక్కులు ఏర్పాటు చేయబడ్డాయి. కేంద్ర ప్రభుత్వోద్యోగులకోసం స్పెషల్ పే క్లినిక్కులు పాన్ ఇండియా స్థాయిలోని ప్రాంతాల్లో నియతం ఏర్పాటు చేయబడ్డాయి. పే క్లినిక్కులకుతోడు ప్రజల సదుపాయంకోసం అన్ని బోధనా ఆసుపత్రులలోను, బోధన జరగని ఆసుపత్రులలోను సాధారణ సాయంత్ర ఔటిరోగుల శాలలుకూడ పనిచేస్తున్నాయి. ఇందుకుగాను బడ్జెటులో రూ. 87.87 లక్షలు ఇతర వైద్యసేవ కేటాయింపు చేయబడింది. అయితే ప్రత్యేక వేతనం రేటు 33 1/3 శాతంనుండి 50 శాతంవరకు, 2 వ తరగతి అధికార్లకు దానిపై గరిష్ఠ పరిమితి రూ. 800 వరకు పెంచబడినందువల్ల ఈ మొత్తం రూ. 87.87 లక్షలకు పెరిగే అవకాశముంది. వైద్య, ఆరోగ్య

అధికార్ల వేతనపు స్కేళ్ళు ఇటీవల సవరింపబడినందువల్ల ఈ మొత్తం ఇంకా పెరుగగలదు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు

సమాజాభివృద్ధి కార్యక్రమంక్రింద, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు పంచాయితీ సమితులలో ఏర్పాటు చేయబడ్డాయి. సామాన్యంగా ఇవి పూర్వం వున్న ఒక్కొక్క బ్లాకుకు ఒక కేంద్రం చొప్పున ఏర్పాటు చేయబడ్డాయి. ఇవి గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు వైద్య, ఆరోగ్య సేవలు అందజేస్తాయి.

448 కేంద్రాలను నెలకొల్పాలన్నది లక్ష్యంకాగా, ఇప్పటివరకు 409 కేంద్రాలు నెలకొల్పబడ్డాయి. నిధులకొరత కారణంగా మిగతా కేంద్రాలను నెలకొల్పడానికి సాధ్యంకాలేదు. అవి నాల్గవ ప్రణాళికాకాలంలో ప్రారంభించ బడతాయి. ఈ కేంద్రాలకు తగు అనుభవంలేని డాక్టర్లను నియమించడం జరుగుతున్నదని, ఆ కేంద్రాలకు మందులను లభ్యం చేయడంలేదని ఫిర్యాదులు వచ్చాయి. కనుక సాధ్యమైనంతవరకు అనుభవజ్ఞులైన డాక్టర్లనే నియమించ డానికి ఏర్పాట్లు చేయబడ్డాయి. ఒక్కొక్క కేంద్రానికి రూ. 7000 ల మేరకు మందులు సరఫరా అయ్యేట్లు చూడడానికి వీలుగా సవరించిన కార్యవిధానం ఒకటి ప్రవేశపెట్టబడింది. మెడికల్ స్టోర్సు డిపోనుండి వచ్చే మందులకోసం వేచివుండకుండా, పై మొత్తంలోనుండి రూ. 4, 600 లు విలువచేసే మందులను స్థానికంగానే కొనుగోలు చేయవచ్చు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు మందుల సరఫరా

హైదరాబాదునుంచి మెడికల్ స్టోర్స్ డిపో ప్యాకేజి కార్యక్రమం ప్రకారం ప్రతినెల 40 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలవంతున వాటికి అవసరమైన మందులు సరఫరా చేయవలసివున్నది. ఇందుకుగాను ఒక్కొక్క కేంద్రానికి రూ. 7.000 ల మొత్తం కేటాయించబడుతుంది. ఈ డిపోపై పూర్తి మొత్తానికి సరిపడిన మందులను ఆ వంతున సరఫరా చేయలేకపోయింది. అందువల్ల సవరించిన కార్యవిధానం అవలంబించబడింది. ఈ కార్యవిధానం ప్రకారం హైదరాబాదు లోని మెడికల్ స్టోర్సు డిపోనుండి మందులు కొనుగోలుచేసే నిమిత్తం ఒక్కొక్క కేంద్రానికి రూ. 2500 లు ప్రత్యేకించబడుతుంది. జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారివద్ద రూ. 4,600 ల మొత్తం ఉంచబడుతుంది. సంబంధించిన జిల్లాశాఖ అధికారి ఈ సొమ్ముతో రేటు కాంట్రాక్టు ప్రాతిపదికపై స్థానికంగా మందులు కొనుగోలు చేస్తారు. జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి ఆర్డరు చేసిన తేదీ నుండి 60 రోజుల గడువులోపల డిపో రూ. 2,500 లకు పూర్తిగా మందులను సరఫరా చేయలేకపోయినపుడు ఆ మేరకు ఇండెంటు వెంటనే రద్దవుతుంది. జిల్లాశాఖ అధికారి తక్కువపడిన మందులనుకూడా స్థానికంగా కొనుగోలు చేయవచ్చు.

ఈ కార్యవిధానాన్ని అవలంబించడంద్వారా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు మందులు సకాలంలో అందగలవని ఆశించబడుతున్నది.

వైద్య విధాగం

ప్రణాళిక :

1969-70 వార్షిక ప్రణాళిక క్రింద వైద్య విభాగానికి రూ. 50.00 లక్షలు కేటాయించబడింది. ఇందులో రూ. 28 62 లక్షలు పెట్టుబడి పనులకు, మిగతా రూ. 21.38 లక్షలు రెవిన్యూ పథకాలకు ప్రత్యేకించడం జరిగింది. పెట్టుబడి పనులకోసం కేటాయించిన రూ. 28.62 లక్షలలో, రూ. 14.72 లక్షలు మిగిలిపోయిన పెట్టుబడి పనులకు, తక్కిన రూ. 13.90 లక్షలు క్రొత్త పెట్టుబడి పనులకు లక్ష్యం చేయబడుతుంది.

19-6-1969 తేదీగల ప్రణాళిక, పంచాయతీరాజ్ శాఖ మిస్ నెం. 37 జి. ఓ. లో తెలంగాణాలో ప్రత్యేక అభివృద్ధి పథకాలకోసం మరో రూ. 1.75 లక్షల మొత్తం సమకూర్చబడింది.

ఆంధ్ర, తెలంగాణా ఉభయప్రాంతాలకు చేసిన కేటాయింపు వివరాలు ఈ క్రింద తెలుపబడ్డాయి :

	రెవిన్యూ	పెట్టుబడి (రూ. లక్షలలో)	మొత్తం
ఆంధ్ర ప్రాంతం	11.53	16 36	27.89
తెలంగాణా ప్రాంతం....	9.85	14.01	23.86
మొత్తం	21.38	30.37	51.75

1969-70 లో ఈ క్రింది పథకాలను అమలు పరచాలని సంకల్పించ బడింది.

వైద్య విద్య :

తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర వైద్య కళాశాలకు, హైదరాబాదులోని గాంధీ వైద్య కళాశాలకు హాస్టలు భవనాలు నిర్మించడంకోసం ఒక్కొక్కదానికి రూ. 3.00 లక్షలు కేటాయించాలని సంకల్పించబడింది. 1967-68 లో హైదరాబాదులోని గాంధీ వైద్య కళాశాలలో 80 మంది విద్యార్థులను అదనంగా చేర్చుకోవడం జరిగింది. కనుక గాంధీ వైద్య కళాశాలలో అదనపు సిబ్బంది కోసం రూ. 1.50 లక్షలు, సికిందరాబాదులోని గాంధీ ఆసుపత్రిలో అదనపు సిబ్బంది కోసం రూ. 0.84 లక్ష సమకూర్చాలని సంకల్పించబడింది.

సికిందరాబాదు గాంధీ ఆసుపత్రిలో అదనంగా 32 పడకలను, అవసరమైన సిబ్బందిని ఏర్పాటు చేయాలనికూడ తలపెట్టబడింది. ఇటీవల ఈ ఆసుపత్రిలో కార్డియాలజిస్టు యూనిట్, కార్డియో థొరాసిక్ యూనిట్ ఏర్పాటు చేయబడినది. హైదరాబాద్లోని ఉస్మానియా ఆసుపత్రిలో ఒళ్ళు కాలిన

వారికి చికిత్స చేసే వార్డులో 86 పడకలను ఏర్పాటు చేయాలని కూడ సంకల్పించ బడింది.

ఆసుపత్రులు డిస్పెన్సరీలు

బోధనా ఆసుపత్రులు :

భవనాల నిర్మాణం కోసం రూ. 13.67 లక్షల మొత్తం ప్రతిపాదించ బడింది. రూ. 4.80 లక్షలు సిబ్బంది వసతికాలకు కేటాయించబడింది.

వరంగల్లులోని యం. జి. యం. ఆసుపత్రిలో బెడ్ లిఫ్టు సమకూర్చడం కోసం రూ. 0.65 లక్ష మొత్తం కేటాయించబడింది.

కాకినాడ, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో 100 పడకలను పెంచడానికి మంజూరు చేయబడింది. గుంటూరు, ప్రభుత్వ జనరలు ఆసుపత్రిలో అదనంగా 25 శిశువ్యాధి కేసులకు పడకలు ఏర్పాటుచేయడానికి ప్రతిపాదించబడింది.

కొన్ని ఆసుపత్రులలో నివాస వైద్యాధికారుల వసతులను ఏర్పాటు చేయ డానికి కూడా ప్రతిపాదించబడింది.

చెవి, ముక్కు, గొంతు వ్యాధులలో యం. యస్., డి. యల్. ఓ. పోస్టు గ్రాడ్యుయేట్ డిగ్రీ యివ్వడం కోసం భారతీయ వైద్యమండలి ప్రమాణాలను పాటించే నిమిత్తం, హైదరాబాదులోని చెవి, ముక్కు, గొంతు ఆస్పత్రిలో 25 పడకలు పెంచేందుకు సంకల్పించబడింది.

ఆరోగ్య, నర్సింగు వ్యవహారాల భారతీయ కేంద్ర పరిషత్తువారి సిఫా రసుల ప్రకారంగా బోధన ఆస్పత్రులలో ఆదనపు నర్సింగు సిబ్బందిని మంజూరు చేయడానికి కూడా ఉద్దేశించబడింది.

జిల్లా, తాలూకా కేంద్ర ఆసుపత్రులు :

1969-70 లో జిల్లా తాలూకా కేంద్ర ఆస్పత్రులను అభివృద్ధిపరచడానికి, లోకల్ ఫండు వైద్య సంస్థలను రాష్ట్ర ప్రభుత్వపరం చేయడానికి కేటాయింపు జరిగింది.

ప్రత్యేక తెలంగాణా అభివృద్ధి పథకాల క్రింద కరీంనగరులో ప్రభుత్వ జిల్లా కేంద్ర ఆస్పత్రి, వరంగల్లు జిల్లాలోని జనగామ, నరసన్నపేట తాలూకా కేంద్ర ఆస్పత్రుల భవనాల నిర్మాణం కోసం 19-8-1969 తేదీగల ప్రణాళిక, పంచాయతీ రాజ్ శాఖ మీస్. నెం. 87 జి. ఓ. లో రూ. 1.75 లక్షల మొత్తం మంజూరుచేయబడింది.

విజయవాడలోని ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య నిపుణుల పదవులను ఏర్పాటు చేయడం, నల్గొండజిల్లాలోని రామన్నపేటలో తాలూకా ఆస్పత్రి

నిర్మాణం ప్రారంభించడంకాక, ఈ క్రింది ఆస్పత్రులలో పడకలను పెంచడానికి లేదా ఏర్పాటుచేయడానికి కూడా సంకల్పించబడింది :

ఆంధ్ర ప్రాంతం		పెంచబడటానికి సంకల్పించబడిన పడకల సంఖ్య
1. శ్రీకాకుళంలోని జిల్లా కేంద్ర ఆస్పత్రి, 100 నుండి 125 కు.	....	25
2. రాజమండ్రిలోని జిల్లా కేంద్ర ఆస్పత్రి, 90 నుండి 115 కు.	....	25
3. చిత్తూరులోని జిల్లా కేంద్ర ఆస్పత్రి, 193 నుండి 220కు	....	52
తాలూకా కేంద్ర ఆస్పత్రులు :		
1. పశ్చిమ గోదావరి జిల్లా, చింతలపూడిలోని ప్రభుత్వ డిస్పెన్సరీ (శ్రేణి పెంచడం)	....	8
2. కడప జిల్లా రాయచోటిలోని ప్రభుత్వ ఆస్పత్రి, 8 నుండి 16 కు.	...	8
3. కృష్ణా జిల్లా, గుడివాడలోని ప్రభుత్వ ఆస్పత్రి, 30 నుండి 40 కు.	....	10
4. విశాఖపట్నం జిల్లా, గజపతి నగరంలోని ప్రభుత్వ ఆస్పత్రి, 6 నుండి 12 వరకు.	....	6
5. ఉరవకొండలోని ప్రభుత్వ ఆస్పత్రి, 4 నుండి 8 వరకు (4 అత్యవసర పడకలు)	....	4
ఆంధ్ర ప్రాంతానికి వెరసి మొత్తం		108

తెలంగాణా ప్రాంతం		పెంచటానికి సంకల్పించిన పడకల సంఖ్య
1. ఖమ్మంలోని జిల్లా కేంద్ర ఆస్పత్రి, 130 నుండి 150 కి	....	20
2. మహబూబ్‌నగరులోని జిల్లా కేంద్ర ఆస్పత్రి, 100 నుండి 125 కు	....	25
3. కరీంనగర్‌లోని జిల్లా కేంద్ర ఆస్పత్రి, 166 నుండి 180 కు	....	14
4. ఆదిలాబాదులోని జిల్లా కేంద్ర ఆస్పత్రి, 80 నుండి 100 కు	....	20

తాలూకా కేంద్ర ఆస్పత్రులు :

1.	ఖమ్మం జిల్లా మధిరలోని ప్రభుత్వ ఆస్పత్రి 16 నుండి 24 కి	8
2.	మెదక్ జిల్లా, మెదక్‌లోని ప్రభుత్వ ఆస్పత్రి 10 నుండి 16 కి ...	6
3.	మెదక్ జిల్లా, సదాశివపేటలోని ప్రభుత్వ ఆస్పత్రి 8 నుండి 24 కి	16
4.	హైదరాబాదు జిల్లా, బషీరాబాదులోని ప్రభుత్వ ఆస్పత్రి, 6 నుండి 10 కు ...	4
5.	నల్గొండ జిల్లా, హుజూర్‌నగర్‌లోని ప్రభుత్వ ఆస్పత్రి, 20 నుండి 30 కి	10

పట్టణ ఆస్పత్రులు :

1.	హైదరాబాదు, సుల్తాన్‌బజార్‌లోని ప్రభుత్వ ఆస్పత్రి, 100 నుండి 110 కు	10
	తెలంగాణా ప్రాంతానికి వెరసి మొత్తం...	189

ఇతర కార్యక్రమాలు :

